— ఓమ్ —

లీలావతీ నాటకము:

ప్రబోధము:- పాఠశాలలం జదువేల! బాలికలకు!



గ్రంథకర్త
ప్రకటనకర్తయు } శ్రీ తెన్నేటి వేంకట దీక్షితులుగారు,
పెనుగొండ, పశ్చిమగోదావరి జిల్లా.

1939

శ్రీ ధనపతి ప్రెస్, బ్రాంచి- పెనుగొండ.

☞ ఏతన్నాటక పాఠక మహాశయులు తమ విమర్శనా పత్రికల నీగ్రంథ కర్త కందజేయుదురని ప్రార్థన.

శ్రీ తెన్నేటి వేంకట దీక్షితులు గారి యముద్రిత గ్రంథములు

ఓమ్

దీక్షితీయము

అను

తత్సమాచ్ఛిక పర్యాయపద నానార్థ నిఘంటువు.

ఇది:- 1. పదము యొక్క నానార్థములు, 2. తత్పదమునకు తత్సమాచ్ఛిక పర్యాయ పదములు. 3. వ్యుత్పత్త్యర్థకము (చాలదనుక) 4. ఏ యితర పదముల యొక్క నానార్థములలో ని పద మొకటియై యుండునో యను విషయము. 5. తత్పదము తత్సమమైనచో నేమాతృపదము నుండి యుద్భవమైనదను విషయము. 6. తత్పద తత్సమమునకు జగువరు లేయర్థమును గ్రహించెదరో యెట్టి మాతృకపద మేలింగ మందుండునో యను విషయము. 7. కవులు వలయు యతి ప్రాసాక్షరములు గచ్ఛిబ పర్యాయ పదములలోఁ గలవా యను విషయము. 8. నర పశు పక్షి కీటకాదులకు నొకొక్కము నామమగు నేక తన్నామ ధేయముఁ గలవానితో సంబంధించినవాని పేర్లు. 9. అకారాది యక్షర క్రమములు. 10. శబ్దార్థములలో తెలిసినను రెండవ దానిఁ దెలిసికొనుటకు నానకారము మున్నగు బహుయోజనము లెన్నియో చూపునది.

2000 రాయల్ పత్రము లుండును. "భాషకు సర్వాలంకారమనునది సామాన్యముగాఁ గల మహా పండిత లోకాభిప్రాయము లెన్నియోకలవు.

ముద్రింపఁ జాతలకై యెదురు చూచు చున్నది.

— ఓమ్ —

లీలావతీ నాటకము.

—♦♦♦ ప్రబోధము ♦♦♦—

క॥ శ్రీ, సంఘమందు, విద్యా
భ్యాసంబందును మఱి గృహసౌభాగ్యంబునన్,
వీసంబును గూడ దనుచు,
ప్రాచీన నాటకంబు పంచాంకములన్.



గ్రంథకర్త
ప్రకటనకర్తయు } శ్రీ తెన్నేటి వేంకట దీక్షితులుగారు, పెనుగొండ, పశ్చిమ గోదావరి జిల్లా.

పరిష్కర్త:— బ్రహ్మశ్రీ పండిత దర్భా జగన్నాథశాస్త్రిగారు, నర్సాపురం; ప॥ గో॥ జిల్లా.

వెల— రూ 0/12/0 (అంచెకూలితో)

—◆ ఏతద్గ్రంథకర్తకు ◆—

శ్రీమద్గురువాశీర్వాదము

(శా) శ్రీ [illegible]

[illegible]

1-8-39 ఇట్లు, దర్భా జగన్నాథ శాస్త్రి

కృతజ్ఞత.

సాహిత్య రత్నాకర పండిత మూర్ధన్య బ్రహ్మశ్రీ దర్భా జగన్నాథ శాస్త్రి గారి సంస్కృతాంధ్ర విద్యా గురుత్వమే నా కృతులకుఁ బ్రధానాధారమై యుండుటకు, వారికి నా యెడలఁ గల యవ్యాజ ప్రసాద గరిమమునకు నా సహస్రాభివందనములు.

మఱియు శ్రీ నేదునూరి లక్ష్మీనారాయణ శాస్త్రి, [illegible] కృష్ణశాస్త్రి, పుండికోట సుబ్బయ్య శాస్త్రి, కోనసీట్ల సోమనాథ శాస్త్రి, చెరుకుమిల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి, పుడిపెద్ది వేంకటాచార్యులు, [illegible] వేంకటేశ్వరులు మంచం బుచ్చిలింగప్ప శతావధానులు, వేమూరి రామ గోవిందశాస్త్రి, కవికులాలంకార జవ్వాది లక్ష్మయ్య, యెల్లమిల్లి కామేశ్వరరావు, సంగెల వేంకట రాఘవాచార్యులు, పరకాల వేంకట జగన్నాథమూర్తి, కొలచన నరసింహమూర్తి, వాడపల్లి రాఘవాచార్యులు, కోట నరసింహమూర్తికవి, లొల్ల శ్రీరామకవి, శిష్టా వేంకట సుబ్బయ్య, కళా సుబ్బారావు, విద్వన్మహాకవి సోమంచి సూర్యప్రకాశ శర్మ, హరి పురుషోత్తమ కవి, వేమూరి వేంకటాద్రియ్య, గార్లి నాటక రచనలోఁ జేదోడువాదోడుగ నుండిన వీరికి నా కృతజ్ఞతా పూర్వకాభివందనములు.

ఇట్లు, గ్రంథకర్త.

కృతికర్తయొక్క మాతానుతలు.



వందేమాతరమ్.

అంకితము.

తే॥ గీ॥ బదుల-చదువులు పడఁతులఁ । బాడుఁ జేయు
ననుచు నేర్పు నీనాటకం । బతుల భక్తి
భారతీయ పతివ్రతా । భవ్య మణుల
కంకితముఁ జేసి ధన్యత । నందు వాఁడ॥

గ్రంథకర్త.

— ఈ నాటకము నందు వచ్చు పాత్రలు. —

పురుషులు.

శంభుదాసు— కథానాయకుఁడు;
శంకర శాస్త్రి— నాయకుని తండ్రి;
పెద్దిభట్లు— నాయిక తండ్రి;
భద్రుఁడు— పెద్దిభట్లుగారి నర్మ సఖుఁడు;
కామశాస్త్రి— నాయిక యొక్క విటుఁడు;
బహ్వంగ బోదు యువకుఁడు, సభ్యులును.

సంభావన బ్రాహ్మణులు:— సుబ్బావధాన్లు; భోగన్న శాస్త్రి; వేరావధానులు; సూరావధానులు; కామావధానులు; వేంకటావధానులు; మున్నగు వారు.

స్త్రీలు.

లీలావతి— కథానాయిక;
పోలినమ్మ— నాయికయొక్క తల్లి;
గున్నమ్మ— నాయకుని తల్లి;
విష్ణమ్మ— విరసపుర విశ్వస్త.
చెలికత్తె— నాయిక యొక్క చెలికత్తె;
దాసి— ,, ,, దాసి.

పుష్పావతి. దమయంతి, కమలావతి, కుసుమావతి మున్నగు వారు—	}	నాయిక యొక్క పుట్టింటి యిరుగు పొరుగు స్త్రీలు.

*
* *

— ఓమ్ —

లీలావతీ నాటకము

(ప్రబోధము:- పాత కాలల చదు వేల । బాలికలకు?).

(ప్రవేశము:- నటీ సూత్రధారులు)

నాంది

* ॥ ధర్మము నాశమొందెను । దాంభిక విద్య సతుల్ పఠించి మ

* న్మర్మజ్ఞులై కులాంచితపు । గౌరవ ధర్మము లెల్ల మాపగా

ధర్మము నిల్పి మానవుల । ధన్యులఁ జేసెడి కృష్ణ మూర్తి స [త్క

త్కర్మ విశాల సభ్యుల ను । త్సవంబు లొసంగుచుఁ బ్రోచుఁ గావు

(నాంద్యంతమున)

సూత్రి:- సఖీ! ఇటు రమ్ము.

నటి:— నన్నుఁబిల్వ గతం బేమి?

సూత్రి:- నూతన నాటక ప్రదర్శనము వలనను మోదమ్ము ను జిగురింపఁజేయు నీగానామృతము వలనను సభ్యుల కానందముఁ గలిగించుటకు.

నటి:- తను రాజించుటకు నుద్యమించు కొనిన నాటక మెద్ది? కవి యెవరు?

---

* "ద్వావింశతి పదా నాంది" అను నియమంబున నిరువది రెండు పదంబులతో నాందిపద్యము విరాజిల్లును నాటకభావ సూచనఁ జేయును.

సూత్ర:— సకల కళావిదులు రస విచారణ దక్షులు, కావ్య నాటక ప్రకటన చాతురీ ఘనులు పండిత వర్యులు నగు నీ సభా సదుల కెల్లరకుఁ, బ్రీతి నొనర్చుటకై, నిర్దుష్ట ధారా శుద్ధిఁ గలిగి మృదు మధుర శైలిం దనరి మనోహర గద్య పద్యములతో, నవరస నాటకామోదకులు నాంధ్రభాషాభిమానులు దీక్షితీయ మను తత్సమాచ్ఛిక పద్యాయుత నానార్థ నిఘంటు, వాల్లోక్తి మంజరి, కప కరదీపి కాద్యనేక గ్రంథ కర్తలు నగు శ్రీ తెన్నేటి వేంకట దీక్షితులు గారిచే రచియింపఁ బడి, శాస్త్రజ్ఞులు సమగ్ర కాగ్రేసరులు నగు బ్రహ్మశ్రీ పండిత దర్భా జగన్నాథ శాస్త్రి గారిచే పరిష్కృత మైన లీలావతీ నాటకము మన మిప్పు డాడనై యున్నాము. ఇదు:—

ఉ॥ శ్రీకమనీయ రూప గుణ । సింధుల దాన వహాస్త్ర హారతుల్
ప్రాకట శంభు దాసులగు । వారిని గూడి సుఖాబ్ధిఁ దేలఁగా
లేకయ, కామ శాస్త్ర గురు । లీల యథేచ్ఛ సుఖైక భోగముల్
చేకొనుచున్ వివేకముతు । మీఱి నశింతురు మాన వాగ్రముల్!.

అను నది గలదు.

నటి:— ఆర్య పుత్రా! మీరు మహా కవులు; మీ గంభీర వాక్యముల భావార్థమే కాని యంత రార్థము బోధపడ కున్నది. తేటఁ జెప్పుఁడు.

సూత్ర:— ఈ లీలావతీ నాటకము లో

నాయిక— లీలావతి; ఈమె పాఠశాలా విద్యచే స్వేచ్ఛా విహారాదులు గలిగి చెడినది.

నాయకుడు:- శంభు దాసు. పవిత్ర మూర్తి. సనాతనా
చార ధర్మపరుడు.

లీలావతి విటుడు:- కామ శాస్త్రి:

కమనీయ రూప గుణ సింధువు, దాన జపాగ్ని హోతుం
డు, నగు శంభు దాసుతోఁ గూడి యుహాపర సుఖాబ్ధిని దేలగా
లేక కామ శాస్త్రిని 'లీల' యను నామె యథేచ్ఛ సుఖక
రత్వకె కూడి చరించి నింద్య యయ్యెను.

నటి:- స్త్రీ విద్యా నిరసన భావ మిందమిడి నట్లున్నదే!

సూత్ర:- స్త్రీ విద్యను నిరసి ప లేదు. కనుకయా యహోహా
మునకు కొనకు; భారతీయ జననీ జనకులకు,

'పాఠశాలల చదువులా! బాలికలకు!' నను ప్రబోధము
చక్కగ హస్తగత మగు న ట్లీనాటకము ప్రదర్శితము.

తే. గీ. తన పురుషుఁ డెడ్డి భట్టులు । దగిన వనుని
గొంతుఁ బెరిఁగి తిరిఁగి భార్య । కుఁ దెలుపంగఁ
బొందెరగ వచ్చు పోటికఁ । దొలఁగ వలయు
మనము నిట నుండి వేగమె । మాన్య రాలు!

(నిష్క్రమణము)

—♦ ఓమ్ ♦—

లీలావతీ నాటకము

అంకము 1 — రంగము 1

పెద్ది భట్లు గారి యిల్లు

ప్రవేశము:— పెద్ది భట్లు, సోమి దమ్మ (లీలావతి యొక్క జననీ జనకులు) భద్రుఁడు— (నర్మ సఖుఁడు)

పెద్ది:— ఓసీ!

ఉ॥ పుత్రిక లేదటంచుఁ గడు । బొక్కెదు! కల్గిన దాది, గాఢహా
యాత్రము నొందుచుండ మొగి । యల్లుఁడెవండగునంచు దేశముల్
పాత్రు నిమిత్తమై తిరిగి । భామిని! యారయ నైతిఁ; గన్నముల్
చిత్రముగాఁ జెరింగె; నిఁక । జేయఁగలారమె లీల పెండిలిన్?

సోమి:— వరుఁడు పుట్టియె యున్నాఁడు, కాని ఘటనకాలము వచ్చుఁ దెర చాటు.

పెద్ది:— కం॥ ఒకఁ డెక్కుడఁ గలఁ డని మఱి
యొకఁ డక్కుడఁ గలఁ డని విని । యూర్మిని వెదుకన్
ఒక లోటు లేని వరుఁడు క
లికమున నైనఁ గనఁ బడఁడు । లీలావతికిన్॥

సోమి:— 'పరువు! పాత్రత!' యనుట తోడనే సరి పోవు చున్నది మీకు!

పెద్ది:— అ దేమన్న మాట! 'యది కించి ద్వరే దోషః
కిం ధనేన కులే నకిమ్!

అనగా క౦॥ వరునకుఁ గించి ద్దోషము
దొరలినఁ గుల ధనము లున్న । దూషితుఁడె యగున్;
వరుఁడు వియాతుఁ డయిన చోఁ
బరికించెద నంత గోత్ర । భాగ్య కు లాదుల్॥

సోమి:— ఆంగ్ల భాషా పారఁగతుఁ డైనచో సమాదరణీ
యుఁ డగుఁ గదా యీ దినములలో!

పెద్ది:— సీ॥ ఆంగ్ల భాషా ఽ భ్యాస । మాచరించిన వెంటఁ
గ్రాపింగు పోకులఁ । గాంతు నొందు
ఆచార కర్మంబు । లడుగంటఁ జేయుచు
సతతంబు వ్యసన సం । చారుఁ డగును;
భావ శుద్ధి నొసఁగు । భవ్యంపు సంధ్యను
వార్చ రా దనుచును । వదరు చుండు;
జనకుని తిథి నైన । సమయంబుఁ గడఁ ద్రోచి,
పెట్ట నాలోచించుఁ । బెఱ దినమున
ఆ॥వె॥ మాతృ భాష కంటె । మఱి మఱి చేలఁచు
నాంగ్ల భాషఁ జదువు । నతఁడె నూవె!
మనకు మేలు వాఁడు । ననుచు ననకు;
వాని కన్న డీయ । పడఁతి మిన్న॥

సోమి:— గౌరవ ప్రపత్తులు గల వా రట్టి వారే కదా
యిపుడు!

పెద్ది:— 'న దుఃఖం బహు భిన్నహా' అనియా నీ యూతో
చన!

లోఁ గూడ......

పెద్ది:— సంప్రదించుటా! తమ వివాహ సంబంధములను గురించి వధూ వరులతో సంప్రదించుటా! వీరలు చిన్న వయస్కు లయినచో 'నశ్యతి కార్యం బాల నాయక' మను న్యాయమున లోక జ్ఞాన విహీనులు అస్థిర చిత్తు లగుటచే గుణావగుణావలోకనముఁ జేయ లేరు. కనుక సంప్రదించుటకుఁ దగినవారు గారు. యుక్త వయస్కుల పైనచో, 'కామాంధానాం యుక్తా యుక్త వివేక శూన్యతా' యను న్యాయమున కామాంధులు యుక్తా యుక్త వివేక శూన్యులై కుల భ్రష్టత్వము వాటిలఁ జేసియు నైనఁ దమ తాత్కాలిక వాంఛలను దీర్చుకొనఁ జూతురు. కనుక సంప్రదింపూ గింప్రదింపూ కట్టిపెట్టు. "స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః" యందురు. రూపమున రంగులు పేర్చిన రావణు విగ్రహమును లీలావతి పెండ్లి యాడెద ననిన నేను సంసిద్ధుఁ డను గావలసిన దేనా? పోవు, నీపనిఁ జూచుకొనుము.

(పోలు: నిష్క్రమించును)

భద్రా! ఇటు రమ్ము! (భద్రుఁడు ప్రవేశించును.)

రేపు శని వారము. కం॥ మే లనె సుషగన్న గార్గ్యుఁడు,

మే లనె శకునంబు గురుఁడు; మేదిని హరియున్

మే లనెను విప్ర వాక్యము;

మే లనె మాండవ్యుఁ డాత్మ మెచ్చిన వేళల్॥

అందులో శన్యాషము మఱీ మంచిది. కనుక యిప్పుడు

లేది మన ముభయులమా విరస పురమున కేగి శంకర శాస్త్రి గారి కుమారుఁ డగు శంభు దాసుని జూచి వీలును బట్టి సంబంధమును స్థిర పఱచి వత్తము. (నిష్క్రి మణము.)

అంకము 1—రంగము 2. విగన పురము. శంకర శాస్త్రిగారింట్లో.

ప్రవేశము:— శంకరశాస్త్రి గారు, పెద్దిభట్లు గారు, భద్రుఁడు.

పెద్ది:— స్వాధ్యాయులమై విద్య నభ్యసించుకొను నప్పుఁడెంత నంటి యుంటిమో తరువాత నంత వీడి యుంటిమి.

భద్రు:— తంత్రులయి మఱల నంత సతుకనై యున్నారు.

శంకర:— నేఁడు సుదినము.

భద్రు:— మీ కుల దీపకుఁ డెక్కడ?

పెద్ది:— శ్లో॥ పాత్రం నతాపయతి నైవ మలం ప్రసూతే స్నేహం నసంహరతి నైవ గుణాన్ క్షిణోతి। ద్రవ్యావసాన సమయే చలతాం నధత్తే సత్పుత్ర ఏష కుల సద్మని కోపిదీపః॥

భద్రు:— అన తాత్పర్య మేమో సెలవిండు.

పెద్ది:— దీపము పాత్రిను దపింపఁ జేయును. మలముఁ (కాడిని)గనును. స్నేహము (చమురు)సంహరించును. గుణమును (వత్తిని) క్షీణింపఁ జేయును; ద్రవ్యావసాన సమయమున (వత్తి చమురులగు నరికి) చలత్వముఁ జెందును.

సత్పుత్రుఁ డన్ననో పాత్రుని దపింపఁ జేయఁడు; మలముఁ (పాపమును) గనఁడు; స్నేహమును (మైత్రిని) సంహరింపఁడు; గుణమును (సద్గుణములను) క్షీణింపఁ జేయఁడు; ద్రవ్యావసాన

సమయమునను చలత్వము నొందఁడు.

ఇట్లు వీరి పుత్రునకుఁ బోలిక దీపము చాలదు. కులమను గృహమునకు విలక్షణ దీపము.

శంకర:— పెద్దల యాశీర్వచనము. మా యబ్బాయి నీ శుశ్రూషమునకు పిన తండ్రిగారి కడకు, నాకుఁ గొన్ని తొందర పను లుండి, పంపితిని. మా కృష్ణశాస్త్రిని మీ రెఱుఁగరా!

పెద్ది:— 'యథా పితా తథా పుత్రః'!

భద్రి:— ఈ దినములలో నూనా?

పెద్ది:— మీ యబ్బాయి బ్రహ్మచర్యాశ్రమములోనే నేర్వఁ దగిన విద్య లన్నియు నేర్చి శిష్టాచార సంపత్తిఁ గల వాఁడయ్యె నని విని నాకుమార్తె నాతనికి దత్తా స్వీకృతి యనుట కువచ్చితిమి.

శంకర:— మున్న మా పురుషోత్తము తన కూఁతుని నొక యాయువాఁడపు వాని కియ్యఁ బోగా 'సింగన్న చెంబు కంటెఁ దనది పెద్దది. సింగన్నకు వెయ్యిన్నూట పదారులు గట్నమి చ్చిరి. తన కెంత యెక్కువ నిచ్చెదరో తెలుపుఁ' డనెను; కనుక యౌవన రూప కుల ధన విద్యాద్యధికములు గల మా వాని కెంత కట్న మర్హమో యోచింపుఁడు.

పెద్ది:— కట్నము లెక్కువగాఁ బెరిగినవి.

భద్రి:— పెరుఁగుట పెఱుఁగుట కొఱకె! శారదా యమ్మ కడుపు చల్లగా పెఱుఁగు చున్నవి.

శంకర:— కాని యెన్నెన్ని సంబాధములు వచ్చిన నెన్న

న్ని కట్నము తెలవేసినను, నేను (1) సనాతనాచార ధర్మా
మోదకుఁడ నగుటను, (2) నేఁ గనిన వాని నితరులు బోషిం
చుటకు నొల్లని వాఁడ నగుటను, (3) తల్లి గనియుఁ బెంచు
నది యేనా యని కట్న మిడు వారి విమర్శనలకు మాయింటి
యాబిడను బాకీఁ జేయుట శిరచ్ఛేదముగఁ దలఁచు వాఁడ నగు
టను (4) ఆయు ర్విత్తాదులు మానవులకు గోప్యంబు లగుటచే
నా విత్త సత్యమును నేఁ దెలుప నొల్లమికిని, సత్యం బితరులు
దెలియ లేమికిని, నా యార్జిత కన్న నెక్కువగాఁ గన్యా ప్రదా
త గట్న మిడగ, బుద్ధి మాలి, నే నందుకొను సంత బూటకము
నకు నొడిఁ గట్ట నిష్టము లేని వాఁడ నగుటను, (5) వధువు
యొక్క జననీ జనకుల సాంప్రదాయములను ముఖ్యము
గా నరయు వాఁడ నగుటను, (6) ఉన్న ట్టియొక కొడుకు నమ్ము
కొని యిహ పర గతులకు దూరుఁడ నగుటకు సంసిద్ధుఁడఁ గా
కుంటను మున్నగు సంకోచములచే ముభావముఁ దాల్చితిని.
కట్నము న కేమి లెండి! నే సంపాదించినది చాలదూ! తానదిన
వచ్చు సొండటి కైనఁ బెట్ట వచ్చును.

"స్త్రీ విత్త మధమాధమ" మందురు.

ధనము సంక్రమించెడు నే స్త్రీని బెండ్లాడిన యే భర్త
మనశ్శాంతితోఁ గాఁపురముఁ జేయు చుండెనో వ్రేలు మడచి
చూపుఁడు.

పెద్ది:— తనకుఁ దెలియని ధర్మమేది యున్నది?

శంకర:— ఓపిక పట్టిన బాలికకు రాకల రొట్టె దొరకి నట్ల

నాకుఁ దమవంటి వారితో వియ్యము సంప్రాప్త మైనది. మున్నే పత్రి పురములో నీ పిల్లను జూడఁ దటస్థ మైనది.

పెద్ది:— అది యామె మేన మామగారి యిల్లు; అక్కడకు నీ మధ్య వెళ్లినది.

శంకర:— గగన కుసుమ మప్రయత్నముగ లభ్య మైనప్పుడుఁ గా దనుట 'సిద్ధ మన్నం పరిత్యజ్య భిక్షా మటతి దుర్మతి' యను న ట్లగును. పిల్లయే కట్నము. కాని కాకి పిల్ల కాకికి ముద్దు; మా వాఁడు మాకు ముద్దు; మీరొక మాటు చూచు కొనవద్దా!

పెద్ది:— తమదే భారము.

శంక:— పిల్ల పే రేమిటి?

పెద్ది:— జాత కర్మ నామకరణముల యానుపూర్విఁ దప్పించితిని. ఇరుగు పొరుగు వారు 'లీలావతి' యను ముద్దు పేరుంచిరి.

శంకర:— సంబంధము స్థిరము. ముహూర్త ముంచుఁడు.

పెద్ది:— ఈ ఫాల్గుణ శుద్ధములో మంచిది యున్నది. మాకా! వ్యవధి సరిపడును.

శంక:— ఈ మాఘ శుద్ధములోఁ గాని మొదల ఈ సంవత్సరములోఁ బడదు.

పెద్ది:— 'శుభస్య శీఘ్ర' మందురు. ఈ శుద్ధ విదియను స్థిరపఱచు కొనుదము.

శంక:— వంట లయినవి.

పెద్ది:— కతికిన సతుకదు; పైగా వ్యవధి చాలదు. సెలవిండు.

భద్రు:- (పెద్దిభట్లుతో) కట్నమక్కఱ లేదనిరి; వ్యవధి నొప్పుకొనకుండిరి. మనమా! వరుని జూడలేదు. ముహూర్త మంచిరి.

(పెద్ది భట్లు భద్రుఁడు నిష్క్రమింతురు.)

ప్రవేశము— గున్నమ్మ— (శంకర శాస్త్రి గారి భార్య.)

శంకర:—తలి దండ్రులు స త్కులీనులు. పిల్ల మరాబా. ఎన్నో క్లాసులు ప్యాసైన దట. సంగీత సాహిత్య విద్యలలోఁ బోటి లేని దట. కనుక పెద్ది భట్లు గారి కూఁతు రగు లీలావతిని చి॥ మన యబ్బాయికి స్థిర పఱచితిని. ఈ మాఘ శుద్ధ విదియకు సుముహూర్త ము.

గున్నమ్మ:- పాఠ శాలలలో నాతి తీరిం దనుచున్నారు. చెప్పిన మాట వినిమన కుపచరించునది గావలయును. గొంతుకలో నీళ్లు పోయునది కావలయును. బాలికలు పాఠశాలల కేగుట వలన ఫలము గృహాచారములను నశింపఁ జేయుటకే కాని ధనార్జనమునకుఁ గాదు. పూట కూళ్ల యింట భుజించుట కొల్లని వారు గదా యతి థ్యభ్యాగతు లగుట. పూట కూళ్ళ లోని హీనాచారముకంటెహీనతరాచారము గృహిణికిఁగల్గినచో నాతిథ్య మాయింటఁ గొనుటకు నేయతిథి యొప్పుకొనును? పాఠశాలలఁ జదువని స్త్రీ తన తలితండ్రుల యత్తమామల స్థితి గతుల ననుసరించి వర్తించును. తండ్రి యింట రాజ వైభవము సనుభవించు చుండిన ద్రౌపది, పాఠశాలలకు బోవని కతమున, తిరిప మెత్తుకొను భర్తలు దొరకి నందున వగవక, వివాహమైన మఱు

నాఁడే యీసరి స్త్రీలకు నిషిద్ధిన దయ్యెను. వేష పోగు చేయు బాలికలు కౌపీనములు ధరించెదరు. పాఠశాలల కేగు బాలికలో! ముందు తలితండ్రులను, తరువాత యత్త మామ మగలను బీడించి పీడించి తమ పోకలను సాగించుకొనుచున్నారు సీమకు కృపిల్లలు. వేష భాషలకు ముందు అక్కడి పనులకు వెనుక.

శంక:-- శుభం పలుకరా యంకెన్నా యనుచు. లేని పోని కుళ్ళంకలు పెట్టుకొనకుము. దురాచారములు పెరి భట్లు గారి యొద్ద సాగునా?

గున్న:- మీ వియ్యపు రాలివి సంఘ సంస్కర్తవు యూహ లేమో! కానున్న లీలావతి పేరేమిటి బ్రాహ్మణ కులములోఁ బుట్టిన పిల్లకి?
ఎవని పేరీలోకమందెంత కాలము స్మరింపఁ బడునో యంత కాలము వారు స్వర్గవాసియగునని కులపెద్దలు పెద్ద పిల్లలకుంచెదరు. లేదా, సర్వదా స్మరించుటకు సదువు గాన, దేవుల పేళ్లుంచెదరు. ఎవరి నుద్ధరించుటకుఁ దన కూఁతున కెక్కడా లేని యీ పేరు పెట్టినదో పోనీ! యర్థముతోఁ గూడిన పేరే యగునేని నాకు మిక్కిలి భయము. తిని కూర్చుండి గోళ్ళు కొరుకుకొనుచు లీలలను రక్షించు నది మన కక్కఱ లేదు. సనాతనాచార గృహిణి గావలయును గాని.

శంకర:- గట్టిగాఁ బట్టుకొన్నావే!

గున్నమ్మ:- ఇంకొక మాట. 'స్వ భార్యా యాంచ యనా

వని మని మా నాన్న గారనుచుండెడి వారు కొడుకుతో!
పర దారలు మాతృ వతులు, పర పురుషులు పితృ భ్రాతృ స
ములు. కనుక స్త్రీల పేళ్లమ్మలతోను పురుషుల పేళ్ళన్న దు
య్యలతోను ముగియును. కనుక భార్యా భర్తలొండొరులను
పేళ్ళతోఁ బిలుచు కొందురు. వేశ్య కాంతలు సామాన్య నాయిక
లు. వారి పేళ్ళు ముగియవు లీలావతినామము సాఁ పేరా? నం
సారిపేరా? ఈబవతల్లి నైనకోఁదిబాలికలలో పుష్పములు, వక్ష
ములు, కమలములు లీలలు దిబ్బలు తిరు కుసుములు వీని
రక్షించు వారే కాని శ్వశ్రూపతి, స్వసృపతి, పితాని
వతి, మాతాపతి, పత్నీవతి మున్నగు యుపేర్లు కలవైరి.

శంకర:-- అదేమీ కాదు. వారి యిరుగు పొరుగు వా
రు లాక్యులు. వీరికి పాంత రోత, క్రొత్తసింగారి నామ కరణా
నుమతిఁ దప్పించు కొనఁగా వా రా పేరు పెట్టరు.

గున్నమ్మ:-- బాలిక

క|| తొడుగను [illegible] లాగులు,
నొడుగను [illegible] గవునులు । తొడుగను [illegible];
పెద పాపిడి దిద్దను; దిగ
విడుచును లజ్జ; బడి యందు । విద్యార్థినియై.

శంకర:-- నీ మాట లన్నియు గొట్టి వేయ రాదు. పెద్దమని
షి యగువఱకు, పరికిణీలను (పావడలు) ధరింపక, ఇంటి గంతు,
ఒయ్యారి భామ, వానా లప్ప, ఒప్పుల గుప్ప మున్నగు బాలిక
లాట లాడక యుండెనేని, స్త్రీకిఁ బ్రసవ వేదన లెక్కువ

యుండు నన్నురు. చూడు! డాక్టర్లు కృష్ణస్వైరి. వీరితో పాటు మంత్రసానులు. కనుక కాలికకు లాగు నిండాన్పద మైన ద నుకొనెద. తరువాత స్త్రీలు గూడ కట్టుc గట్టిన లోకలు నవ్వె దరు. పాఠశాలల షోకులు మన కడనా మన కోడలికి సాగునవి? తిన్న నగును. భయపడకు. హార్మోని ఫిడేలు కొయ్యలు, సిల్కు బూట్సు గొడుగులు, చైనాసిల్కు ఓణీలు, జరీ రిబ్బనులు, చేతి రుమాళ్లు, ఫేసు పౌడరు డబ్బాలు, పెద పాపికలు, వీని. నన్నిటిని మన యింటి వరకూ కూడాకాదు పొలు మేఱ దాcటి కూడ రానీయను.

గున్నమ్మ:— చూచెదనుగా! (నిష్క్రమణము)

అంకము 1 — రంగము 8

పెద్ది భట్లు గారి వీధి యరుcగు. సంధ్యా సమయము.

ప్రవేశము: సోమి దమ్మ; ఇరుcగు పొరుcగు స్త్రీలు,

సోమి:— కమలావతి గారు! మా లీలకుc బెండ్లి గుదిరినది. విరస పురము.

పుష్పావతి:— మనలీల గాపురమున కేగువఱకే విరసపురము.

ప్రవేశము—. విఘ్నమ్మ. (ఒక ముసలి విధవ.)

సోమి:— ఎవరి నమ్మా! తిట్టుచూ వచ్చు చుంటివి?

విఘ్న:— ఏమి చెప్పనా! వాని తల పండగల! చూడండి! వీా యూరి సత్రపు గుమా స్తాను! మాది విరస పురము;

చీకటి పడినది. వెన్నెల లేదు. చోటిమ్మంటే లే దన్నాఁడు.

సోమి:— పోనీ లెండి. ఈ రాత్రికి మా యింట నాగుఁదురు.

విఘ్ను:— ఒక్క నిమిషమైనా యాగను. వాని ప్రాణాలకు నుసూరని పోదును. నా యుసురు వానికి దగుల వలయునుగా!

సోమి:— మీ యూరులోని శంకరశాస్త్రిగారి కొడుకునకు మా లీలమ్మాయిని తథాస్త్వితి యన్నాము. రండు! చెప్పెద!

విఘ్ను:— ఆబుద్ధానికా! (విన విన నడచి పోవును)

(విఘ్నమ్మ—నిష్క్రమణము)

(ప్రవేశము. పెద్దిభట్లు గారు. భద్రుఁడు.)

కుసుమావతి:— చాలును లెండి! కాశీ వెళ్ళి యేదో తెచ్చినట్లు తిరిగి తిరిగి తెచ్చిరి సంబంధము చేసి లేక కలిఁగిన పిల్లకు!

సోమి:— పరుఁడు వికారాంగుఁడట! (పెద్ది-సిద్ధాంత పడి పడుందును.) లీలా! లీలా! పిలిచినను బలుక వేమె! నీకే సరియైన వరుఁడు దొరికిన నసలే మాటాడవు.

(భద్రుఁడు లీల కడ కేగి)

భద్రుఁడు:— పెండ్లి కొడుకు వికారాంగుఁడట! ఆయూరి యామే చెప్పినది. చిన్నప్పటి నుండి యెఱుఁగు నట!

లీలా:— నే వింటిని.

ఆ॥ నా॥ చిన్న నాట నుండి । నన్ను గారా మిడి
కలిఁ దండ్రి లకట! । తగిన వరుని

విదుర లేక తుదకు । వికృత శరీరుఁ డా
నిట్టి వాని కియ్య । నెంచు కొనిరి॥

భద్రి:-- నాకడుపు తఱుగు కొని పోవు చున్నది. ఏమిసేతును?

లీలా:- కం॥ హా దైవము! నూపము సరి
పాదం బుండదు గద! మతి । పాదము సరికిన్
మోదం బగు ప ప్పుండదు;
భూదేవి దలంప నేల । పుత్రిక బాధల్?

భద్రి:- సీ॥ నీ రూపు నీ విద్య । నీ యలంకారముల్
జూడిపఁ బన్నిరుఁ । బోయి యయ్యె:
పాప మటంచును । దైవ విన్నఁ గవంగ;
జారి బోడుము చుండు । జనుల కెల్ల;
అట్టి వానిని వివా । హ మగుట కంటెను
కన్యగా నుండుట । కరము మేలు;
శృంగార కావ్యముల్ । శృంగార చేష్టలు
దాని కొఱక నీకు । దాఁచరించె!

ఆ॥ వె॥ నిగ్గు వడగ నేల? । చివ్వవఁ బడవేయు
తండ్రి చెవినో లేక । తల్లి చెవినో!
కల దతండు నాకు । కలదు కల దటంచు
నోరు తెఱచి నీవు । నొక్కి చెపుమ!

లీలా:- సీ॥ పాపిడి దిద్దుడు । బైఠకు లెక్కుడు
సొగ సైన బాలురఁ । జూడ కుండ,
సెక్కయి కౌలర్లు । నెక్కర్లు దాల్చుచు
బాడిపంట వాడెడు । వారిపిడి

నా దయఁ గోరుచు । నా కన్న సన్నకై
కాఁచు కొండిన వారిఁ । గాన కుండ,
నిన్న దాఁకను నాదు । నీడయై వర్తించు
చెలి కాని నిం తైనఁ । జేర నీక;

తే.గీ. ధూర్త కం బన్న నెట్టిదో । పోల్చ లేని
శుద్ధ వైదిక వేషుఁడౌ । శ్రోత్రియునకు,
లీల యైన నన్ను నిడుట । పూల దండ
దున్న మెడకుఁ గట్టుట యని । తోఁచ కున్నె!

(తల్లి కడ కేగి తల్లితో)

కం. అమ్మా! నే నిన్నెప్పుడు
నమ్మిన కూఁతురను; మించి । నను దేల్చిన మీ
రిమ్మహిని దిక్కు సుండీ!
పొమ్మనఁ బోయెదను మీరు । పొమ్మను వరుతోన్.

భద్రి:-- తెలివి యంటే య ట్లుండ వలయును తల్లి యెడ విధేయతను జూపుచు వరు నెడ విముఖతను వెల్లడించినది యొక్క ముక్కలో!

సోమి:-- మీ నాన్న గారు వినే వారు గారు. నుయ్యెయొ గొయ్యెయో చూచు కొన వలసినదే!

పెద్ది:-- (స్పృహఁ దెచ్చి కొని) ఎవ రన్నారు?

సోమి:-- విరన పురవు విశ్వస్త యొకతె.

పెద్ది:-- ఈ రాత్రికి నాపక పోతివా?

సోమి:-- ఎంత బద్రి మాలి కొంటిని! ననేమి యనినది.

పెద్ది:-- కొమ్ములను జూచి నీట నున్న గేదెను బేర మాడి

నట్లు జేసితిని. భద్రుండు దనమూన మప్పుడే సూచించెను.

కాని. క॥ ఈ సంగతి నిజమొ! దగా
వేసంబొ విరోధి దాఁచి । ప్రేరెనొ యటులున్!
ఓసీ! విచారింపం దగును;
వేసంబును దొంగనుఁ బట్టి । వేలుదు దప్పున్॥

ఆమె సాయంత్రమునకు వచ్చెనంటివే! అంత చీఁకటిలోఁ బడి పోవుట కేమి మునిఁగి పోయినది? మంధర వలె నీరవంత ముక్కు నంటిచి పోయినది!

సోమి:- 'పరికించెద నంత గోత్రా! భాగ్యకు లాదుల్' అని యూనాఁ డయ్యయు నింకను నూగిన లాడెద రేలా!

క॥ మనకా యావనుఁడు? కులము
చెను వెంటనె పంప నేల? । పంటికి జాగుల్
మనసుఁ దగవు, లీలావతి
మనతో నడువంగ వలెంబె । మనసున గ్రుంగెన్ ।

పెద్ది:- బాగు! ఇంటి లోను వీధి లోనూ ఏక గోలయె! భద్రా! ప్రస్తుత మీసుముహూర్తమునకుఁ బెండ్లిని విరమింప వలసి వచ్చినట్లు వ్రాసితిని. దీనిఁ బంపుము.

(నిష్క్రమణము)

అంకము 1— రంగము 4.

—♦ శంకర శాస్త్రి గారి యిల్లు. ♦—

ప్రవేశము:- శంకర శాస్త్రి గారు; (భార్య) గున్నమ్మ.

శంక:- ఎంత యువకవదిగ మాహూర్త ముంచిన నేమి?

ఆ॥వె॥ కర్మ నాప లేము । కల్యాణమున్ననైన,
తార రాక మనువుఁ । దలఁప లేము,
ఎగుర వేయు బంతి । యొందాఁక నిల్చును?
పౌరుషం బొకటిఁ । బనికగు నొకో!

"ఏవం పురుష కారేణ వినా దైవం నసిద్ధ్యతి" అనగా

ఆ॥వె॥ చక్రి మొకటి మీఁద । సాగి పోవునె బండి,
రెండవ దెసఁ చక్రి । మొండు లేక?
కార్య సిద్ధి పురుష । కారమున నగునె
దైవ బలము లేక । పండి గాను?

కనుక "అన్యథా చింతితమ్ కార్యం దైవ మన్యత్ర చింతయేత్" అను నట్లయినది.

గున్న:— ఏమి వ్యాఘాతయిత్యము! వేసిన పందిళ్ళు నూడఁ బెఱికించుటా! పిలిచిన బంధువులను రావద్దనుటా! ఇచ్చిన బజానాలను వదలుకొనుటా! పెండ్లి కొడుకునిగాఁ జేసి పెట్టిన కాటుక, పూసిన పసుపు పారాణులను తుడిచి వేయుటా! అదిగో! విఘ్నమ్మ వచ్చుచున్నది. గట్టి ముండ! ఈమెను బంపి వరి చేయించు కొనెదము.

శంకర:— ఈగ్రామమును బర దేవతా పీడ నుండి రక్షించు కొనుట కొఱకు మారెమ్మకుఁ గోళ్ళ గొంతుల నందించు రీతి శుభకార్యాఽవిఘ్నము కొఱకు నీముండకు జామా రొకటి నందించుట యాచారము. కాని 'శివా' యనుచు శుభముఁ దల పెట్టి 'విధవ ముండా, మల్లు జామారియానా' యనికొస తరువాత నిడ వమ్మని యూఱ కొంటిని. అక్కడేదో కాల్పియిక్కడకు

వన్ను పరామర్శించి జామ్మారు లాగు కొనుటకు పరుఁగు
పరుఁగున వచ్చు చున్నది.

ప్రవేశము — విఘ్నమ్మ

విఘ్న:— శంకరప్పా! కొడుకు పెండ్లియట! చెప్ప నావేశావు!

శంక:— తప్పు వచ్చినది. ఏమే! అమల్లు చా వందుకొనుము.

విఘ్న:— ఆనాఁడే యిచ్చిన నెంత బాగుం డెడిది?

శంక:-- 'బుద్ధిః కర్మానుసారిణీ!'

గున్న:-- మా కొంప ముంచు కొంటిమి.

శంక:— ఆ॥ వె॥ ఎవరొ నీవొ కాని । యోగి రాగ్రమము:
చెప్ప లేవొ! బాబు । సేర నాకు:
మాదు పుణ్య ఫలము । నీదు దయ గలిగ
కుదురఁ గట్టు మత్త! । కొడుకు పెండ్లి॥

గున్న:— క॥ మా మానముఁ గాపాడుము;
మామా లంఘించితివి; వ । మస్కారంబుల్;
మా ముద్దు కొడుకు పెండ్లికి
నే మాత్రము విఘ్న ముండ । నీయకు, పిన్నీ!

విఘ్న:— మీ కేమి భయము? మీ పనులను మానకుఁడు;
ఆ ముహూర్తమునకె సంసిద్ధులరు గండు;

శంక:-- ఈ విఘ్నము నివారింపఁ బడును గదా!

విఘ్న:-- బెదరి పోయినావు; తత్తర పడకు.

(విఘ్నమ్మ—నిష్క్రమణము.)

శంక:— ఓసీ! సంతలలో దళారీ లెట్లో పెండ్లిండ్ల కీమె యి
ట్లు. వసుదేవుఁడు గాడిద కాళ్లను బట్టు కొన లేదా! కలిపిం

చుటకు వినిపించుటకు నింతటి వారు లేరు.

గున్న:-- ఇట్లాగే బ్రతుకు చున్నది.

శంకర:-- 'మన ఏవ మనుష్యాణాం కారణం బంధ మో క్షయోః' అను నర్థపనిం జేయుట యం దొకరికి సంతోషము. ఆ పనిం జేయుటయె వానికి సంతోషము. లాభము నష్టము ను సంగతితోం బని లేదు. తెలుసుకొనుట యందు సంతోషము. అందు వలన దానికిం గలిసి వచ్చు నదేమి యున్నది. అయినను కుట్టక మానునా? నైజము. [నిష్క్రమణము.]

అంకము 1. రంగము 5. పెద్ది భట్లు గారి యిల్లు.

ప్రవేశము: పెద్ది భట్లు గారు; భద్రుడు.

పెద్ది:- భద్రా! ఆ.వె. కుల ధనములు గల్గి కునికి పాట్లు పడెను
పెండ్లి కొడుకు మాట విననె, వినను,
నంచు మదిని దలంచి యర్థ కులములను
జూచి వరుని, నకట! చూడ నైతి.

"x x బుద్ధి జాడ్యజని తోన్మాదుల్ గదా! శ్రోత్రియుల్" అను పెద్ద వారి వాక్యము నా పట్ల నిజ మైనది.

భద్రు:- శాస్త్రి గారిని నమ్మితిరి.

పెద్ది:- క. శాస్త్రుల్య మిత్రుం డౌటను
నా బోటి చదువరి యౌట నమ్మితి వానిన్
ఏలాగును నమ్మం దగదో
యీ పాపుడు దైవ మనగం గృష్ణుం డిలలోన్?

భద్రు:- అట్లు మూఢ డైనను మూఢా త్మైనను మాటం

ద్రిప్ప వచ్చునే! పెద్ది భట్లంతటి వాడే [illegible] పోయెనే! ఏమి! కాల వైపరీత్యము! అని లోకులు దవడలు నొక్కు కొను చున్నారు.

పెద్ది:—తథ్యము —"నీచో వదతి న కురుతే, న వదతి కురుతే సాధుః"

అనగా — క॥ [illegible]

[illegible]

[illegible]

[illegible]

భర్త:- స్త్రీ యొక్క బుద్ధి [illegible] చేయునది యగు చుండ, అమ్మగారు, అయ్యగారు [illegible] రుగు స్త్రీ లింతమందిది కలిసి [illegible] కాదా!

పెద్ది:— య ద్వ్యగంతి తప్ప వేఱు [illegible] కేమి గలదు?

— సీ॥ [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

తల్లి కొన్నులు [illegible]

[illegible]

ఆ॥వె॥ "పట్టి మాట, వరుని । కట్టిద [illegible]" యని

చెప్పు వారు నన్ను । [illegible] రారె!

బ్రాహ్మణుండ! దాన। పాత్రుండ! యీ వర
వాక్య దాన మొసఁగు। వారు లేరె?

పరివేశము:— సోమి దమ్మ- విష్ణమ్మ.

సోమి:— ఇదిగో! ఆయవ్వ గారు.

విష్ణు:— బాబు గారూ! నాప్రాణము మొంత బిడ్డలయినది!

పెద్ది:— (నిట్టూర్పు విడుచుచు) వేంకటేశ్వరా! తండ్రి! లేదనునా?

కం॥ జిహ్వాగ్రంబున లక్ష్మియు,
[illegible] హ్వాగ్రంబున మంచి। చెలు లాశ్రితులన్
జిహ్వాగ్రంబునఁ గలుగును
జిహ్వాగ్రంబున మరణము। [illegible] నరుల్॥

పెద్ది:— పర్యవసానము దెలుపుమురూ!

విష్ణు:— బాబు గారూ! భారతములో

కం॥ తనువున విఱిగిన యమ్ములు
మనువునఁ బుచ్చంగ వచ్చు। నతి నిష్ఠురతన్
మనమున నాటిన మాటలు
విను మెన్ని యుపాయములను। వెడలునె? యనఘా!

అని యున్నది. మఱియు

పెద్ది:— ఒక మాటలోఁ దేల్చూరూ!

విష్ణు:— నేను పిల్లలు లేని బాల వితంతువను. కనుక యి రుఁగు పొరుఁగు పిల్లలను మట్టుఁ జేర్చు కొందును. కినంత యుప్పిడి పిండిని చేతులలోఁ బెట్టుచుందును. బెల్లమునకుఁ జీమలు మూఁగునట్లు నా గదిమ బాలు రందఱు చేరుదురు. అందులో

మీ యల్లుఁడు ముఖ్యుఁడు. వీని పేరూ మాయింటి యాయవని యొకటే. కనుక యిఁక మాటలు పేరుతోఁ బిలుచు చుండు దానను. కాక వాని కేమిటి! యది యేమిటి!

పెద్ది:— అమ్మయ్యా!

విఘ్ను:— కనక రత్న కోమాకుపకుఁ దగా స్థితి యుంటిమి యను సరికి మా వేసింది. అతఁడు నమ్మని కందనంపు మేనుఁ గల దివ్య మంగళ విగ్రహుఁడు. సకల శాస్త్ర పారంగతుఁడు. విశేష వరుఁడు నిత్యానందానుభవుఁడు. నిలీనుఁడు; మేలిమి బంగారము వంటిది సంబంధము నిశ్చయము.

పెద్ది:— ఓసీ! 'వీనుఁబుచు తొందర పడకుంటువు దప్పున్' అంటివి. కాని వింటివి కావు గదా!

విఘ్ను:— తమరు సదువు తే! ఆ శృంగారమున కిదే యదృష్టమా? నీటి బుడగ కాదూ! చిన్నప్పుడే తన తల లాము చుటచే నా పేరు గలిగిన దనకే లేక పోయెనే! ఇంత పాపము నాకు దొర్లక పోవు నదే యాసన్ప్రు గుమాస్తా గయఁ గల వాఁడై నచో! తరువాతఁ దెలిసినది.

తే. గీ. విద్య పూజ్యము; పుట్టుక నిర్ణయము; మాటి
వృత్తి హీనము; నేమము లేక లేక; మగ
టిమి తరు సున్న; వేషంబు వింత మిగుల హెచ్చు;
సగుల బాధించు పిశాచంబు బగము బెత్తుము!

ఈ విఘ్నము నిజముగా నావలనఁ గాదు. ఆ నక్షత్రికుని వలననే! ఈ ముహూర్తమును సాగింపుఁడు.

పెద్ది:- ఇప్పుడుఁ గదా నా మనస్సు కుదురు పడినది!

సోమి:- ఒక మాటు చూచి రారాదూ!

పెద్ది:- 'సంశయాత్మా వినశ్యతి.' ఇంకానా? అవ్వగారూ! వంక లేమియు లేవు గదా?

విష్ణు:- ఏ వంపు సొంపూ లేని బంగారపు బొమ్మ! మీపిల్ల యీ వేళయో రేపో యను చున్నట్లున్నది. చేతులు గాలిన పిమ్మట నాకులు బట్టుట యగును ప్రౌఢా వివాహములు శాస్త్ర నిషిద్ధములు. కూఁతు రవివాహితగ పుష్పవతి యైనచో ఱాలనో కుండలనో కట్టుకొని లోతైన నదిలో దల్లి దండ్రులు దిగుట మూలముననె పాప పరిహార మగు నందురు. అందులో బ్రాహ్మణ వైశ్యులకు తప్పని సరిగా!

పెద్ది:- నారీ ప్రథమ యౌవన నానుభవేయు కర్తవ్యము. కాకున్న 'ఆలస్యా దమృతం విషమ్.' కాన ప్రథమ రజస్వలా వయస్సునకుఁ బూర్వమె స్త్రీకి వివాహము విధి కృతము. ఆమె యౌవనములో నొకింతైనను వృధ బోవుటకుఁ గారణ భూతులైన వారికి భ్రూణహత్యా పాతక మగును.

విష్ణు:- చిన్న నాటను నాటినది నాటుకొను నంత బాగుగఁ బెద్దనాటను నాటు కొనదు. హృద్గతమై మఱపునకు రాదు. చిన్ననాటనె వివాహిత యైనచో కన్యకకు భర్తపై నాటుకొనిన ప్రేమకు చలన ముండదు. మహా పతివ్రత యగును. కాన 'అష్ట వర్షా ద్భవే త్కన్యా' యనెడు వేద వాక్యము ముమ్మాటికి శిరసా వహింప వలసినదే!

పెద్ది:- శారదా యాక్టు లేకుండిన ఇన్నా ళ్లాగుదునా!

విఘ్న:— పాము కున్నన్ని యేళ్లు భర్తలో గడుప వల యును; తగిన వరుని సంపాదించుటలో నాలస్య మగును. ఎట్లైన రజస్వల కాకుండ వివాహము జేయ వలసినదే!

పెద్ది.— రజస్వల కాకుండ వివాహముం జేయక పోతి నేని యింకా యడిగి నావు నా పాట్లు!

పరాశర స్మృతిలో—: 'ఋతు స్నాతాంతు యో భార్యాం స్వస్థ స్సనాధి గచ్ఛతి। బాల గోఘ్నాపరాధేనయుజ్యతేనాత్రసంశయః' అనియు, మను స్మృతిలో 'ఋతు కాలాభి గామీస్యా త్స్వ దార నిరత స్సదే' అనియు నుండుట నెఱింగిన వాఁ డగు కత మున, దిలీప మహారాజు స్వర్గము నుండి వేగము యింటికి వచ్చు టలో దారిలో కామ ధేనువునకు నమస్కరించ లేక పోయెను రఘువంశము ప్రథమ సర్గలో 75 వ శ్లోకమున ని ట్లున్నది:—

శ్లో॥ ధర్మ లోప భయా ద్రాజ్ఞీ మృతుస్నాతా మనుస్మరన్
ప్రదక్షిణ క్రియార్హాయాంత స్యాం త్వం సాధునా చరః॥

మీ కాలోచి తాగమమున నా పుత్రికా వివాహ విఘ్నము దీటినది. లేనిచో నా గత్యంతర మెట్లుండెడిదో!

పెద్ది:—ఓసీ! ఈ ముహూర్తమునకె తరలి రండనికబురుచేసెదను.

సోమి:— అవ్వగారి న్ని విధములఁ జెప్పు చున్నది. కానిండు.

పెద్ది:— 'శ్రేయాంసి బహు విఘ్నాని' అనగా

క॥ శ్రేయము బహు విఘ్న మగును
శ్రేయోరంభంబు లెంత । చేకొ కిడునో
శ్రేయము స్థిరపడు నంతగ,
బాయక యత్నించు చుండ । ఫల సిద్ధి యగున్॥

అని యందురు. ఈవిఘ్నము కాన శుభ సూచకమే కాని మఱి యొండు కాదు. తరలి రండని కబురు జేసెద.

(నిష్క్రమణము)

అంకము 1. రంగము 6.

రస పురము. ఒక పెండ్లి పందిరి

ప్రవేశము:- సంభావన బ్రాహ్మణులు. పెండ్లి సదస్యము.

పేరావధానులు:- వేంకటావధాన్లూ! దీపముల వేళ యగుచున్నది. ఇది యేమి సదస్యమోయీ! తెల్పుమా! భోజనమూ లేదు బొట్టూ లేదూ!

వేంకటా:- శ్లో. 'అతిథి ర్బాలక శ్చైవ స్త్రీజనో నృపతి స్తథా
ఏతే విత్తం న జానంతి జామాతా చైవ పంచమః॥

అను నార్యోక్తిని సత్యమనిపించితివి. నిప్పుడతిథులము; యజమానుని కష్టముతో మనకుం బనిలేదు.

పేరా:- ఆయార్యోక్తికి నర్థమేమిటి?

వేంకటా:- క॥ బాలురతిథు లేలికలును
స్త్రీలల్లుం డోపికొంది । తెలిసికొనుటకై
పాలుకొనరు గృహపతిసిరి;
మూలుగుదురు వీరలెం... । బొందినయంతన్॥

పేరా:— నీతో నీసదస్యమునకు రాబట్టి, స్త్రీవర్గులోఁ జేర వలసి వచ్చినది.

సుబ్బావధానులు:— సదస్య మనిన మొన్న నీ పురమున జరిగినదే సదస్యము. పెద్దిభట్లు గారి యన్న దానము శంకర శాస్త్రి గారి సంభావన మొక దాని కొకటి మించినవి. అయిదు దినములలోనూ వలిచిన పిండి వంటలు ముఖ్యముగా నాక బలి నాటి రాత్రి, పప్పు పులుసు నను కొన్నావా యేమిటి, కాదు, బొబ్బట్లింత వఱకుఁ దేన్పులు వచ్చుచున్నవి.

కాశ్మీరు పండిత శాంకర శాస్త్రి గారు సత్కరించిరి బ్రాహ్మణులకు సత్కార సమయమున! అయిదు దినములలో నెప్పుడు వచ్చినా సత్కారము సమయమే దా శాస్త్రిగారికి!

సుబ్బా:— ఆ పెద్ది కూతురు పాఠశాలల చదువులందును పెండ్లి కొడుకు వేద శాస్త్రముల యందు నారితేఱిరి. చుంబిత నాట్యము పట్టును గదా!

సూరావధాను:— 'పాఠశాలల చదువులా! బాలికలకు? అనెడు సిద్ధాంతము లోని వారే పెద్ది భట్లు గారు!

పేరా:— ఇంగ్లీషుఁ జదివిన వరుఁ డొక్కడే పెదవి విఱుచునో యని, భయపడి, యట్టి వాఁడె యల్లుఁడుగా వలయు నని యభిలషించు చుండిన స్వామిదవ్వు పెద్ది భట్లు గారి కనుమలుఁ గూన పాఠ శాలలకుఁ బంపు చుండెనుగదా! అయిన యెప్పుడో కాని యింటి నొద్దనే యుండదు. మన ముం చూచాము!

సూరా:— బాలికలను పాఠ శాలలకుఁ బంపుట కతికి విషముఁ బూయుట.

సుబ్బా:— ' స్వభావో మూర్ధ్ని వర్తతే ' యను నట్లు పిల్ల స్వభావము మారునదే ఎటువంటి శాస్త్రము లేమి చేయును?

భోగన్నశాస్త్రి:— అట్లనకుము. ' సహవాస యా దోష గుణా భవన్తి '

కం॥ స్నేహ మెంత మనుగుణంబుగ
స్నేహంబున [illegible]
స్నేహ [illegible],
[illegible] అగ్ని [illegible]!

సుబ్బా:— నానా పురుష సేవనా స్వభావము స్త్రీల కెట్లు గల్గునదో యంత తప్పించ గల్గి లజ్జ నెరిఁగిన వారలగుదురు. ' పురుషాణాం సుభావేషు సర్వాస్సాధ్వ్యః పతివ్రతాః ' చూడవే! పాతకాలలో సుమ ధ్యానముగ [illegible] స్త్రీయే పరిపాలించినది యనుకోండి! వెంటనే లజ్జను విడిచినదియై తాళము నను సరిపడు సరుగుల నడలు, వడలు చిరు దాల్పులు, జాకెట్లు దోమగులు, కైసుముదాము, ఎన్నోయిం వను వెట్టుచున్నట్లు రొంటిని తాళపు చెవులు చింతకాయలు మున్నగు దాంభిక నిర్లజ్జాసూచన కృత్యములతో బయల వీధుల టకటక టకటకనుచు మిన్నుంటుచుండును.

సుబ్బా:— లీలావతి యింత [illegible] పిల్లయే కాదా!

భోగన్నశాస్త్రి:— కనుకనే తలిదండ్రులు మిక్కిలి జాగ్రత్తగా నుండవలయును. చిన్న నాట నాటఁబడిన యభిప్రాయ బీజములు క్రమముగా మొలక లెత్తి పెద్ద వారలయిన కొలది

వేశ్యల పాటకోసం స్థాపమును. మొలకనా చెట్లనా త్రుంపుట సులభము? మొలకై వంగనిది మ్రానై వంగునా?

సూరా:— అంతగా పాఠశాలల చదువు లవసరమైనచో బాలికలను బడులలోఁ జదువ వేయుట కంటె విగతార్తవలను పాఠశాలలకుఁ బంపిన బాగుండును. ఏ రస్ని తీసిన వారు. ఇంటిలో వారి యవసరముండదు. పాఠశాలల కేగి విద్య నేర్చుకొని బాలికల కిప్పుడు మొదలు కొంటిని పాఠములు గఱపుదురు. బాలికకా! చదువు వచ్చును. భగవంతము యెఁ ... కు వయస్సున స్త్రీకి లజ్జ! నశించును.

సూరా:— విగతార్తవలన నెవరు?

భోగన్న:— ముట్లుడిగిన వారు.

సూరా:— పాఠశాలలు సంసారములను మాలపల్లె చేయుచున్నవి.

పేరా:— మాలిన్య రహితుఁడు దేవుడు. దేహులో! కొద్దియో గొప్పయో త్రికరణ మాలిన్య సహితులు. మాలిన్యులు మాలిన్య రహితు లగువఱకు దేవునిలో నైక్య మగుట యసంగతము. వృత్త్యాహారముల ననుసరించి దేహుల కుండెడు మాలిన్యములో హెచ్చు తగ్గు లుండును. కాని ప్రతి దేహికిని వారసత్వముగ ననగా జన్మ వలన గలిగిన మాలిన్యము వకు నను వగును. కనుకనే ' అవశ్యం ప్రీస్తాచార ' మందురు. అంతకు మించిన మాలిన్యమునకు లోనగుచోఁ దట్టు కొనలేక యొకఁడు దిన దినాయుః క్షీణుఁ డగును. మఱి తగ్గిన మాలిన్య

మునకు నలపదు కోలఁదిదీర్ఘాయుష్మంతుఁడై పారిబ్ధాను భవ
నిశ్శేషుఁడై క్రమముగ మాలిన్య రహితుఁడై ముక్త్యర్హుఁ
డగును. ఒకే డిగ్రీ మాలిన్యముఁ గల వారంద ఱొక్కే శాఖ.
ఎక్కువ మాలిన్యము గల శాఖీయులు తక్కువ మాలిన్య శాఖీ
యుల యింటఁ భుజించినఁ బ్రమాద ముండదు. తిరుగు
మాఱు ప్రమాదమగును. చూడుము! రాజులు బ్రాహ్మణుల
యింట భుజించెదరు. కాని రాజుల యింట బ్రాహ్మణులు
భుజింపరు. స్త్రీ తక్కువ శాఖీయులకు దహావేళు వేసికొనుఁడు.
ఆ. మః ప్రతి శాఖీయుని యింటఁ దదనుగుణ్యముగాఁ బరిధ
విల్లుచున్నది. గుణ క్రియలను బట్టి బ్రాహ్మణాది జాతులేర్ప
డినవి. బ్రాహ్మణులు సత్వ గుణ ప్రధానులగు యుండ వల
యును. సత్య దాన శౌచములు సౌష్ఠవమైనఁ యుచ్చారణ
గల మాటలు సదాచార వర్తనములు వారికి ముఖ్యములు.
తదితరులకుఁ దదితర గుణాదులు ముఖ్యములు. నేఁటి బ్రాహ్మ
ణులంద ఱిట్లుండిరా యని వాదించుట కవకాశములేదు. రాజుల
మను వారు రాజుల మనుట కెట్లర్హులో చెప్ప మనుఁడు. ఇట్లే
వైశ్యులు, కాఁపులు మున్నగు శాఖీయులవారు తామెట్లైరో
తెలుప మనుఁడు. బ్రాహ్మణుల మను వారు బ్రాహ్మణులేనా
యను ప్రశ్నకు నప్పుడు ప్రత్యుత్తర మొసఁగెదను. సకల శాఖీ
యులకు గల్గిన పాడుకంటె బ్రాహ్మణులకు గల్గిన పాడు బహు
తక్కువ. బ్రాహ్మణుల నెక్కసెక్కెముల నాడు వారు తోఁక
తెగిన నక్కలవంటివారు. నేడు పాఠశాలల యందు నెల్ల

జాతుల బాలికలను గలుపుచు నన్యజాతి స్త్రీ లుపాధ్యాయిను
లుగ నుండి యేక రీతి బోధనలను జేయుచు నే జాతి బాలిక కా
జాతి మర్యాదలను నేర్పకుండుటచే, నాయా యాచారములకు
దూరులై తమ జాతి కనుకూల ప్రవర్తనలు గల వారు గాక
బాలికలు దూషితలగు చున్నారు.

సూరా:— మరి....

పేరా:— ఉండండి, మాటకడ్డురాకండి, నేచెప్పుదానిని పూర్తి
కానీయండి; ఇల్లు గృహిణి వలన సౌష వాచారముఁ గలది
యగును. బాలికలు గాఁబోయెడు గృహిణులు కనుక పలు శాఖ
యుల బాలికలను నొకచోఁ జేర్చి సమిష్టి విద్యఁ గఱపఁ దలఁ
చిన నాఁడు, నిజాచారము మంటఁ గలియును. కలగా పులగ
మగు మిశ్ర మాచారము పట్టుబడి తుద కాబాలిక రెంటికిం జెడ్డ
రేవడియై దారీ తెన్నూ కానక తాను నశించును. గృహమును
నశింపఁ జేయును. కాన పర శాఖల యందు బాలికలను జది
వింప రాదు.

సుబ్బా:— 'వస్త్రేణ వపుషా వాచా' ఈమూఁటింటివలన
పురుషుల కందము హెచ్చును. 'కాంతా జనే ధృష్టతా'
అందము హెచ్చిల్ల బెట్టుకొనినకొలఁది కాంతాజనుల హృదయ
ములను చెఱుపు వారగుదురు. శరీర మంతటిలోను ముఖ మెక్కువ
యాకర్షించును. ముఖములను రోతగాఁ జేయునవి యడవి గడ్డ
ములు; కాన మహమ్మదు తన శిష్యులచే గడ్డములను పెంచించి
స్త్రీహృదయ నైర్మల్యమును గాపాడెను. ఆర్షమత ప్రబోధము

నిదియె. తిథి వార నక్షత్రములు సరిగూడు పట్టున నీకర్మ నిషిద్ధ
ము. ఆ సరికూడిన దినము స్త్రీలకు గర్భధారణకు మంచిదై యుండు
ను. భార్య గర్భవతి యైనది మొదలు ప్రసవమైన కొన్నాళ్ల
వఱకు భర్త క్షురకర్మ నొల్లను. గడ్డము మాసిన మగల నుండి
సతులు విముఖులగుటచే వారును తత్ఫలముగఁ దటస్థిల్లెడు
స్త్ర్యభావమున మగలు జితేంద్రియాభ్యాసకులయి యింద్రియ
పటుత్వము మిగిలిన వారగుదురు. కనుక క్షౌరమునకు నాయుః
కర్మ యను పేరుగలిగినది. సంగీతపాటకులు స్త్రీల మనములఁ జెఱు
పుదురు. కనుక వీరు సభాగారవ పరిష్కృతలను గోల్పోయిన
వారైరి.

నిష్ఫల రతోత్సాహకులు క్షౌరకర్మను నిత్యకర్మగా నెంచి
యనుదినమును మంగలి కత్తి నూఱుకొను చుందురు. క్షౌరము
ముఖశోభ్రమునకుఁ గాదు; అందమునకే! శుభ్రము సోపులు కుం
కుడుగాయలవలన మాత్రమె కలుగును. తుమ్మెదల నాకర్షించు
టకు పలురంగుల పువ్వు లందము గలిగినట్లు స్త్రీహృదయాకర్షణ
కొఱకు పురుషులు ముఖములను తళుకు బెళుకు గల్గునట్లు
జేసికొందురు తత్ఫలముగ స్త్రీలచిత్తములవత్తిరపఱచి కులసంకరము
వాటిలఁజేయుదురు ' సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్యచ'
అని భగవద్గీత నుడివినట్లు మహాపాపు లగుదురు. ఈపాపము
సంఘటిల్లు నని యర్జునుఁడు భయపడి యుద్ధమునుండి విరమించె
ను. ఈనవనాగరికులసందముగా గనబడుట మాన్పించి యాస్త్ర
మతబోధనలకు విధేయులుగాచేయుఁడు. అప్పుడు స్త్రీలు వీధి కెక్క

నను హాసియుండదు.

వేంకటా:— వాయించ లేక మద్దెలి ఓటిదైన దన్నట్లున్నది మీరు సెలవిచ్చినది. ఎవరి పిల్లను వారు జాగ్రత్త పెట్టుకొనుట సులువా యితరులను జాగ్రత్త పెట్టుమనుట సులువా? పాఠశాలలయందు చదివింపక పోవుటయే కాదు వీధి ముఖముననైనం జూడ నీయక ఎవరి బాలికలను వారు జాగ్రత్త పెట్టుకొనవలసినదే!

సుబ్బా:— ఒకరి కన్ను నొకరు! పులిమీద పుట్ర

భోగన్న:— వినండి! అరేబియా దేశమున నశ్వముల 'అశ్వానాం మైథునం జ్వర', మను న్యాయమున జక్కగుణములకుం బొరలినను నెదురుగా జాతిగల మగగుఱ్ఱములను గట్టుట తన జాతిగల గుఱ్ఱపు బిల్లలకే శ్రేష్ఠులగును.

మాతంగుని తల్లి ఋతుస్నాతయైన నాఁడొక కిరాతకుంజూచె కంటఁ బడెను. ఆమె యానాఁడె నిజపతివలన గర్భవతియయ్యె ను, తాను భయపడినట్లు కిరాతక బుద్ధిగల పుత్రుని బడసెను.

ఒక నాఁడాతఁడు గుఱ్ఱమును సంధించిన రథ మెక్కి మాతంగ మహారాజు స్వయముగా ద్రోలు చుండెను. దాని పిల్ల ప్రక్కనంటి పోవుచు, నలసి, తల్లి నొక సారి యాగి పాలిమ్మనెను. తన్నా కిరాతకుఁడు సరామము లేక తోలు చుంటఁ దానట్లాగఁగలననుటను నశ్వ భాష తెలిసిన యతఁడు గ్రహించి, నమ్మి, దటాలున రథ మాపి, దిగి, యింటి కేగి, తల్లినడిగి, తనకుఁ గిరాతాంశ సంక్రమించినదని తెలిసి కొనెనట! (భారత గాథ.) ఎవరు కంటఁబడగా స్త్రీ, పతి వ్రత యయ్యు, గర్భవతి యగునో

యట్టి వాని ప్రతిమఁగను నది యగు నను సారాంశమును దెలి
సిన వారగుటచే నార్యులు గ్రామములఁ గట్టుబడిలో నాకెళ్ళు
వారి యిండ్లకేచోట నుండునట్లు జేసిరి. పెఱ శాఖీయుల పైన
దమస్త్రీల దృష్టిని బ్రసరింప నొల్లరైరి.

గాంధ్యనుచారిణులు గృహలక్ష్మి, మాలపిల్ల, మున్నగు టాకీ
లలోవలె తాగుబోతులను టన్నఁ జేయుటకు గల్లు పాకలలోని
కేగి తాగుట నింద్యమని బోధించు చుంటిమని పొంగుచుండు
రే కాని యునయూ సమయములూ వికృతాకారులగు తాగు
బోతులను జూచిచూచిన దృష్టితో గర్భవతులగుటచేతఁ దమ
కుఁ దాగుబోతు సంతానము పుట్టుచుండుననియుఁ దద్రీత్యా
తాఁగుబోతు లెక్కువగుటకుఁ గారణము తామగుచుంటి మని
యు గుర్తింప లేకుండిరి. వికారాంగులు, దుష్టులు, క్రూరులు,
అన్యమతాచారులు మున్నగు వారికి ప్రతులగు సుతానుతులకు
దాము తల్లులగుచుంటిమని భయపడక రాత్రిలాడెడు సినిమా
లకు నాటకములకు సైతముఁ బోవుచుందురు. బహిరంగముగాఁ
బలువుర ప్రేక్షకుల నాకర్షించు నటుల రాధాకృష్ణ భజనలను,
నిర్లజ్జ వేశ్యలకు చిహ్నములైన తాళాలు మద్దెళ్లతో, సేయుదు
రు. ఈపలువురను జూచిన దృష్టితో గర్భవతులగుదురు. దేశా
రిష్టులగు జట్టుపోలిగాంధ్రము గాంధోళీలను గనెదరు.

సుబ్బా:- కని పెంచు యువతుల కట్టి ప్రమాదముండిన
నుండవచ్చును. బాలికలకేమి భయము?

భోగన్న:- బాలికలు పలువురను జూచినచోఁ దమ జననీ
జనకులు వెదకివెదకి చమటూడఁ దెచ్చిన సంబంధముల నీసడిం

చెదరు. పోనీ! బాలిక యిష్టపడు వరునకే కట్టఁ బెట్టవలెనన,
పాకీవాఁడు గవర్న రాహితాగ్ని, తోడల్లు రగుట సిద్ధించును.
నౌకరీలలోనొక తెయితనిని మఱియొక తెయితనిని వరింపవచ్చును.

సూరా:- స్త్రీలకు సిగ్గుకు లంకె యని యింకా సెలవిందు.

భాగన్న:- నిష్ఠ సాగ నియ్యనిది వీధి. అట్టి వీధికిఁ బురుషు
నకు లంకె. నిష్ఠ కనువగు వది గృహము. పురుషుఁడింటికి నేగు
నంతనె యతనిచే నిల్లాలు నిష్ఠ గమనింపఁ జేయును. బాలయో
గిని టాకీలో "నాన్న గారూ! బూట్సుతో వంట యింటి లోనికి
వస్తా రేమి" యని కలెక్టరు గారి చిన్ని కూఁతు రనుసరికి
ఆయన బూట్సు దీసి లోని కేగిరి. భార్యాభర్తలలో నొకరు
ప్రత్యేకము నిష్ఠ గల గృహము యొక్కయు మఱి యొకరునిష్ఠ
లేని వీధి యొక్కయు పనులను దిద్దు కొన వలసిన వారై యు
న్నారు. గృహమున కనువుగా స్త్రీ దేహములు వీధి కనువుగా
పురుష దేహములను సృష్టించిన బ్రహ్మకు నిదియె యుద్దేశమై
యుండ నోపు. బ్రహ్మ వాక్కులు విన గలిగిన ఋషీశ్వరులు
"నగృహం గృహమిత్యాహుర్గృహిణీ గృహముచ్యతే' యనిరి.

కం॥ సతి లేమి కతి ధ్యభ్యా
గతి సత్కారాదులకును గవు; సంతతికిన్
గతి యున్న యగును; గృహమే
సతి యగు: గృహ మది గృహంబె । సతి లేకున్నన్॥

అని దాని భావము. కనుక గృహమునకు గృహిణికి
లంకె. భార్యా భర్త లిరువురు వీధి కెక్కినచో, వీధి కనువు
గాని దేహము గల భార్యను పిచ్చి కుక్కల నుండి కాపాడుకొ

నుటకే సరి పోవుదు గాని వీధి కృత్యములను జక్కపెట్టుటకు భర్తకు నవకాశ మెక్కడ? నిజ గృహ నిష్ఠ మాటఁ గలియును. నానా శాఖయులతో గలిసి మెలసి చదువ వలసిన పాఠశాలా విద్యార్థిని మాటే మాటఁ గలుపును

సుబ్బా:- ఇంటి కడఁ జదువుఁ జెప్పు వారుండరు. పాఠశాలలకుఁ బంపరాదందురు. చదువు నచ్చుట యెట్లు? చాకలి పద్దునైనా వ్రాయ వలయును గదా లేదా?

భోగమ్మ:- చాకలి పద్దుల వ్రాతలు వచ్చి నప్పటి సంగీయుఁ గొంపలు మునుగుచున్నవి. అంగవస్త్రములు, పట్టుకండువాలు, జల్తారివి, సాదావి- మున్నగు వానిఁ గలిపి పది కండువాలని వ్రాయుదురు. చాకలి విలువైన వాని దాఁచికొని యేదిరుఁగువానితోనో పది మూర్తులను లెక్కకు సరిపెట్టి యిచ్చినను స్వీకరించెదరు. మాయమ్మగారో సరేని. ఏబట్టకు నా బట్టను గుర్తించి చాఁకలికి వేయును. ఆరాగాఁ దీసి కొనును ఒక బట్టా పో నేరదు.

అత్త వారింటి కేగు వఱకు మాత్రమె బాలిక చదువును. 'అల్ప విద్యో మహా గర్వః' అందురు. పాఠశాలలో బాలిక స్వల్పకాలముండును. పతితోఁ జిర కాల ముండును. ఆ స్వల్ప కాలములోనూ గృహపతికి హిత వగు రీతి కృత్యములు తల్లికడ నేర్చికొని తరువాత భర్త కడ విద్య నేర్చుకొనుట యథార్థమగు పరిశోధమై యున్నది. 'భర్తాచ స్త్రీ కృతం పాప' మందురు. భార్య పాపి యగుట, భర్త సరియైన విద్యా శిక్షలను నేర్పక పోవుట వలని ఫలమని యిందు ధ్వనించుచున్నది. కాన

యైదవ యేట బాలురకు వలె విద్యారంభోత్సవ ముహూర్త
మును బాలికల కుంచుట యలవాటులో లేదు. రామాదులకు
విద్యాభ్యాసమును వర్ణించిరే కాని సీతాదులకుం గాదు. పాఠ
శాలలో నిప్పటికిని బాలికల నుపాధ్యాయులు క్రమగుట తప్ప
లేరు. భర్తయే విద్యయందు నిపుణుఁడగునో యావిద్యం దన
సతిని పరిచయ పఱచును. తన కనుకూల వర్తినిగం జేసికొనును.
ఎట్టి భర్త తమ కన్యకకు లభించునో జననీ జనకులకు ముందు
తెలియుట యరుదు; కాన తమ కన్యకను విద్యా... ను ముఖ
క్రమించుటకు నర్హులుగారు. ఉపాధ్యాయులగు నోటు కన్యకా
వలను బడులకుం బంపుట మూలమున మాత్రమే చేయఁదగును.

సుబ్బా:- స్త్రీ లార్జించు వారైన భర్తకు కొంత తోడ్పడు
వారగుదురు? బహులార్జనసాంద్రగ చేయును గదా! కన్నా:-
'అర్థస్య పురుషో దాసః' అని యున్న దేకాని 'స్త్రీ దాసీ' యని లేదు
పాఠశాలల విద్యార్థినులు ధనార్జనోద్దేశము గలవారై భారతదే
శోచ్చ వనితాశ్రితలను మాట గలుపు చున్నారు. గృహిణి
ధనార్జనాసక్తిం గొనినచో నింటను దానభోగములు నున్నయెడను
గణికలకు మాత్రము ధనార్జనము ధర్మము. సతులకుఁగాదు.
వేలనన—

శ్లో:- కం॥ శిశు బాల్యమందు యౌవన
యుతయగు నంతని నగందు। నుతు...నగంగా
సుతులును బోషించంగా
సతికి ధనార్జనమునందు। సక్తిం జేలా?

కాన బదులు పురుషుల కవసరము. పురుషులను జూచి స్త్రీలు బదులు కొఱుట పులినిజూచి నక్క వాతలు పెట్టుకొన్న నట్లుండును. అర్జన పరులు పురుషులగుటను తమకు జన్మనాడు బదులలో నలవడిన షోకులు తమ యార్జనల ననుసరించి వర్ధిల్లును స్త్రీలో! తమ భర్తలను బీడించి విసిపించి తమ యభిలాషలను దీర్చుకొనుచుండ దాము సంపాదించిన ధనమును భర్తల చేతులలో పెట్టుదురా?

సుబ్బా:- 'శ్రద్ధధాన శ్శుభాం విద్యా మాదదీ తావరాదపి' అనుటం బట్టి

క|| చదువుము శ్రద్ధఁ గొనుచు ను
త్తమ విద్యలు హీనజాతి । వారల కడయున్"

కనుక యుపాధ్యాయుని యేజాతి వైననేమి విద్య నేర్చుకొనుటకు?

భోగన్న:- స్త్రీలకు గురువులు భర్తలగుట సీధర్మము బాలురకు మాత్రమె. వీరును నన్యజాతీయుల యొద్ద విద్యనేర్చుకొనుచుండియు వారిని స్పృశింప రాదు. పంచములకు సమీపమునకు నైనను బోరాదు. పంచములు బౌద్ధులు ప్రేతమాంస భక్షకులు రోగపీడితమై ప్రేతత్వ మావహిల్లిన మీఁదట తినం కట తాను జంతువు చచ్చును. బలవంతముగఁ జంపఁబడిన యారోగ్యజంతువు నుండి తీసిన మాంసమునకు పండ్రెండు గంటలకుఁ బ్రేతత్వము వచ్చును. ఈలోగా తినువారు ప్రేతమాంస

భక్షకులు కారు. ప్రేతమాంస భక్షకుల స్వేదమలమూత్రో చ్ఛ్వాసములు ప్రేతవాయు పూరితములు. వారసత్వమున వారి కాయాహారము అనువుకిను శవదహన కార్యములో పంచములు నిర్ణీతులైరి. తన శిష్యులు ప్రేతమాంసభక్షకులగుదురేమో యని భయపడియే మహాత్ముడు జపాను పరివేశపెట్టెను. ప్రేతమాంసభక్షణము చేయు కాకి గ్రద్ద నక్క కుక్క మొదలగు వానిని జపానుచేసి [illegible] నిషేధించెను. భారతీయాగ్రవర్ణులలో [illegible] పెట్టుదురు. [illegible] తీను లగుదురు. శవముకట [illegible] కాలము [illegible] పుట్టించును. వాండె [illegible] ప్రేతవాయు [illegible] లాఘూ [illegible] వాండగును. కాన వానికి సంవత్సరము వరకు మైల సంవత్సరమవ్యముందు వాం దేవాలయము [illegible] కూడదు. పంచములు పేదలు గాన తల్లివలె పోషింప వలయును. అస్పృశ్యులు గాన రజస్వలయైన సోదరిని వలె ప్రేమింప వలయును. ప్రేతధూమవాయువుల నాఘ్రాణించు వారల్పాయుష్మంతు లగుదురు. 'ఆయుః క్షీణం దినే దినే' యని యున్నది. అట్టి పంచములను బాలిక శాకినయోని తాను రోగపీడితురాలై యత్తమామ మగల కుపచరింపుటకు మాఱుగా అసంసారమునకు మూలమగును. దుర్బల సంతానము గనును. ఆచార వ్యవహారముల నడుగంటం జేయును. పుట్టినబుద్ధి పుడకలతోగాని పోదనున్యాయమున

పంచములచే ప్రేతమాంసభక్షణము మాన్పింపలేరు. మాన్పింప రాదు.

సుబ్బా:— ఇప్పుడు మంత్రిసానులు, డాక్టర్లు, పంచములళ్లో నెక్కు వగుచుండిరి. అహితాగ్నులే వారి నీళ్ళు త్రాగుదురు.

భోగన్న:— 'ఆతురే నియమో నాస్తి' యను న్యాయమున వారట్లు చేయుదురు. గాని యారోగ్యమైన యగ్రవర్ణులే పంచ మసమీప గమనము వలన నారోగ్యమునకు రోగులయి యకాల మృత్యువు వాతను బడుచుండ బలహీనరోగి పంచమావృతుం డైనచో నేపు మరణించువాడు నేడే మరణింప కుండునా? గర్భిణీ సుఖప్రసవ మెట్లగును? వారిదు ముంగల ప్రయోజన ముల్లో కొంతబూడిదం బోసిన పన్నీరువలె కాకపోనదు. ప్రేత యొక్క ప్రారబ్ధానుభవశేషము హీనజంతువులనుభవించును గాన హత్యా పాపము. పంచమేతరుండు పంచమసమీప మందినచో నాత్మహత్యా పాపమును, పంచముండు పంచమేతరు సమీప మందినచో పరహత్యాపాపమును, బొందు వారగుదురు. నేలలో ననేకములు కుళ్ళి మగ్నమగును. నేల కాల్చునపుడు ప్రేతధూమ వాయువు లెగయును; కనుక యిట్టి ధూమములు వేయువాడు ప్రేతవాయు ధూమములను తాను పీల్చు, నితరులచే పీల్పించును. కాన యాత్మపరహంతకుం డగును. పాపి యందురు.

సుబ్బా:— గాంధ్యనుచరులు పంచముల కిప్పుడు దరుణోద్ధారణ లను పేరిడి దేవాలయప్రవేశ మిచ్చుచుండగా, మీ మాటలకు

జెవిరియుగ్గు వారెవరు?

౭. భోగన్న:— భాగవతములో తృతీయ స్కంధములో కర్దమ ముని సంతానమును గురించి చదివినవారు పంచముల నరుంధతీయు లనరు. ఈ ప్రవేశ దానమువలనఁగలుగు ప్రయోజనమున్న. దేవుఁ డొక్కఁడే యైనను భారతీయులు మసీదులలోను మహమ్మదీయులు హిందూదేవా లయములలోను ప్రార్థించరు. ఎవరి కులదేవత ద్వారా వారే ప్రార్థించెదరు గాని!

పంచములలో మాదిగలు శైవులు; వీరి కులదేవత మాతంగి (పార్వతి). మాలలు వైష్ణవులు; వీరి కులదేవత కుంతి; విష్ణ్వంశ సంభూత. వీ రొకరి కొకరు మతాంతకులు. వీరినుద్ధరించుటకుఁ ద్రికరణ శుద్ధిగఁ గోరువారు మాతంగి కుంత్యాలయములను గట్టించెదరు.

మఱియు దేవాలయములలో నుండు శిలావిగ్రహములు దేవుళ్ళు గావు. భారతీయులకు తమ వేదము ముఖ్యము. అందఱు జదువలేరు. కానిదానిమహిమనందఁ గోరెదరు. వేదము శరీరి. శిలలు వాక్పవిత్రతను దీల్చుకొనఁ గల శక్తిఁగలవి. ప్రతిష్ఠ పూర్వకమున వేదమహిమను నొకశిలలో జొనపగా నది దానిఁ జిమ్ముచుండును. భారతీయు లంతట తమ మాలిన్యముల ననువ రించి తగు దూరములో నిలబడి యాపవిత్రతను దమలో నావ హిల్లఁ జేసికొనెదరు కాని దానికి దమ మైలసోకనీయరు. అ నిలబడి సంతసేవు దేవునే ప్రార్థించెదరు కాని 'ఓశిలా! పేరాత్రి

గారు ధర్మకర్తయైన శిలా! శిల్పకారబ్రహ్మంచే చెక్కబడిన
శిలా! యని సంబోధించరు. ఈవిగ్రహమునకు రవంత మైల సోకిన
నప్పుడెల్లను సంప్రోక్షణ చేసి పవిత్రతను నిలువనిచ్చో చాంకలి
కాయికి సమ మగును. అందులో ప్రేతవాయువుసోకినా యింకా
యడిగినారూ! కనుక పంచములకు దేవాలయప్రవేశ మిచ్చిన,
దేవాలయములు పాడుపడుటకే కాని పంచములను బాగుపఱచు
ట కేమాత్రము గాదు. పైగా దేవాలయములను పాడుపఱచె
డు మహాపాతకులుగ జేయుటయు నగును.

ప్రేత వాయువ్యాఘ్రాణముగ గల్గుచుండు నిప్పటి యాంగ్లేయ
పాఠశాలా విద్యార్థుల యారోగ్యాయుర్దాయము లెట్లున్నవో
మనము నిత్యమూ కన్నారా చూచుచుంటిమే కదా! ప్రేతవాయు
స్పర్శవలన విగ్రహములో తెచ్చిపెట్టిన వర్చస్సు నిలుచునా?
ఒక యాచారము కులకట్టుబాటుచే స్థాపితమగునేకాని ప్రబోధనల
వలన కాదు. మహమ్మదీయులకు ప్రేతమాంసభక్షణ నిషేధము
కులకట్టుబాటువలన గలిగిన వారగుటచే వారిని సందియింపక
భారతీయాగ్రవర్ణులు వారికి సమీపగమనార్హత నొసంగిరి. పంచ
ముఁ డయ్యును నందనారునకు సమీపగమనార్హత గల్గుట
గాంధ్యనుచరుల సహాయమున కాదు; వాని యోగ్యసంచారము
వలన. చాతుర్వర్ణ్యులంత యన్యోన్యము గలిగిన వారయ్యు నెవ్వ
యాచారములు వారివె కాని సహవాసమున మాఱినవి యయ్యె
నా, అట్లే దేవాలయ ప్రవేశము పంచములకిడి పాఠశాలలో

పంచమ మిశ్రమనుజేసి స్పృశ్యత గలుగఁ జేసిన పంచముల
యాహారాచారములు మారిపోవునట మతి భ్రాంశము. "అంగార
శ్శత ధౌతేన మలినత్వం నముంచతి" అనునది సత్యము.

కామావధాన్లు:— శ్వేతమాంస భక్షణమునుండి పంచములను
విరమింపఁ జేసినచో!

భోగన్న:— 'రాజా రాష్ట్ర కృతం పాప' మను న్యాయము
న 'రాజ్యాంతే నరకం ధ్రువ' మను విధివాక్యము వెలసినది.
'రాజ పాపం పురోహితః' అను న్యాయమున నంత పాప మావ
హిల్లెను క్షత్రియాదులపౌరోహిత్యమునుండి విరమించెడు వారు
బ్రాహ్మణులలో లేరు. 'మిత్ర ద్రోహేచ పాతక' మని భగవ
ద్గీతలో నున్నది. అయినను 'వ్యాపారం ద్రోహచింతన' మను
న్యాయసత్యమును గమనించి వాణిజ్యమును మానెడు వారు
వైశ్యులలో లేరు. 'అధమా సేవయా వృత్తిః' అను న్యాయమున
నధములు కాఁగోరెడు వారు ఆంగ్ల భాషా పట్టభద్రులలో
లేరు. 'మధ్యమా కృషి వాణిజ్యాత్' అను న్యాయమున
చాతుర్వర్ణ్యజులలో మధ్యములు గాని వారు లేరు "నపశ్యే
త్ప్రసవంతీంచ తేజస్కామో ద్విజోత్తమః" అను ప్రబోధమున
ప్రసవమగు చుండ స్త్రీలను చూడఁను ద్విజులలో డాక్టర్లు లేరు.
'పణ్యస్త్రీణాం ప్రత్యక్ష రక్షసా' మను న్యాయమున గణికలలో
రాక్షసుల మనిపించు కొనని వారు లేరు. 'ధనమూల మిదం
జగత్' అను సూత్రమున పాపభూయిష్ఠ మైన వయ్యును

వృత్తుల ననుసరించి జను లుందురా? ప్రబోధన లెన్నియుం దమ వ్యాపారముల నుండి జనులను విముఖులుగాఁ జేయ లేవు. ఇఁక పంచములనా, ప్రబోధనలు మార్చునది!

అనాది నుండియు నలవడిన తోళ్ల వ్యాపారము ప్రేత మాంసభక్షణము వీని నుండి వారేల విరమించ వలయును? అగ్రవర్ణుల కన్న స్వేచ్ఛా విహారమును సుఖవిరేచనము మున్నగు వానిఁ గోల్పోవుటకా? క్రైస్తవులుగాను పంచములను మార్పుటకా! దేహములోనా! పోతను నెమ్మది లేదు దారిద్ర్యమా! హెచ్చినది! సుఖమా! మలబద్ధకులైరి. స్త్రీయా! బాల హత్య. సంతతియా. దుర్బలులైరి. ఇన్ని యాక్షేపములకు సహాయ గమనార్హత యీడగునే? తాఁ జెప్పఁ గోరిన సామ్యము గొప్పనట్టి గాంధ్యనుచరులు వారలను గూడ చెలువుఁ జూచుచు నాలు విచార కరాంశము. వీరలను భాగవతీయాగ్రవర్ణుల పాదధూళిలలో నారి మధ్యకూర్చురి దబెట్టి వీరి నిన్ని కీడులకుఁ బాలు చేయుట యుచితము కాదు, కాదు.

సుబ్బా:— విశ్వామిత్రుఁడు వాల్మీకి మున్నగు వారు బ్రాహ్మణులు గావలయుననుకొని యట్లు కాలేదే? పంచములు కారా?

భోగన్న:— విశ్వామిత్రుఁడు బ్రహ్మచరువు వలనఁ బుట్టెను. క్షేత్రదోషము పట్టెను. వాల్మీకి నాడీజంఘుఁడను బ్రాహ్మణునకుఁ బుట్టెను. కిరాత సాంగత్య దోషము పట్టెను. నైట్రిక్ ఆసిడ్‌లో వేసిన కలితి బంగారమునకు కలితి నశించి విశుద్ధత్వము

నిల్పునట్లు తపస్సు వలన బీజమున కావహిల్లిన దోషములు నశించి వారికి బీజస్వభావము నిల్చెను. ఏ బీజమున శుద్ధ విల్లునో యాబీజవర్ణములో తపస్సు వలన శ్రేష్ఠత్వ ముండును. పంచముఁడు సదాచారము వలన పంచమ శ్రేష్ఠుఁ డగునే కాని యితర వర్ణస్థుఁడు కాఁజాలఁడు. తపస్సుచే బ్రాహ్మణులై రను వారి చరిత్రలఁ బరిశోధించిన వారు బ్రాహ్మణ బీజోద్భవు లగు శతమఁనె యని తెలియఁగలరు బీజమె ప్రధానము కాని క్షేత్రముకాదు. ఓసీ గురువుకే తరగతి గర్భము స్పృశ్యుఁడు యాదవ్రుఁడె కు చేఁలటు బ్రాహ్మణుఁడె! ఉన్నట్టుఁడి ధర్మవ్యాధుఁడు కౌశికుఁ డంత మహాఋషికి ధర్మోపదేశము చేయునంత గొప్పవాఁడు కాలేదే! పంచముఁడుగ నుండియు నంద నారాధి కృతఁ గాంచలేదే!

పేరావ:— పలు శాఖయుల కుప్రిగంతులకు స్త్రీ స్వాతంత్ర్యము కారణము. బ్రహ్మకు బిదపనే సరస్వతి గలిగెను. వాలకిల్యులు, ద్రోణుడు, ద్రౌపది మున్నగు వారెందఱో తల్లులు లేకయె పుట్టిన వారుండుటంజేసి స్త్రీ యొక్క యునికి సృష్టి వృద్ధికి నవిధాయక మని తోఁచకుండునా? కాన భారతీయుల సంసార రాజ్యములోఁ దీర్పుఁ జెప్పు రాజపదవి భర్తదై యుండ, సలహా నిచ్చు మంత్రిపదవి భార్యదయ్యెను. ఈమె మంత్రాంగమునకుఁ జెడచెవిని భర్త పెట్టవచ్చును. ఇట్టి యవిధాన స్థానార్హురాలయిన స్త్రీకి ప్రధాన స్థానమిడఁ గోరి స్త్రీలోల భర్తలు బాలికా పాఠశాలలను ప్రోత్సహించెదరు. తమ

బాలికలను బంపుచుందురు.

వేంకటావధాన్లు:— దొడ్డిం బెట్టుచున్నారు, లెండోయీ!

సూరా:— ఉండవోయీ! వాండిచ్చేదీలేదు, చచ్చేదీలేదు! భోగన్నశాస్త్రిగారూ! బాలికా పాఠశాలలు వృద్ధి యగుటతో రజస్వలా వివాహము లెంత నిర్భయముగా నగుచున్నవో!

భోగన్న:— రజస్వలా వివాహము లేమిటి? రజస్వలా=ముట్టు. ముట్టు దానికి పెండ్లియా! ముట్టు దానికి వినంబడు నట్టె పురోహితుండు మంత్రము లేకగుం బెట్టును? ముట్టు దానిం దాంకి యేవరుండు పుస్తెముడి వేయును? ముట్టుదానిని సమీపించి యే బ్రాహ్మణుండు పళ్ళెము లోని ఫల పరిదానముం బట్టును? ఆశీర్వదించి యక్షంతలు వేయును?

సూరా:— పోనీ! రజస్వ లానంతర వివాహమనుకొనుండు.

భోగన్న:— రజస్వలా అనిన ముట్లాంటిని. అనంతరము= కడపటు, చివర, అనగా ముట్లుడిగిన పిమ్మట యని తేలుచున్నది ముట్టుడిగిన ముత్తమ్మను వివాహమాడుటకు సిద్ధపడెదు వరుండె యుండిన ‘ రతి పుత్ర ఫలాదారాః ’ —అనగా

దార కలిమికి ఫలము విస్తారంబుగ రతి సుతులను । జక్కంగను టే!

యను వివాహోద్దేశము నెఱవేఱునెట్లు? ఇంతకన్న రజస్వలా వివాహమె మేలుగు. తరువాత స్నానముం జేసి గుడ్డలు తడువు కొన వచ్చును.

వేంక:—నయయను దాటినదని సంభావన నెనుకం గొట్టును. తరువాత చెప్పుకొనవము. లెండోయీ

అంకము 2, రంగము 1.

(పెద్దిభట్లు గారి యిల్లు)

ప్రవేశము. సోమిదమ్మ, లీలావతి.

సోమి:— లీలా! పరువు ప్రతిష్ఠలు కర్మాచరణానకు వేద శాస్త్ర ప్రవీణత గలిగిన వరుఁడు దొరకుటచే మీ నాన్నగారు, స్థితిపరుఁ డగుటచే నేను, లెక్కలేనన్ని నగలు దిగవేయు టయుఁ జక్కని వాఁడు భర్త యగుటయు నీవు, పెండ్లికి పప్పు దప్పళములు తృప్తిగ లభించుటచే బంధు మిత్రులు, ఎల్లరు సంత సించెదు వారెరి నీ వివాహమునకు.

లీల:— మీరు నన్నుఁ జూచి సంతసిల్లు వారు. మీ కానం దము గలుఁగుటయే నా కానందము. నాన్న గారేరీ!

సోమి:— అప్పుడు వెన్వెంటనే మనుగుడుపులు గాలేమ గదా! పాతములు చెడు నని కాకోలు పంపలేదు. సంవత్సర మైనది. పంపుదురేమో యని యడుగుట కేగిరి.

ప్రవేశము—భద్రుఁడు.

భద్రుఁడు:— అల్లుఁడు గారు వచ్చిరి. తోటలో బొండ ములు దాగుచుండిరి.

సోమి:— నేను మడిఁ గట్టకొందును.

(సోమి:— నిష్క్రమణము)

లీలా:— అల్లుఁడే బొండము!

భద్రు:—

ఉ॥ చూచితి రొక్కసారి ముఖ । రేఖల నిర్వుర బెండ్లి వేళలన్
చూచెదు భాగ్య మెట్లొదవు । సాంప్రతి నింకొక సారి యొండొరున్
వాంఛితిఁ జూడఁగా నవక । వానిగ దాము నెడన్ ప్రమోదమున్
మోచన సేయుఁ జూచెదవు । మూర్ఖపు రీతి, నిదేమి యమ్మరో!

లీల:— కడుపులో నున్న మాట నంటిని. బూటక మాడ మనెదవా!

భద్రి:—

ఉ॥ తప్పునె నీకు నావరుఁడు? । తల్లియుఁ దండ్రియు ఖేద మొంద, నీ
కొప్పునె యిట్టులాడ? తల । యూపిర మాన ధనాఢ్యు లెల్లరున్?
తప్పులు భర్త యందరయఁ । దప్పరె యిల్ల గృహస్థ ధర్మముల్?
మెప్పును గాంచఁగా వగునె? । కోటలు దూరము గావె? సుందరీ!

లీల:— సరి పడని పతిని బట్టుకొని పీఁకు లాడు మనియా నీప్రబోధన!

భద్రు:— కం॥ నీ తీర్మానము దానను
నీతి పథమునకుఁ దిగఁగుము । సేరను నెపుడున్
రోతం జూడకు మమ్మరో!
పాతివ్రత్య మీత లేవి । పంతములు గంటే!

లీలా:— ఎంత సేపూ యటె పోగువేసి పలుకు చుంటివి.

భద్రు:— నాలో పక్షపాత మారోపింపక వినుము.

సీ॥ చదివితి నని కు లా । చార ధర్మంబులు
నడుగంట నీయకు । మమ్మ నీవు;
" సర్వ వర్ణుల కత్యఁ । జదివితి " నంచు
నాచారములు వీడ । కమ్మ నీవు;
సంసార కృత్యంబు । లపాదంబు నొందుచు
'సతి' లేక చేయుఁగ । దమ్మ నీవు,
స్వాతంత్ర్య మందుట । సతికిఁ దగ దటంచు
యుత పెద్దలను మీఱ । కమ్మ నీవు.

తే. గీ. పాఠశాలల నేగిన । పడతిరు పతి
యంచు నిందింతు రెల్లరు । హర్షమొందఁ,
దోడి పోఁగి మణులకుఁ । దోడ్పడుచును
మసలవలయు లీలావతి । మాన్యరాల!

లీలా:— చిన్న నాటనుండియుఁ బండిత గోష్ఠిలో నీ వుండిన ఫలమున గదా! భారతీయ సనాతనాచారమును నా కిట్లు ప్రబోధింపఁ గలిఁగితివి. 'సత్సంగ స్సర్గః' 'సాధు సంగంబు సకలార్థ సాధనంబు' అను నవి నీ పట్ల సత్యమైనవి.

మా నాన్నగారి కను మఱుఁగున మాయమ్మను బ్రోత్సహించి పలువుర మధ్యను నిజ గృహ బాహ్యం బందును నన్నగా పాఠశాలలఁ జదివించుటకు భుజములు గాయలు గాయ కీతిని నెత్తికొని నన్నుఁ గొంపోయిన వాఁడవూ నీవే! అట్టి చదువు నిప్పు డెత్తి పొడచిన వాడవూ నీవే! 'అతి' లేక సంచరింపు మంటివి!

భద్రు:— పదవి భాగార్థములు నీ కిష్టాన్వయ క్రమంబునఁ [illegible] నీ కబ్బించినది నీ పాఠశాలానుభవమే! మీ పాఠశాలలో 'సావిత్రి' నాటక మెప్పుడు?

లీలా:— శనివారము. నాకు సావిత్రి పాత్రనిచ్చిరి. వల్లించుకొనవలయు. నాన్న గారికిఁ దెలియ నియ్యను.

(నిష్క్రమణము.)

అంకము 4. రంగము 2. రసపుటము. సావిత్రి నాటకము.

ప్రవేశము:—(తెరలో) నటకులు హంగు దారులు. (సభలో): పెద్దిభట్లు, దాసు, భద్రుఁడు, ఇతర సభ్యులు.

భద్రు:— (ప్రక్క సభ్యునితో) ఇంకనెంత సేపటికి నారంభించెదరు?

సభ్యు:— ఆరంభింపక పోవుట యేమిటి? మీరాలస్యముగ వచ్చిరి. సత్యవంతుని చావు వఱకు వచ్చినది.

భద్రు:— ఇంత వఱకు నెవరు బాగుగ నాడిరి?

సభ్యు:— సావిత్రి మంచి పేరు కట్టించుచున్నది. ఆమె సొగసుబిబ్బ్యారము ఆటపాట డెప్పిన్న లావణ్యము మందహాస హంస గమనములు మృదుమధుర వాక్కు మొలకనగవు వాలుజూపులు, లజ్జాభినయనము!

భద్రు:— ఊ! ఊ!

సభ్యు:— ఇంద్రనీలము వంటి ముంగురులు, పద్మము వంటి ముఖము, అర్ధచంద్రునిబోలు నుదురు, విల్లువంటి కనుబొమ్మలు భీత హరిణేక్షణముల వంటి నేత్రములు, బాణముల వంటి చూపులు, తిలసంపంగి పుష్పములను ధిక్కరించు నాసిక, దొండపండు వంటి యధరము, ముత్తెపు సరులను దిరస్కరించు గడ్డము మడమలు, శ్రీకారముం బోలు కర్ణ యుగము,

భద్రు:— ఎంత బాగుగ వర్ణించు చున్నారు. నే నాలస్యముగ వచ్చుట మంచిదే యైనది. చూచినను నేనింత గ్రహింపలేను. ఇంకా!

సభ్యు:— చంద్రకళలమును మించు చెక్కిళ్ళు, కోకిలా! వీణా! యను సందియముం బుట్టించు స్వరము, శంఖముం బోలు గళము.

భద్రు:— నిజముగా!

సభ్యు:- తామర తూండ్ల వంటి భుజములు, చిగుళ్ల వంటి కరములు, పగడపుఁ దీఁగెలను మించు వ్రేళ్లు, ముగిని రేకుల వంటి నఖములు, సింహ మధ్యము వంటి నడుము, ఇసుకతిన్నెల వంటి పిఱుఁదులు, తాఁబేలు వంటి మీఁగాళ్లు, చిగుళ్లఁ బోలు పాద తలములు, తీఁగె వంటి దేహము,

భద్రుఁడు:- నన్నెంత ధన్యునిగఁ జేయు చున్నారు. మఱియు!

సభ్యు:- హంస నడక వంటి నడక, వేయేల! కలియుగ జగన్మోహిని! ఈమెకు నేభర్త సరిపడఁ గలఁడు? ఈమె ధోరణిని జూడగ టాకీలకుఁ జటా యించు నట్లున్నది.

భద్రు:- ఇంకను దెర నెత్త రేమి!

దాసు:- భద్రా! మీ సంభాషణ మెవరిని గురించి?

భద్రు:- ఏదో పిచ్చా పాటీ! లో కాభిరామాయణము!

సభ్యు:- ఆమె మీయభిమానపు రాలు గాబోలు! మంచిని ఇంక! ఇంక! యనుచు వినిరి. ప్రతి పట్ట వర్ణన నే నుపపాదించుటను సహింప లేక విముఖు లైరి. సత్య వంతుని మరణదృశ్యమును సిద్ధ పఱచు చున్నారు. కనుక కొంచెమాలస్య మైనది.

టీచరు:- మా టాడకుఁడు! తెర లేచు చున్నది.

(తెర లేచును.)

సావిత్రి:- (స్టేజిలో) ముఖారి రాగము- త్రిశ్ర గతి.

ప॥ కట్టా దిక్కెవ్వరూ నా కీ_నడి కానను! (కట్టా)

అ॥ప॥ దేవ! దేవ!_ నీవె దిక్కు_

వేగ రావె!_ కాఠిన్యము వీడి (కట్టా)

చ॥1. సతతము భజియించెద సావిత్రి దేవి!

గతి నీ వని యనుచును నన్ను- గా పాడ కున్నా (కట్టా)

చ॥(2)కరుణ నీకు లేదా- కాపాడ గుణ మడితీ కాదా!

స్థితి నీ వం ప్రోగ్రాం - కొ కొన్ని కులు మున్న (కట్టు) •

(సభలో)

పెద్ది:— భద్రా! ఆ సావిత్రీ వేషము వేసినది మన లీల కాదూ! ఎంత ప్రారబ్ధము మూడినది! ఎంత చేటు వాటిల్లినది! ఎంత పాపము బ[illegible]తెనది!

టీచరు:- ఏమి [illegible] ఇంతగా మాటాడఁ దలఁచిన వా రవతలకు దయచేయుఁడు!

(స్టేజిలో)

కల్యాణి రాగము. ఏక తాళము.

సావిత్రి:- " వెడలు చున్నాఁడే ! నా పతి ప్రాణములఁ గొని
నా కల్యాణపు బొట్టుఁ దుడిచి । కౌతిన్నముఁ బూని,
నా కాంతుని గొని యమ—నాథుఁ డక్కి నిర్దయుఁడై! వెడలు

(సభలో నుండి)

పెద్ది:- (రోమాంకితుఁడై విజృంభణముగా బొబ్బ లిడుచు రంగపు గద్దెపై నుటికి లీలావతి యొక్క విటీయుఁ బోసిన శిరోజములను జేఁ బట్టి బడ బడ గుద్దుచు)

పాఠశాల చదువు నాకొంప ముంచినది. జన్మ గొప్పదైనను నవహాసము నిన్నింతఁ జేసినది. దిక్కు మాలిన రండా! పలువుర మధ్యను నిజ గృహ బాహ్య మందును బాలికలను జదువ నీయ రాదు; అనగా 'పాఠ శాలల చదువులా! బాలికలకు? అను సిద్ధాం తామోదకుఁడ నగు నా మాఁతునిచే ' నాటక మాడించ మనిన వా రెవరు? భడవా! పెండ్లికూడా

యైన దానవే! మగని సాక్షాత్సమతు మంచు మగఁడూ చచ్చి
నట్లేడుచుటా!

. ఆడవిల్లో నుండు ఋషి కన్యలతో నాడు కొనుటకు ముచ్చ
టిల్లిన మ్యాత్రమున నచిరకాలములో సీతకు వనవాసము సిద్ధ
మైన రీతి సీ పాడు పాఠశాలలో నాకాశ రామన్న మగల
చావుంకై బాలికల నేడ్పించుట చేతనే యీ దేశములో
నిండలు విధవలు వెలసిరి. వెలయుచున్నారు. సంఘ సంస్కర్త
లకు నూపిరి సలుప కున్నది. గీతావాద్య నృత్యాదిగాలు నిర్లజ్జ
యాహ్యమైన వేశ్యలకేగాని లజ్జావ సతులకుఁదగునే! పతితా
లికా పాఠశాలోపాధ్యాయులార! మీ జానెడు పొట్టలు
నిండవా! ఇంత దేశారిష్టకమునకు నొడిఁగట్టుకొను టేల?
పంచ భూతము లహర్నిశలు విరామము లేకుండ కృషి సలిపి
గదా! పల్లపు సముద్రపు టుప్పు నీటిని మంచి నీరుగా మార్చి
యున్నత స్థానము నకుఁ గొంపోవగా, నా నీరక్కడ నిల్వ
నిచ్ఛగింపక నధోదకమై, దిగువకుఁ బోయి, సముద్రములోఁ
బడి, కలుష మగుటను వేగిర పడి నట్లు భారతీయులు తమ
ఋషుల మూలకమునఁ బొందిన యుచ్ఛను నశింపఁ జేసి కొను
చుండ, వారిని వేఁగిర పెట్టుచున్న సైతాను లీ బాలికా పాఠ
శాలోపాధ్యాయులె! ఈ పాపపుఁ బనవి సలంకరించుట కన్న
కోలిఁ గట్టుకొని 'భవతీ భిక్షాం దేహీ' యను నుపదేశము
నకు న్యాయముఁ జేయ రాదా! ఛీ! భడవా! యీ వేషమును
నీవేల ధరించితివి? నాతోఁ జెప్పకుండా!("ఊ! ఊ" అని
(గుద్దును.)

ఇదియును గాక మీ పాఠశాల కే పెద్దమనుష్యుఁ డేతెంచి
నను గ్రామములో నొక్కఁడఁ సభ కెవ్వఁ డగ్రాసనాధిపతిగ నున్నను
మాయమ్మాయిని నలంకరించుకొని రమ్మని యామెచే మంగళ
హారతి పాటలు స్వాగత పద్యములు చదివించి వాని మెడలోఁ
బూల దండ వేయించెదరఁట. పెండ్లిండ్లలో సయితము పూజారి
దెచ్చిన పూదండలను వధువుమెడలో వరునిచే మాత్రము
వేయించునే కాని పురోహితుఁడు కూడ వేయనొల్లఁడే! వరుని
మెడ హార మిడు నామె యతని భార్యయగునని ఎన్ని
స్వయంవర వివాహములు గనబడుచున్నవి. వివాహితలైన
బాలికలచే నిట్టి యభాగ్యపు పనులను నిత్య మెన్నియో
చేయించి యాయా పెద్దమనుష్యుల ప్రాపొంది జీవింపఁ దలంచు
నీచోపాధ్యాయుల కడనా నీవు విద్యనభ్యసించునది! నడు, నడు.
(అని గుంజును.) వరుల మెడలలో పూదండలు వేసినట్టి నాటకమ్ము
లాడునట్టి బాలికలు పిదప కలహకంఠులు అన్యగృహ ప్రవేశినులు
పరానుకూలు రగాసికులు పతిహీనభాషిణులు స్వయమర్థదారి
ణులు మున్నగు వారై భర్త నపచరింపని వా గనుదురు. ఛీ!
ఛడవ! నడు! నడు. (అని గ్రుంజును.)

సభ్యుఁడు:— ఆ హారోన్మనిష్టు తెంగుష్టలను పీకి సావిత్రి
మీఁది కట్లు విసరుచున్నాఁ డెందులకు?

ఇం కొకఁడు:— భుజంగ పవ జానీతే భుజంగ చరణం సఖే
యను నట్లాఁడంగుల మర్మము లాడఁగులకుఁ దెలియును. స్త్రీః

ములకుఁ దెలియును. పురుషులయ్యు నీబాలికా పాఠశాలోపా ధ్యాయులు స్త్రీసములు. కాకున్న వారి తత్త్వరహస్యము దెలిసి చదువుఁ జెప్ప గలరా? ఎందులకు వీరు ముందునో నాకిప్పు తెలియఁ గలదు?

మఱియొకరు:— ఈమువచ్చిన బాలికలను నిజగృహ బాహ్యమునకుఁ బోనిచ్చిన నిట్టి యవమానములు గలుగక మానవు. ఇట్టిపని నోటీసు ప్రార్థనీయముగా జరుగవు. కాన ఎవరిదవ యేను వచ్చునటికి మహమ్మదీయులు చూడుము పిల్లలను తమ సోదరుల ... జూచి ... పాఠశాలకుఁ బంపుట భారతీయులు మానినగాని యిట్టి యవమానములు తొలఁగవు వంసివారే!

ఇం కొకఁడు:— రామా రామా! నీ నేకే తొందర పడుచున్నావు. ఇటికిఁ బోయి గుర్తు!

మఱియొకఁడు:- స్కూలులోఁ జదువు గొనిన పిల్లనే కాని పెండ్లి యాడనని యిప్పుడు చదువుబాలు రనుటచేఁ బాఠశాలలో బాలిక లెక్కు వగుచున్నారు. కాని భారతీయుల యుత్సాహమునకు వివా బాలికా పాఠశాలలే యని దృఢముగా గుర్తించి తత్పాఠశాలా భవనముల కెనాములతోఁ బ్లగించి పలుశాఖయుల మధ్య నానా నిజ గృహ బాహ్య మందు కాని తమ కూఁతులకుఁ జదువు గఱపించుట మాని, జననీ జనకులు తమ కుల గౌరవములను గాపాడు కొందురు గాక!

టీచరు:— సభ్యులార! దయ సేయుఁడు. పాఠ బోధన నాటకములు స్టేజి నాటకములని నాటకములు ద్వివిధములు. మొదటి

రకము విద్యార్థులకు బాధలు హాస్యాస్పదములగాఁ జేయుటకు సాధనములు. కనుక యుద్యమము లేయున వచ్చును. రెండవవి ఫలము లను తెలుపుచు పోషకులకు సంతోష మిదును. మొదటి రకముతో నాగరక యిప్పటి తలి దండ్రులు సంతసించు వెకిలితత్వముఁగల వారిగా నెంచి, స్త్రీ నాటకములను ప్రవేశ పెట్టుటలో మేము చేసిన యపరాధమును శ్రీ పెద్దిభట్లు గారు దిద్దినందులకు వారికి కృతజ్ఞుఁడను. తమ కూఁతుళ్ళను సీమకన్యలవలె సాకెడు తలిదండ్రులు లాంగ్లవిద్య నభ్యసించెడు నవనాగరికు లల్లుండ్రు గారేమోయనియో, యగుచుఁ జత్తురేమోయనియో, లేక యేలకపోదురేమోయనియో, యప్రయోజకు లగుదురేమో యనియో, మున్నగు చిల్లిగంపెడు సంకోచములను లోలోనఁ గల్గి, యుపాధ్యాయినులో, మంత్రసానులో, రోగిసానులో (నర్సులు) గాని జీవింపఁ గలరను నాశయములతోఁ దమ బాలికలను బడులకుఁ బంపుచుండగా, మఱల నోళ్ళు రావేమో యను కొని బోర్డు పరిపాలకులు బాలికా పాఠశాలలను స్థాపించి కొత్తారు కాలు జాయింతో బిల్డింగులు గట్టించగాఁ, బొట్టు కూటికై మా బోంట్లుపాధ్యాయులము సిద్ధ మగుచుంటిమి. బడుల యందు విశ్వాసము లేని వాఁడను. నాకూఁతుళ్ల నొకప్పుడూ బడులకుఁ బంపను. నా మనస్సాక్షికి వ్యతిరేకముగా సంచరించు చున్నందులకు యముఁడు నాకుఁ గ్రొత్త నరకమును సృష్టింపక మానఁడు. ఇదిగో! నా పాఠోద్యోగము నుండి విరమించు చున్నాను. పెద్దిభట్లు గారు జ్ఞాపకము

జేసిన భవతి భిక్షాందేహి యను నుపదేశమునకు న్యాయముం
జేసెద! వందే మాతరం! (నిష్క్రమణము)

అంకము 3. రంగము 3. దానుగారి యిల్లు.

ప్రవేశము: లీలావతి—భద్రుడు.

భద్రు:— (మామగారి మరణమునకు లీలను బరామర్శిం చుటకు వచ్చి) మనుగుడుపునకు వెళ్లి తిరిగి రాకుంటను దాను గారచటనే యతికిపోయిరను విచారము చేతను మీ పునస్సంధాన కార్య సందర్భములో నీ వలన గలిగిన దుడుకు చేతను కడుపు పగిలి యారంభించిన విరేచనము లెక్కువై వాతము గ్రమ్మి మామ గారు స్వర్గస్థులయి యుండనోపు!

లీలా:— చచ్చి మామ గారు, బ్రతికి యత్తగారు కట్టువైరి.

భద్రు:— అదేమిటి?

లీలా:— అట్లా రుద్ర భూమికిం మామగారు గొంపోంబడిరి. ఇట్లా భర్త వ్రాసిన విల్లుం జేంబట్టి యత్తగారు చెల్లెలిల్లు జేరెను.

భద్రు:— "కోడలు వన్నెల విసెన; పాఠశాలలో నాటి దీరినది. ఉపచరించుటకువెనక సోపు బిస్కట్లకు ముందు సిద్ధ మగు నీవు పక్కపిల్ల. కాకున్న అర్ధమతస్థులకు లీలావతీ నామ మేమిటి? సుగుణాభి ధామం ద[illegible]య్య మాయబ్బాయి యామె వలలోం దగులకుండ మాకుం దక్కవలయుగదా! గొంతుకులో నీళ్లు పోయునది యగునా? పోయునదిపో! పోయుట కర్హమైన యాచార వ్యవహారములు గలది యగునా?' అని నీ వివాహము

తథాస్తియైనప్పటి నుండియు నీ యత్తగారు పలుకుచుండెడిది. ఆయభిప్రాయము సత్య మనిపించితివి గాఁబోలు!

లీలా:– జగన్మోహిని వెంట శివుఁడు మేనక వెంట విశ్వామిత్రుఁడు రాజశేఖరి వెంట నా ఋషీశ్వరుఁడు దగులు కొనినట్లు నా వెంట నాయన దగిలి యుండిరి. భర్తకు నానందముఁ గలుఁగఁ జేయుటయుఁ దప్పే?

భద్రి:– అత్త మామలకుఁ గూడ యానందముఁ గలుగఁ జేసినచో! ఇంతకూ మూలము స్వయం ప్రజ్ఞా దురంధరవైన నీకుఁ జిన్నప్పటినుండియుఁ బాఠశాలానుభవ మొుంటఁబట్టుటయె. నిన్నెకప్పుడైనా పాఠశాలకుఁ బంపక, యార్షమతాచారములో శిక్షితురాలుఁగఁ జేసితిమో, యందును నుత్తీర్ణవై సీత, దమయంతి మున్నగు వారి వలెనె పుణ్యశ్లోకురాలవై యుందువు. నీ కొంటరి కాఁపురవు టిచ్ఛఁ గలిగించినదియుఁ బాఠశాలా విద్యయె!

స్నానుష్ఠాన సమయమున మునీశ్వరులు సహిత మపండితులైనట్లు నిన్నుఁ జూచి దాసుగారు స్వయంవ్యక్తి లేనివారైరి. ఆమె యెవరు?

లీల:– నే నిడకుఁ వచ్చిన్నది మొదలు మా యిరువురకుఁ గలిసినది.

భద్రు:– ‘ ఊహాలు గలిసిన గాని స్నేహము గలియదు ఒకే జాతి పక్షులొకే యెడఁ జేరు నందురు. మనమునన్నది

ముఖ్యముగఁ గనఁబడును. ఆమెయందు శూర్పణఖ యొక్క ముఖవర్చస్సు గోచర మగు చున్నది.

లీలా:— భద్రా! నీవు విశ్వాస పాత్రుఁడవు. నాన్న గారు నిన్ను నాకు వరుణముగా నిచ్చెద ననుచుండెదు వారు. ఇక్కడనే యుండుము. నా కిహ సౌఖ్యము నీకూరును. స్త్రీ చిత్తంబు నవ దాంపత్యము కొఱకుఁ దత్తరిల్లు చుండుఁ గాదే!

భద్రు:— తాము వరించిన స్త్రీలను వివాహ మాడుదురు కొందఱు. వీరికి విడాకుల చట్టమవసరము. చెప్పులబేరకాంద్ర తంతు. ఆర్య మాత మున్ననో! జననీ జనకులు దెచ్చిన సంబంధముల నొప్పుకొని వివాహ మాడి ఆ దనుగుణ్యముగా నాజన్మాంతము సంచరించుట వధూ వరుల ముఖ్య కర్తవ్య మని బోధించును. సతు లతుల చపల మతులు. గృహ బాహ్యమున కేగ వీలు కాని వారు.

లీలా:— నేను వీధిని బడ కుండఁ దోడ్పడు మనియె నిన్నుఁ గోరునది.

భద్రు:— మౌనము సర్వార్థ సాధకము. మౌన పాత్రాభ్య మెలఁగిన కృష్ణ దేవ రాయలు నీ వెవర వని యడుగుటకు మాట వృథ పుచ్చుటకు నొల్లక చేతిలోఁ బుస్తకము లేక బ్రాహ్మణులు, సుత్తి లేక కంసాలులు, కత్తి లేక కాఁపులు ఎక్కడ దండియో గజము బద్దయో నోలయో తప్పెయో లేక కోమట్లు మున్నగు వారు వీధులఁ గనఁబడ రా దని యాజ్ఞా

పించెను. రసికు రాండ్రు సెంట్లతో నిండిన జేబు రుమాళ్లు, తముల పాకులకు నీనెలు దీయుచు నడి వీధి నడకలు, పూలు ముడి దిగువను గాలి కెగురు కొసలు గల జారు జడలు, వార జూపులు, మున్నగు చిహ్నాలు గల్గి యుందురు. తలవాకిట ద్వార వేశ్యల కడ నిలబడి, యిటు నటుం జూచు చుందురు. వీరలు చతుర్జిహ్వాలు

లీలా:- అట్లు వర్తించుటకు సావకాశము లేదు దాసను.

భద్రు:- క॥ ఒక్కతె పురికి వరుటకు
జక్కగ నలంకరించెం బిల్ల । నవ్వులు చిలుకన్,
మిక్కుటపు దీమ నుండెదె,
లెక్క యనుచు విడక దాల్పు । లీలా! నిజమే?

తే॥ గీ॥ రాజు నాచిన కండ్లకు । రమణి నిచ్చె
యగ్ని సాక్షిగం బరిణయ । మైన నాతి యట?
వేశ భామలగోం గాదు । వేశ్యలం గనం
బైచి కొనాగ దాసునై । ప్రమునే సుంకె?

లీల:- విజయము గ్రహించితివి. గర్వాంతరగము?

భద్రు:- అ॥ ఆ॥ భోగ్య వస్తు వౌట । భోగింప కొలుసునై
పాప మతులు నెపుడు । దాంపు నుండు,
వనిత వీథాలందు । గనంబడం గూడదు;
ఇంటి కృత్య మెంక లై , యింతికి నిక

నే నొక మాటింటి కేగి వచ్చెదను. (భద్రుండు నిష్క్రమణము)

ప్రవేశము- చెలికత్తె.

చెలికత్తె:- ఇంత దనుక నీతో మాటాడిన వారెవరు?

లీలా:- మా నమ్మకపు సేవకుఁడు. తిరిగి వచ్చెను. ఇక్కడే యుండును,

చెలికత్తె:- లీలా! పుట్టిన యింట నీ కీవలిచెంబు నావలఁ బెట్టక యొకనాఁడైనను నిప్పు రాజిలఁ జేయక యెంత సుకుమారముగఁ బెరిఁగిన దాన వటివో యంతగా నొంటరి కాఁపురం బొంది కష్ట పడు చుంటివి.

లీలా:- పాఠ శాలలో నాటకములను బ్రదర్శించు నెడ, నా కిష్యఁ బడిన పాత్ర పాఠ భాగములను నభినయములతో వల్లె వేసికొని నప్పుడుఁ, బ్రదర్శన సమయమునఁ జూపరుల మెప్పుఁ బొందుటకునై యోర చూపులు తాళవు టవఁగులు ఒకరితో మాటాడుచు మఱి యొకరికేసి చూచుటలు మొదలగు నభినయ విశేషములను కొంటిమాయి నభ్యసించెడు దానను. పాఠ శాలలో స్త్రీ పురుష విద్యార్థుల కడ బుజావ్రఁ జూచు కొను దానను.

బైటకుఁ బోవు నప్పుడెల్లను నెత్తి వ్రాలు ముడి, వదులుజడ, పెడపాపిడి, సిల్కు బూట్సు, రంగు రంగుల గుడ్డ గొడుగు, దేహాస్ఫుటమును దాఁచీదాఁచని పలుచని జాకెట్లు, స్టాకింగ్సు, మోకాటి పావడలు మున్నగు వానిని దాల్చి బైటకుఁ బోవు దానను. నన్నెందరో యెగ దిగ చూచు చుండెడి వారు. వీధుల్లలోను పాఠ శాలలలోను యువకుల తోను టీచర్ల తోను చిఱు నవ్వునవ్వుచు నేనాఁడు చుండెడి ప్రస్తావ వాక్యములను నన్ను బాలిక లనుకరించెడు వారు.

చెలికత్తె:— ఈ లీలలను నీవనుదినము పాఠశాలలకుం బోవుచుండిన కాలములోం బఠించితి వభ్యసించితివి, పోషించితివి. 'లీలావతి' నామము నన్వర్థాభిధాయకముం జేసితివి. కావున, నీయందు సాటి లేని యంద చందము లింపు సొంపులు వన్నెచిన్నెలు స్వభావ సౌభాగ్య క్రియలు పరిస్థాన సదృశ రసోక్తులు మొదలగు నవి బాగుగ [illegible]. నీవు మఱవ వలయు [illegible] నీవిమాడ [illegible]. అర [illegible] ననుబంధము [illegible] యున్నను [illegible] సహాయమున [illegible]

లీలా:— [illegible]

[illegible]

పాఠశాలలకుం బోయెడు బాలిక లందఱు [illegible] కారు. కాక పోవుటకు స్వయం ప్రజ్ఞా విహీను లగుటయే కారణము. దున్నపోతు మీంద వర్షము, అడవిని గాచిన వెన్నెల, చెవిటివాని ముందఱ శంఖధ్వని, [illegible] పాఠశాలా విద్య. "[illegible] లభతే [illegible]" అను మూర్ఖ [illegible] ముమూర్ఖులకు స్వయం ప్రజ్ఞా విహీనులు.

చెలికత్తె:— కామ శాస్త్రి గారి మాట యేమిటో? ఉపేక్షించి నట్లున్నది.

ఆ|వె| కామ శాస్త్రి, చూడ! । కందర్ప మూర్తియె
సర్వ విధము, లహహ! । సౌఖ్య మిడును;
ఎంద కైనఁ గాని । యీడుగా నేరరు
కామ లీల లందు । ఘనుఁడు సువ్వె!

లీలా:— అదే యాలోచించు చుంటిని. లోక సంగ్రహమున కుపకర యాత్మ గౌరవముఁ బోషించి, యభిలాష దీర్చుకొను ట నా చూపు.

చెలికత్తె:— ఎన్నో నాటక ప్రదర్శనము లందు నాకే తిరితివి. ఈసమస్యను విప్ప గల యుపాయ మెఱుఁగవా?

లీలా:— ఒక సంస్కృత నాటకములో నాయికయామె తన విటునికి నొకగూఢ వార్తను నొక బరిణి ద్వారా పంపినట్లుఁ జదివితి. నేనట్లుఁ జేసి రేపు రాత్రికి వానిని రప్పించెద. చూడు నా శక్తి!

(నిష్క్రమణము.)

అంకము III- రంగము 2, కామ శాస్త్రి గారి భవతి.

ప్రవేశము:— కామ శాస్త్రి గారు.

కామ:— కదా వివిక్త మొసవోటు బసంతి గోష్ఠి చిత్తచలన మాఁడఁ జేయును. ఇస్త్రీవస్థితిలోనె బ్రహ్మ తఁ గూఁతుఁ బట్టియుండ వలయు. కామ శక్తి గొర్వఁ గల వారున్న! శాస్త్రము లేటికి కామ భాగమున్?

కాని నాఁడు శివుఁ డశరీరము దిగులు నట్లు చేయఁగ నేఁడదియు దిగులు నట్లు దీక్షిత ప్రణీతం బైన 'మన్మథ శరాభ్యా

శతకము మన్మథుని గర్వ మణఁచెను. ఈ శతకము మన్మథు
నిపై దాడి వెడల కుండ భర్తలను నిరుత్సాహ పఱుచు నదిగా
కాని చేత పెయ్యవలె మాత్ర ముపయోగింపు మనుము.

మరుఁడా! నీవు పాపివో! నీ యుత్పత్తి ఫలము నెఱుఁగ లేని
ని ర్జితేంద్రియులు పాపులో! జితేంద్రియత్వ మిహ పర సుఖ
దాయకమై యుండ నజితేంద్రియుల సంఖ్య పెరుఁగుటకు నీవె
కారకుఁడవు. నీ యెడ కార్పణ్య దోషోపహత
స్వభావులగు గష్ట జీవులతో నీవు డీకొను కతమున నీవును
గష్టుఁడవు గా కుందువె! ఎట్టి వాఁడ వైనఁ గమ్ము! సృష్టికి
సహాయ భూతుఁడ వైన నగుదువు గాక! నీకు వసతి నిడిన స్త్రీ
జాతియు నీకు నోర్ధ్ర మంగళు లైన పురుష జాతియు నుభయులు
లేఁ బవలు తహతహ లాడు మనంబులు గల వారై నిద్రాహా
రోపేక్షకులై దైవధ్యాన, వైదిక యజ్ఞ యాగాది కర్మాచరణ
నిరవకాశులై వృద్ధ జననీ జనక పోషణాది సత్క్రియాదర
ణాభావులై, భవిష్య త్సంతతి పోషణార్థమై లుబ్ధ పూర్వీకులు
కాముఁ దినక యొకరికిఁ బెట్టక యార్జించిన యాస్తి ధ్వంసకులై
నిన్ను గాలోచితంబుగ వాడ నందున నిస్సంతులై మానవు
లెంత పిక పిక లాడు చుండిరి!

ప్రపంచకమునకు నింత యల్లరి......

(ప్రవేశము—లీలావతి యొక్క దాసి)

కామ:— మా యింటఁ బని సేయుట మాని యెన్నాళ్లకుఁ
గనఁ బడితివి!

దాసీ:— శంభు దాసు గారి భార్య లీలావతీ గా రీబరణిని మీకు స్వయముగ నందిమ్మని పంపినది. (అందు కొనును)

కామః:— (పరిశీలించి) రాఁబోవునది ముందు సూచించును. ఈ బరణి శృంగార కేళీ విహారాహ్వానమును దెలుపు చున్నది. లీలావతీ నామ మన్వర్థము. ఇందు వికసించియు వికసించని సహస్రపత్ర కమలము గలదు. మూఁత పైన సర్పము, శివుఁడు, హనుమంతుఁడు, సంపెంగ పుష్పము వీని చిత్తరువులు గలవు. ఇంత గూఢ సందేశము నేసామాన్య స్త్రీ పంపఁ గలదు?

(1) పద్మపు మొగ్గలో సరోజ సౌన్దవముఁ బోల్చుట కవి సాంప్రదాయము. కనుక యది యిందు గలదు. (2) వాయు స్పర్శ వలన మొగ్గలు విడుచును. సర్పము వాయు భక్షణముఁ జేయును. కనుక కుచ మను మొగ్గవిడువ లేదని సర్ప విగ్రహము జూపు చున్నది. (3) మన్మథుఁడు యౌవన నాశకుఁడు. శివుఁడు మన్మథ దహకుఁడు. కనుక కుచ పద్మ యౌవనము మన్మథునిచే నపహరింపఁ బడ లేదని శివుని చిత్తరువు జూపు చున్నది. (4) పద్మ మిత్రుఁడు సూర్యుఁడు. రవి దర్శనమున పద్మము వికసించును. హనుమంతుఁ డొకప్పుడు రవి బింబమును మ్రింగఁ బోయెను. కావ హనుమంతుని జూచి రవి భయపడును. కనుక రవి స్పర్శ దగుల సీకుండ హనుమ ద్విగ్రహము గాపాడు చున్నది. (5) పద్మ మకరందమును దొంగిలించునవి తుమ్మెదలు. తుమ్మెదలకు సంపెంగ వాసన గిట్టదు. కనుక లోనున్న మొగ్గ యొక్క మకరందము ననుభవించిన వారు లేరని సంపెంగ జూపు చున్నది.

సారాంశ మేమన 'నవరి చేత ననుభవింపఁ బడని ప్రథమ యౌవన జంతు రాల నగు నవ కోమల గాత్రిను. వివా యోగమన మునకు నిరీక్షించు చున్న దాన' నని తేలు చున్నది. స్త్రీభిలాష నీడేర్చని పురుషుడు పురుషుఁడే!

కాని చీటికి వ్రాలు ప్రాణము. దాసీ దాని మాట విని వ్రాలు లేని చీటిఁ బట్టి ఆ గృహిణి కడ కేగ నామె యీకొనిన మంచిదె! ఈకొన కున్నను, ఈ కొనియు రహస్య భేద మగు నవుడును, న న్నాధార పఱచుకొని తన పతిత్వము వెల్లడించు నేమో! ఇట్లు మోసపోయి యొడలుపట్ట నన్ని దెబ్బలు దిని పరిహాసాస్పదులైన వారి చరిత్రములెన్నో యున్నవి. ఏది యెట్లయినను మనసు నిలుచుట లేదు. పోయి జాగరూకతతో మసలెదను. ఓసీ! నగే యనుము. (నిష్క్రమణము)

అంకము 8. రంగము 3.

దాసు గృహము, తెల్లవారు జాము.

ప్రవేశము. లీల, దాసు.

(లీల మంచము పై పరుండును. దాసు దుప్పటిని గప్పు కొని యొడిలోఁ గూర్చుండును. మాటిమాటికి లీలఁ దనయొడిలోఁ దన చెలికత్తె గూర్చున్న దను కొనును లీల.)

లీలా;– కం॥ చెలి! రాత్రి గడె! రతి సుఖ
మలవడి తృప్తాస్త్రైరి। నంగన యగుచున్
ఇలలోఁ బుట్టుటకు ఫలము,
కలదొకటి కలలను గాంచి। ఘన సరసునితోఁ గా.

* కం॥ మండల పతి-సతి యతియా
పండిత శంకరుని గూడి । పరసిన సుఖముల్
మెండుగఁ గోరిరి రాత్రిని
పండిత వరు కామశాస్త్రి । వలనను నేమున్గ

తే॥ గీ॥ కళల స్థానంబు తెలియఁగ ను । గంధి మగఁడు
ఇట్టి వాని పొందు గలుఁగ । నింపు గలుగు;
సులువు తెలియఁగ నాడిన । బలిసి యుండి
యశ్వ రీతిని స్వారీ । సలుపఁ గలరె?

తే॥ గీ॥ కళల స్థానంబు తెలిసిన । ఘనుఁడు కతన,
శాస్త్రి తొల్తోలు తన చెప్ప । శాంతి నాకు;
'ఊఁకొ' కొట్టుచు వినుచును । నూఁకొందు;
నీదు మన పెక్కు-తనుఁ బోయి ! నీచిన చెలి!

(అని వీపుమీఁద గ్రుద్దును. దాసగుట గుర్తించును. అంతట)

కం॥ చూచితిరా కల తీరువ?
చూచితిరా సద్రీతి! । చోద్యము సుండీ!
సూచించితిఁ గల సంతయు!
చూచితిరి స్వయముగ లేక । పురికిఁ-ర తమలోన?

దాసు:— ఇది కలయో సత్యమో నమ్ముటా, నమ్మక పోవుటా? ఇట్టి సందియము గిది వఱకెన్నో గలిఁగెను. అప్పు డప్పుడు.

---

* (శంకరులు రాజ కళేబరమునఁ బరకాయ ప్రవేశ మొంది పతివై కళాస్థానములు నేర్చిన సందర్భము)

ఆ॥ వె॥ గాథ నిద్ర లేచి । కాంతా! యనుచుఁ బిల్వఁ
బలుక కుందు వీవు; । పట్టి చూచి
మంచుఁ బలు పలు మది । నను కొనియు, నిదుర
తోడ నాగుచుందుఁ । గూడ రాక॥

అయినను శ్లో॥ "ఔదంబ రాణి పుష్పాణి శ్వేత వర్ణంచ వాయసమ్ మత్స్య పాదం జలే పశ్యే న్నదారీ హృదయ స్థితిమ్ "

అనగా ఆ॥ వె॥ మేడి చెట్టు పువ్వుఁ । జూడ శక్యంబౌను
తెలుపు వన్నె కాకిఁ । గలుగ నగును
నీటఁ జేప కాళ్లు । నిర్ణయింపఁ దరమౌఁ
గాని వనిత మనసుఁ । గాన దరమె?

అని యుండుటం జేసి పట్టు కొన యత్నించుటయు వృథా ప్రయాసయే! ఇదియును గాక నీవు చపల చిత్త రాల వని జను లను కొనుట కర్ణా కర్ణిగ వినుచుంటిని.

ఒక నాఁడు వెన్నెల రాత్రిని మన పెరటిలోని మామిడి చెట్టెక్కి నన్నుఁ బండ్లు కోసి వేయ మంటివి. అట్లు జేయుచు

తే॥ గీ॥ కొమ్మ మాననుఁ జూచితిఁ । గొమ్మ క్రింద,
"ఏం లవంగి! పట్టు మేమిటి? । పండ్లు!" యంటి;
"నేనవు రాఁగల లెక్కుడి । కృపను! ఫలముఁ
జప్పరించు మంటి; సరసాలు । చాలు" మనవె!

అంతటితో నూరకుంటివా? నన్ను దిగు మని నీవు చెట్టెక్కి యీ ప్రశ్నను వేసి చెట్టుక్కు వాని కిట్లుఁ దోఁచు నని తోఁచించితివి.

లీలా:- మీ మానస వీధిని నన్ను గురించి యిన్ని తబ్బి బ్బులు పడి నన్ననుమానముగాఁ జూచుచుండ, మగఁడు

కొట్టిన మధూళరవు వాఁడు కూడ కొట్టు నను నట్లు లోకులు నన్ను లోకువఁ గట్ట కుందురే? నేను మీ కొంత వశవర్తి నినై మెలఁగిన నేమి నా గ్రహపా టట్లున్నది. మీ దయకుఁ నేఁ బాల్పడిన దాసిని.

దాసు:— అయ్యో! ఇది సందియములు గాని సిద్ధారణలు గావు. సందేహమును ముద్దాయి పక్షమున వీడ వలయును. సందేహం పడి నేరమును మోపు చేయ రాదని శిక్షా స్మృతి చాటు చున్నది. మన మొంటరిగా నాడుకొను చుండిన యీమాటా యీమాటల లోని మాటలివి.

చూడు! మా నాన్న గారి యస్థికలను వారాణసికిఁ గొనిపోయి గంగలోఁ గలుప వలసి యున్నది. ఇప్పుడే ప్రయాణము. నేను తిరిగి వచ్చు వఱకు జాగ్రత్తగా నుండుము. భద్రుఁడు నీకుఁ దోడగును. (దాసు, నిష్క్రమణము)

లీలా:— భద్రా! ఇటు త్వరగా రమ్ము.

(భద్రుఁడు ప్రవేశము)

దాసు గారు నా మీఁద కోపపడి, తండ్రి యస్థికల మిష మీఁద కాశి కేగు చున్నారు. వెన్వెంటనె వెళ్ళి, వారిని మఱల్చి కొని రమ్ము. (నిష్క్రమణము)

దృశ్యము: ఊరు బయట.

ప్రవేశము—దాసు, భద్రుఁడు.

భద్రు.— దాసు గారూ! ఎక్కడికి?

దాసు:— ఒగర్చు కొనుచు వచ్చి నావూ! మా నాన్న గారి యస్థికలను గాశికిఁ గొంపోవు చున్నాను.

భద్రు:—అంత యకస్మాత్తుగ పయన మైరి!

దాసు:—మీ యమ్మ గారికి బాధ్యత యొంటఁ బట్టలేదు. నా యుక్తి విలువను వ్యక్తత పఱుపఁ గోరి రేపో మాపో జరుగ వలసిన ప్రయాణమును పెట్టు నేఁడే కొంటిని. నే వచ్చు వఱకు సహసాత్త్వుఁడవై యామెను గని పెట్టుము.

భద్రు:—తమకుఁ దెలియని ధర్మములు లేవు. పత్నిపైఁ గోపమున తను లేగు చుండి రని లోకు లనుకొనెదరు. అమ్మ గారిని లోకులు గట్టెదరు. ఒక మనవి:—

కం॥ సిరి సంపద సుఖ తతికై
పర మాధారము మగనికి । భార్యయె సుమ్మీ!
నిరసనఁ బత్నిని వీడకుఁ
బురుషుని జెందంగఁ గలదె । పురుషార్థంబుల్?

దాసు:—ఇదియు నాలోచనీయమె!

భద్రు:—మఱియు—

మ॥ సతి వక్రిత్వముఁ దిన్నఁ జేయుటనగా । శక్యంబె యే భర్తకున్?
సతి దాంపత్యము లోకమందుఁ గలదే! । సుగ్రాహగా నర్హమే?
సతి భావంబులు లెక్కఁ జేయని పతుల్ । సన్యాసులే చెప్పుఁడీ!
మతి వైకల్యము లోక నింద గలుఁగన్ । మాన్యంబె యోచింపుఁడీ!

దాసు:—చిన్నప్పటి నుండియుఁ బండిత గోష్ఠిలో నుంటిని. సత్సంగమును శాస్త్ర వ్యాసంగము దేశ సంచార మీమూటిలో నేది లభ్య మైనను నొకఁడు పండితుఁ డగు నందురు.

భద్రు:—మఱియు:—

ఆ॥వె॥ తార చంద్రు కయ్యఁ । బాల్చ నిచ్చఁ గనదె?
పతియు గౌరవింప । సతియు నయ్యె;
అబలలు గద! ఋత్ను । లంచు నందఱు దల్ప
పరగు శర లీల । యబలె యనుచు!॥

దాసు:—ఎంత బాగుగ నా మనసును ద్రిప్పి వేయఁ గలిగితివి!

భద్రి:—హనుమంతుని యెదుట కుప్పి గంతు లను నట్లు మీ యెదుట నా నడువడులు. శ్రీమంతులు గారూ! తమ రింటికి దయ చేయుఁడు. మఱి యొకప్పుడు సతీ సమేతముగా బయలు దేరుదురు గాని! నేనింట నుండి వచ్చి చాల కాల మయ్యెను. పోయి వచ్చెదను. (భద్రుఁడు- నిష్క్రమణము.)

(ప్రవేశము: ఒక ముదుసలి ఇండ నాల శాస్త్రి గారు)

శాస్త్రి:—అయ్యా! ఈ మాధ్యాహ్నికము తమ యింట వీ లగునా?

దాసు:—చిత్తము. దయ సేయుఁడు.

దృశ్యము:— దాసు గృహము.

ప్రవేశము:— దాసు, శాస్త్రి, లీలా.

దాసు:— శాస్త్రి గారూ! ఈయరుఁగు మీఁద దయ చేయుఁడు (లోపలి కేగి లీలతో) ఓసీ! ఒక వృద్ధ శాస్త్రి, మహా పండితుఁడు, విప్రోత్తముఁడు, పూర్వ పుణ్య వశమున మన కతిథిగ లభించిరి. వారిఁ దోడ్తెచ్చితి.

లీలా:— భద్రుఁడు గనఁ బడెనా?

దాసు:— వాని రాక నీ వెఱుఁగుదు వన్న మాట! అతఁడు

రాకున్నను ఈ శాస్త్రి గారు తాకసిల్లక పోయినను నీపాటి కెక్కడుండునో!

లీలా:— అర్థమైనది. కానీ!

ఆ|వె|| గ్రామ మింత యుండఁ । గానంగ నైతిమే!
తడుము కొనుచు వచ్చి । దాఁప రించె;
చదువు వాని యందె । సంక్రమించు;మనము
పొంగ నేల యంత । రంగమందు?

దాసు:— గట్టిగ సఱవకుము. ఆయన వినిన లేచి పోవును. నవ నాగరికతాచారము దారీ తెన్ను లేని తప్పుల బొంతయైనను నీకు రుచి.

తే|గీ|| అతిథి వాఁకిట నుండగ । నతని వీడి
తినిన యన్నము గోమాంస । మనిరి ఋషులు;
అట్ల యాపోశనం బగుఁ । గల్లు సమము;
అతిథి నింద యర్హ మగునె । యశివ! నీకు?

నేను నా శాస్త్రి గారి వంటి వాఁడనె! ఎంద ఱేఁడు నాతిథ్య మనుదినము నే నపేక్షించెదను! వీనిని బొమ్మంటివా? క్రింద నుమియు వా రుండరు. నా మానముఁ గాపాడుము. (వీధిలోని కేగి) చెలువుఁ జూపెద రండు. అనుష్ఠానముఁ దీర్చి కొనుఁడు. మీ మాట కట్టు లోపల నుంచెదను.

(శాస్త్రి గారు, దాసు— నిష్క్రమణము)

(లీల రుబ్బు ఱోటికిఁ బసుపు రాచి కుంకుమ బొట్లు పెట్టు చుండును.)

(ప్రవేశము: ఉతికిన మడుగు ధోవతుల పిడచలు తలపై నడ్డ నడ్డముగ నుంచుకొని శాస్త్రి గారు.)

శాస్త్రి:- (దొడ్డి లోనికి నేగి) అమ్మా! ఈ దండెముల మీఁద బట్టల నాఱవేసి కొందునా? (ఆఱవేయుచు) అదేమిటి? అరుబ్బురోటిని బొత్రిముసు బహుపు కుంకములతో నలంకరించుచున్నావు! బిక్కు బిక్కు మని చూచెదవేమి యమ్మా!

లీలా:- (గద్గదముగ) చెప్పితినా మావారికి, చెప్పకుంటినా మీకు నపకారముఁ జేయు దాన నౌదును.

శాస్త్రి:- ఎవరికిఁ దెలుపను. నీ మాటను బైటఁ బెట్టను. చెప్పుము. తల్లీ!

లీలా:- ఆ॥వె॥ శాస్త్రి గారు! వినుడు । శాస్త్రిలు జదివిన
గొప్ప వారు మీరు! । చెప్పు చుంటి;

శాస్త్రి:- తల్లీ! అమ్మా! చెప్పు!

లీలా:- దేవికి ఒక నిడును । నా విభుం డిప్పుడు,
మిమ్ము నిందు రబ్బ । పెదల కుండ॥

కాన మిమ్ముఁ బట్టుటకుఁ గట్టుటకుఁ బాలేంద్రుఁడు పగ్గముల కొఱకై పొలమున కేగిరి. ఈపాటికి వీధి దారిని వచ్చుచుందురు.

శాస్త్రి:- ఆ॥వె॥ అమ్మ! తల్లి! తెఱవు । మమ్మ! దొడ్డి తలుపు;
దాసు కంటఁ బడక । దాఁటి పోదు;
బ్రతికిన యెడఁ దిందుఁ । బలుసాకు నైనను;
ఎండ కొండ లనక । సాగితి పోదు॥

(దొడ్డి దారిని శాస్త్రి- నిష్క్రమణము.)
ప్రవేశము—దాసు.

[లీల రుబ్బు రోటిని కడిగి వేయును.]

దాసు:— శాస్త్రి గారు స్నానముఁ జేసి రాలేదూ?

లీ:— దొడ్డ శాస్త్రి గారు లెండి! ఎట్లా దొరికిరో కాని! నేను పచ్చడి రుబ్బు చుండఁ గుండ నాలాడించు కొనుచు వచ్చి తాను రుబ్బుటకై పొత్రి మిమ్మనిరి. మీరసలే యను మాన పడుచుండిరి. కనుక సనేమి యంటిని. మీయింట నన్ను తమస్వంటే బ్రాహ్మణుఁడను గా ననుచు నీదొడ్డి దారిని త్వ్వన నేగిరి. ధోవతులను కూడ యిక్కడనే వీడిరి. ఎంత బ్రతిమాలితి ననుకొన్నారు!

దాసు:— మన బోంట్లన్న మిదుట యొకరికి నాఁకలి దీర్చు టకుఁ గాదు మన గృహశాంతి కొఱకె! ఆఁకలిఁ దీర్చు వారు సత్రములు వేయుదురు. గృహ శాంతి యిట్టి వారికిఁ బెట్టుట మూలగున మాత్రమె యగును. కాని కుంటి గ్రుడ్డులకు సంత ర్పణలు చేయుట వలన కాదు లెక్కువ ఖర్చులో నెక్కువ పరు వును బొందఁ గోరెడు దాంభికలట్లు చేయుదురు. దూర్వాసుఁ డతిథిగా నేగి యున్నదాత నెన్ని బాధలు పెట్టెడు వాఁడు!అతిథి సత్కా రానర్హుఁ డగు మఁగలి కొఱకుఁ గాదె శ్రీకృష్ణ భగ వానులు దుర్యోధనునికి నోడలు పట్టెను! కబీరున కన్ని యాప దలు మంచు వలె వీడి పోయెను!

"అభ్యాగత స్స్వయం విష్ణుః" అందురు. ఆయన శాపో త్రము నిడిన నిల్వక పోవునా? నే దానిం గొంపోయి వాని కిచ్చి శాంతింపఁ జేసి లో డెచ్చెదను.

లీలా:—అతిథి వాఁకిట నుండగ!నతని వీడి······అనితమరు

స్తెల విచ్చిరి. ఇప్పుడు వాకిట నెవరును లేరే! మీరు భోజనముఁ జేయ రాదూ!

దాసు:- మంచి సారాంశమును దీసితివి!

(దాసు పాత్రములో నేగి దారిలో శాస్త్రిఁ గలిసి కొనును.)

దాసు:- ఆహా! ఆగు పండితుండ! యందుకో పాత్రము!

శాస్త్రి:- పనికి రాను దాస! బలికి నేను;

దాసు:- కోపు పడకు మయ్యా! గుండ్రాయిఁ దెచ్చితి!

శాస్త్రి:- దాస! రాకు! రాకు! తగ్గి పొమ్ము!

దాసు:- పాత్ర మిదిగో చూడు! పోకుము! ర మ్మిటు!

శాస్త్రి:- భోజనంబు వద్దు! బొట్టు వద్దు!

దాసు:- గుండు కొఱకు నింత గోలఁ జేసెద రేల?

శాస్త్రి:- పిల్లలు గల వాఁడ! విడువు మయ్యా!

(కొంత దూరము పరుగిడి దమ్ముఁ బట్టలేక చతికిలఁ బడి దాసు సమీపించుటఁ గాంచి.)

(తనలో) నాఁడు పరీక్షితునకు మరణ సమయము దెలిసినది నేఁడునాకు! 'యాంతే మతి స్సాగతిః' అందురు. కాన హరిభజన చేసి విముక్తుఁడ నయ్యెదను (గట్టిగా) హరే రామ హరే రామ రామ రామ హరే హరే!

(దాసు సమీపించును.)

దాసు:- శాంతింపుఁడు! మిమ్ముఁ బోషించు వాఁడనే కాని హింసించువాఁడనుగాను. మీభయకారణమునువిశదపఱుపుఁడు!

శాస్త్రి:- నేఁడు పెట్టని దినము. నాదారిని నన్నుఁ బోనిండు! మీ రాపాత్రముఁ దే గతం బేమి?

దాసు:— తమరు రుచ్చెదవనగా నొప్పుకొన నందునయాత్మ పైనలిగిపోవు చున్నట్లు తెలిసి యాపాత్రమును మీ కందించి యలుక దీర్చి భోజనమునకుఁ గొంపోవ వచ్చితిని.

శాస్త్రి:— మీ భార్య యిందరి మహేంద్రజాలి! మీరే వికి నన్ను బలి నిడుటకు మీరు నంసిద్ధమైనట్లు నమ్మించినది. భయపడి పాటి పోయి వచ్చితి.

దాసు:— నిజముగా నామెను నమ్మితిరి. కానన్న భోవతులను వీడెదరా! ఆమెను గురించి యింత ప్రత్యక్ష ప్రమాణమెప్పుడు దొరకలేదు. తక్కిన ప్రమాణములపై నాధారపడి శాశిక్త్రయాగ మైన నే నిప్పు డేల యాగ నలయును?

(నిష్క్రమణము—)

అంకము 3 రంగము 4 (విప్ర యోగము)

దాసు గృహము—

ప్రవేశము—లీలావతి, భద్రుడు—

లీలా:— మీ యయ్య గారు పర దేశ గతులై సంవత్సరము పైగా నయ్యెను. వారిజాడ యామన్మాత్రము దెలియదుగదా!

(ఉ) మిత్రుని వాఁడు భర్తయని । మీఁగని యుండక గర్వ మొందుచున్
మిత్తిని వాని నెంతో, యిట । మెత్తుకొనంగ ఫలంబు గల్గునే?
చిత్తము భేద మందెఁ; జనెఁ । జెచ్చెర భర్త ననుంబిడంగ నాడుచున్,
అత్తఁడు జాణి నెంక; గతి । యాలికి భర్తకు కంటె నేదిరా!

భద్రు:— 'నా చూపాయు నంత ప్రదేశమునకు నే నిరంకుశ ప్రభువునే! యని యెత్తైన గోపుర శిఖరము మీఁద నిశి రాత్రి

త్రాలి యొక్క గుడ్ల గూబ యాసకొను చుండునట. నీ విపుడు నిరంతశ్రైక భక్తి పరిపాలకురాలవై యుండియుఁ గానకములోఁ బుడకి వంటి దాసు గారి జాడ నభిలషించెద వేల?

లీల:- అట్లనకుము.

సీ॥ స్త్ర్యంగములు గృహకృ । త్యములకు తనువు నరయ్య
పురుషాంగములు వీధి । కరయ! నవుష్ట
స్త్రీ పరుగిడ లేదు । స్థిర చిత్తయును గాదు
కాన గృహిణిగా నేర్చె । గాంచె నింట;
ఎప్పుడో నోళ్ళల । నింతులు గాంచెద,
రెప్పుడుఁ గాంచెద । రెపుడు మగలు;
ఇల్లు చిన్నది, వీధి । యొక్కఁడు పెద్దది
కాన స్త్రీ కంటె మ । గఁడధికుండు;
ఆ॥ సాలు నంత పట్టు । సాధారణంబుగ
పడఁతి బిడ్డ నొకటి । బడయు నౌరా!
పురుషుఁడో జనకుఁడు । పుత్రు లెందరి కైన
సాలు లోని సతులు । జాలి గలుగ॥

భద్రు:- స్త్రీలు తమకు భర్తలు నశు లగుదు రని వృత్రాసురుఁ డిచ్చిన వరమున గర్వులై భర్తపై మోకాలెత్తి చూచు చుందురు. ఒకని మనము భర్త లేకుండిన 'దేవుఁడో' యని యేడ్చెదరు.

లీలా:- సిరాశ్రయా న శోభంతే పండితా వనితా లతాః॥

భద్రు:- అననేమి తల్లీ!

లీలా:- క॥ అండ లతలకు నగంబులు మ
గండు వనితలకు; వదాన్య । ఘన భూజానుల్
పండితులకును; నిరాశ్రయ
పండిత వనితా లత తిలం । బడయవు శోభల్.

అని దాని భావము. ఇది సత్యము. స్త్రీల విషయములో మఱీ సత్యము. మఱియు 'దుష్ట స్త్రీ దుష్ట వాహనమ్, మర్దయే ద్గుణ వర్ధయే' అను సూక్తి మర్దించ లేక మాటకు ముందు భజ గోవిందాలు, భగవద్గీతలు చదువు చుండు సాధు పత్నుల దుష్ట భార్యలు పై యెక్కు వారగుట సామాన్యమే!

భర్త:- పురుష శక్తి నిప్పటికి బాగుగ నెఱింగినదానవైతివి!

లీలా:- నీ శ్లేషల కేమిలే! విను.

తే॥గీ॥ ఎంతయో శ్రమ పడనిదె । యింటికి ధనము
తనకు చేతఁ జిక్కఁ గలదో । తలఁప దేమె?
ఆర్జన మగనిది మఱి వ్య । యంబు స్త్రీది,
మగఁడు లేక సౌఖ్యంబు నే । మగువ గనునో!

భర్త:- కాను శాస్త్రి గారూ మగవారేగా!

లీలా:- అయిన నేమి? ఆ॥వె॥ పురుఁడు మగువ రూప । మరసి తలఁపులఁ గాని
దరికిఁ జేర కుండు । దైన్య మొంద;
భర్త యట్లు గాక । వర్తించు సమముగ,
పత్ని చిక్కి యున్న । బలిసి యున్న"

భర్త:- బలిసి యుండగా సంపాదించు కొనిన చిల్లరి మల్లరి వస్తువులు చిక్కి నప్పుఁ డుపచరించవా?

లీలా:- 'ఆప దర్థం ధనం రక్షే' త్తను న్యాయమును సరిపెట్టితివి. కాని యీనగలు నగలా!

తే. గీ. ఆవస పార్యంబు, తేజో మ । యంబు, సర్వ
గుణములకు నలంకారంబు । గురుతరంబు,
భామలకుఁ బతి భక్తియె । పరమ మైన
భూషణం బిట్టి దెపెల । భూషణంబు?

భద్రి:— పుట్టిన దాదియు మేడలో నుండు వాఁడు పూరింటిలోఁ గాఁపుర ముండు వఱకుఁ దన మేడ సుఖమును గుర్తింపలేఁడు.

లీలా:— పెద్దలు గని పెట్టిన గొప్ప రహస్యములను నీవు పల్కుచుంటివి. "నహి సుఖం దుఃఖై ర్వినా లభ్యతే!" యని యున్నది.

భద్రి:— ఆ. వె. మగని చాటు సతకి । మాన్యమై యుండును;
మగఁడు లేని లోటు । మఱియు గలదె?
మగని వీడు పత్ని । మబ్బు వీడెడు వెంద
కుబుస మూడ్చు పాము । కొఱలు సమము.

అను రహస్యము నీ కిప్పటికిఁ దెలిసి నట్లున్నది. నీ ప్రస్తుత పశ్చాత్తాపమునకుఁ గారణము,

ఆ. వె. ఎన్ని పన్నుగడలఁ । బన్నిన దానవో
పాఠశాల చదువుఁ । బడయు కతన!
'ఓసి! యెంత దాన । వో!' యని పొగడు భర్త
లేక బుగ్గి యయ్యె । లీల తెలివి!

యని నీ విపుడు గుర్తించుటయై యున్న దని యను కొనెదను.

లీలా:— అవును! గోడ లేనిదే చిత్తరువు వ్రాయు టెట్లు? మీ యయ్యగారు మాత్రము తక్కువ యూహాలు గలవారా?

ఆ॥ వె॥ అవ గింజ యంత । నవకాళ మబ్బిన
కొండ యంత నూహ । గూర్పఁ గలరు;
కామ శాస్త్రి తోడి । కార్యంబు వర్ణింప,
"ఊ" కొనందు నెంతొ । యోర్పు నొంది.

నీవంత కన్న పై యెత్తుఁ బన్నఁ గల దాన వైతివి. నేఁ డంతగా దాసు గారిని స్మరించు చుంటి వేల?

లీలా:— మనసు మనసుతో మాట లాడు నందురు. వారికిని నాపై భ్రమ యారవలయు నిపుడు! వారు నా కన్నులఁ బడు నదృష్టము పట్టిన సత్య నారాయణ వ్రత మాచరించెద; వేంకటేశ్వర దీపారాధనముఁ జేసెద! వినాయకున కుండ్రాళ్లు పోసెద; సూర్యుని జూడనిదే భుజింప నని వ్రత మూనెద! భద్రా! ఆవచ్చు గడ్డం వా రెవరు? నా మొక్కులు ఫలించి నట్లున్నది!

భమ్రి:— తొందర పడకు! 'మీబుచ్చన్నను గాకపోయిన నా కట్టు చెప్పులు నాకుఁ బాఱ వేయుఁ' డన్నట్లగును.

(ప్రవేశము—దాసు)

మీకు వెయ్యేండ్లాయుస్సు. మాటలో వచ్చిరి. జాడ లేకుండఁ బోయిరే!

దాసు:— పోయి పోయి చివరకు బహ్వాంగబాదుఁ జేరితిని.

లీలా:— అక్కడి విశేషములు?

దాసు:— తే॥గీ॥ అరగం బిక్క డెంతెత్తొ । యక్కడంతె!
ఇక్కడ తలు పెంతగఁ గట్టొ । యక్క డంతె!
ఇక్క డెంత గట్టిదొ చేల । యక్కడంతె!
కాని యక్కడి మగవారిఁ । గాన మిచట॥

లీలా:— ఇల్లు వాకిలి విడి యున్నా వెట్లుండఁ గలిగిరి?

దాసు:— అక్కడి వారూ లేవు రే పనుచు జరిపి రాని ద్భ్రి కారు.

లీలా:— భద్రా! పోయి నీళ్లక్రింద మంట వేయుము వీరా. యయ్యగారు తలకుఁ బోసు కొనెదరు!

(భద్రుఁడు-నిష్క్రమణము)

అక్కడి సుందర స్త్రీలను జూచుచు నన్ను మఱచిరి, కాని ' నారీణాం భూషణం పతిః ' అను న్యాయమున నే నెంత కందుదునో యని లేక పోయినది.

దాసు:- 'యది హృదయ మశుద్ధం తస్య సర్వం విరుద్ధమ్' కనుక నీవట్లుంటివే కాని తమ భర్తలకె తాళ జాలని యక్కడి స్త్రీలలో, నేక పత్నీ వ్రతముఁ బట్టఁ జాలని వాఁడ నగునన్ను జూచెదు వా రెవరు? నీకు నకలు సనాతనాచార ధర్మా సక్తుల పై నేరము లారోపించెదు నిజ మతాచార భ్రష్టానష్టులుగలరు.

లీలా:- వీరా మూట యేది?

దాసు:- మఱల రానేమో యని వారు లాగు కొనిరి. నేఁ జెప్పెడు పురాణమునకు వారంద ఱెంతో సంత సిల్లిరి.

లీలా:- మూట పోయిన పోవుగాక! మీరిల్లుఁ గదలరాదు.

ఆ॥ వె॥ భర్త యుండు చోటు । స్వర్గ తుల్యం బౌను;
భర్త లేని బ్రతుకు । పాడు బ్రతుకు;
భర్త గుండి స్త్రీకిఁ । బ్రాణ తుల్యం బగు;
భర్త యైన మిమ్ము । వదల, వదల॥

దాసు:- నిన్ను వెంటఁ గొంటినేని చెప్పు కొందు. వన్న మాట!

లీలా:- వడ్లతో గంప; నరునితో నీడ; మీతో నేను. . . .

దాసు:- భద్రికి కొప్పగించి రేపు బయలు దేఱుదము. పంచమి మంచిది. (నిష్క్రమణము)

అంకము 4. రంగము 1.

విప్రగృహము, వీధి యరుగు, బహ్వేంగబాము, రాత్రి.

ప్రవేశము: దాసు- నాంచారి, (ఒక వృద్ధ విశ్వస్త.)

నాంచారి:- దాసు గారూ! మీ దంపతులు యువకు లయ్యు నను దినము నిట్లు పృథక్కయ్యా లందురు రేలా?

దాసు:- అవ్వగారూ! మీరు నా మాతృ సములు. చెప్పెద. నా భార్య తోడి పోరు ప్రాణాంతకము.

(దాసు నిదుర పోవును.)

(ప్రవేశము- లీల)

లీల:- (అవ్వ గారి ప్రక్కలోఁ గూర్చుండి) ఇప్పటికి నింటి నవరింపు లయినవి. ఈపట్న విశేషములను జెప్పుదురూ!

నాంచా:- పల్లె టూరంత వాస యోగ్యము పట్టణము కాదు. ఇక్కడ ఖర్చు లెక్కువ. ఇక్కడి స్త్రీలు పని పాటలు లేక తవ తవ లాడుచు నుందురు. ఎన్నేళ్లు వచ్చినను పాఠ శాలల కేగుట మానరు. తత్ఫలంబుగ తక్కువ ఖర్చుతో నెక్కువ పరువును సంపాదింపఁ జూతురు, 'ధన మూల మిదం జగ' త్తను మాట; దేవుఁడు దయ్యమూ సున్న, అతిథ్యభ్యాగతి

పూజ యనిన నేళ యేడ్పే! తెల్లవారకుండా కాఫీ త్రాఁగి కూర్చుండు దాని చేతి యన్నముఁ దినుటకు దేవతార్చనకు నైవేద్యముఁ జేసెడి యే యతిథి వచ్చును? మఱియు నగ్రాశనీలు అన్య గృహ ప్రవేశనీలు. స్వాతంత్ర్యప్రియలు.

లీలా:- నాకు నిదుర వచ్చు చున్నది.

నాంచా:- నీది పల్లెటూరైనను నీ కిట్టి మాటలు రుచింపవు గాఁబోలు! (లీల-నిష్క్రమణము)

ప్రవేశము- ఒక యువకుఁడు.

యువకుఁడు:- ఎంత బ్రతుకు బ్రతికిన నేమి చివరకు నవ్వ గారూ! యావరా లేని నాకైతిరి గదా! మీ వంటి వారికేమి యిడినను తక్కువే యగును. ఈ మల్లు చాపును గట్టుకొనుఁడు. ఈ పటిక బెల్లమును బుగ్గను బెట్టుకొను చుండుఁడు!

నాంచా:- ఎంత దయఁ గల వాఁడవు నాయనా! దీర్ఘాయుష్మంతుఁడవు గమ్ము.

యువ:- ఇంత దనుక మీ రొయిడిలోఁ గూర్చుండిన యామె యెవతె?

నాంచా:- మీ వంటి వారికిఁ గబురందు నని కాబోలు హారొయిడిలోఁ గూర్చుండు చుండును!

అయ్యో! అబ్బాయీ! ఆమెను మాత్రము భ్రమ పడకుము. ఈపరుండిన వారే యామె భర్త. ఆమె పొందు కుణిక మృత్యు కారణ మని యిప్పుడే యనిరి. ఆమె భర్తయె యామె కాశపడరు. నీ మేలుఁ గోరి చెప్పితిని.

యువ:- సెల విందు. (యువకుఁడు నిష్క్రమణము.)

దాను:- (దొంగ నిదుర పోవుచు వి౦) అవ్వగారూ! ఎవరడిగిన నట్లే చెప్పుఁడు. లేకున్న పాపము! యువకులు నిష్క్రమణమూ చచ్చెదరు.

అంకము 4 - రంగము 2. ఎడారి మందిరము.

ప్రవేశము-లీల-దాను.

లీలా:- 'దుష్టా భార్యా శఠో మిత్రం మృత్యు రేవ న సంశయః' అను న్యాయమున దుష్ట భార్యలకు నేరడ చూచిన నను బలి యైన వారే గాని తిన్నఁ బఱపిన పతులు లేరు మీరొక్కరూ తప్ప. నాకు బుద్ధి పూర్తిగ వచ్చినది. 'అత్యుచ్ఛ్రయశ్చ పతన హేతుః' అనగా పెరుఁగుట విఱుఁగుట కొఱకే! ఇది నా చరిత్రము పట్ల నిజమైనది. 'బుద్ధిః కర్మానుసారిణీ' యను నట్లు నే నిక్కడ కీల రావలయును! 'అకసం బిక్క డెంతెంతో యక్క డంతే' అను మీ పద్యము నా కొంప ముంచినది. మీరు దేశాంతర గతులైనప్పుడు నేను పడిన పశ్చాత్తాపమును మంట గలిపినది. వచ్చితినిపో! ఆపాడు ముండ, నాంచారి కొంపలో నే నేల కూర్చుండు చుండ వలయును? ఏదో నిర్వాహకము ముండ బెట్టు నను కొంటిని. ఇప్పుడో కొండ నాలుకకు మందు వేయగా నున్న నాలుక కూడా యూడి నట్లయినది. నా కింత చేటునకు మూల మైనది.

నేను పురుష హంతకు రాలనని చేసిన తమ యుపదేశము నీటిలోని చమురు చుక్కవలెఁ బట్టణ మంతయు మూలలు

సందులు గొందులు పాఱి పాఱి చివరకు రాజు గారి చెవిఁ గూడ సోఁకినది. తన పౌరులకు నావలనఁ గీడు మూఁడు నని భయపడి యీయెడారిలో నేకాంత స్థలమునఁ గట్టఁ బడిన యీమందిరమున మనల నుంచి యెంత కాల మైనది!

దాసు:- మన కాహార పదార్థములను దెచ్చు చుండిన రాజ భటు లెంత దూరములో నుండి సామగ్రిని కేకవేసి యుప్పగించి పోదురో! దొంగలకూ నీ [illegible] భయము! కాకున్న నీపాటికి మన గొంతుకలను పిసికి వేసి యుందురు! [illegible] యింటి మీఁద కాకి కూడా వ్రాలకున్నదే! నీవట్టి దాన వని రాజు గారికి చివరకు బాగుగ నచ్చఁ జేసి నదెవరో!

లీలా:- ఎవరైన నేమి లెండి!

దాసు:- సర్దారు సాహేబు కాదూ!

లీలా:- మీరూ వాకబులు చేసి కొనుచునే యున్నారు. విఖ్యాతి పాకినదని తెలుసుకొనుచునే యున్నారు. మీ యూరిలో లేరు. వేఁటకుఁ బోఁగా యేపాము పీకినదో! తప్పించు కొని పాఱి పోయి వచ్చి నుచ్చులు కక్కుకొని, నా కర్మము కాలినది! మేడ గుమ్మములోఁ బడి చచ్చెను. అదిగో! నా వలననే చచ్చె నని పొగరు మోతు ముండాకొడుకు లదివఱ కున్న బుకారు వృద్ధిఁ జేసిరి. గవర్నమెంటు సర్దారు చచ్చుటకుఁ గారణము నేనై తినని రాజుగా రీవాసమును విధించిరి. నాతో పాటు మీరును.

దాసు:— పోనీ! యిక్కడనే యుందము.

లీలా:— నాకు బుద్ధిపూర్తిగ వచ్చినది. బుద్ధిరాకపోయినా, తమరు తక్కువ యుపాయముఁ గల వారు కనుకనా? తెప్పించ గలరు. నానా వర్ణీయుల మధ్య సంచరించు చుండగా నే నెంత పాపి నైతినో యీ గూఢ వాసమున గలిగిన పురుషా భావము వలన నంత యోగ్య చింతలు గల దాన నైతిని. రాజు గారికిఁ జెప్పి తెలుపుఁడు. మన విజయగడ కొలువు నెదురు చూచు చుండును. మీ పాదముల యాన! పాతి వ్రత్యముఁ బూని, భారతీయ సతీమణిగా నుండుటయె యెక్కుడు మంచి దనియు నీ నవ నాగరికత చేటనియుఁ జాటి తెల్పెదను.

స్త్రీ స్వాతంత్ర్యమును ఖండించెదను. అరుంధతి మొద లగు పతివ్రతా శిరోమణుల వలన భర్తలకుఁ గలిగిన సుఖాదులను మీకుఁ జేకూర్చెదను. ఆతిథ్య మిడెదను. కాఫీ విందులు మానెద. బాలికా పాఠ శాలలను బునాదులతోఁ బెల్లగించి పాఱవేయింపఁ దగునని భారతీయులకుఁ దోపించెద; మీరు మహా పండితులు. మీ వలన నా కిసుమంతయు నలజడి యెన్నడూ కలుగలేదు. కాని నావలన మీ రెక్కువ యాయాసపడిరి.

'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' యందురు. నేఁగిరవను నింటికిఁ గొంపోవుఁడు. మీకు సాష్టాంగ నమస్కారముఁ జేసెద.

దాసు:- సప్తమీ యాది వారమున బయలు దేరి పోదము.

(నిష్క్రమణము)

అంకము 5. రంగము 1. దాసు గృహము.

ప్రవేశము— లీల, భద్రుండు.

భద్రు:- ఆ॥ వె॥ దాసమాయకులని । తలఁచెద రిల్లడ
దాసు కంటె గడుసు । ధరణిఁ గలడె!
పత్ని వ్యభిచరింపఁ । బాటింపని మగలె
కాని యిన్నఁ బఱుమ । ఘనులు గలరె?

కం॥ ఏదియు మంచి కొఱకు నగు;
నీదు మనంబు బరిల పడెఁ; । నియమము గుదిరెన్;
నీ దాని యిన్న నయ్యెను;
మోదం బిప్పుడు లభించెఁ । బూర్తిగ నాకున్!

లీలా:— సంగతి సందర్భములు మీ యయ్య గారి వలన పూసగ్రుచ్చి నట్లు విని యున్నది.

భద్రు:- ఆ॥వె॥ నరుల కామ తిమిర । నాశనం బగును జి
తేంద్రియ రవి యుదయ । మెవ నొదవ; వి
వాహ మనినఁ గామ । వాద్యముఁ జో గొట్టుఁ
గొట్టు కొలఁది డోలు । గోల నిడదె?

సంఘ సంస్కర్తల మనుకొనెడు వా రీరహస్యము [illegible] [illegible] దెలిసి కొనలేక బోడి చేతులకు గాజుల చప్పుడుఁ దెప్పించుటకు నహర్నిశములు కృషి సల్పుచున్నారు.

లీలా:— నీమాట సత్యము! సత్యము!

తే॥ గీ॥ భర్త్రు సహితనై వఱలెదు । పడఁతి నయ్య,
వ్యభి చరించితిఁ జిత్తంబు । నణచు కొనక
భర్త మద మణచు నని సం । స్కర్త లనుట,
వెఱ్ఱి మాటయె యగుఁ గాని । వేఱు గాదు!

భద్రు:- మఱి యెందు వలన?

లీల:- నానా జాతీయుల మధ్యను నిజ గృహ బాహ్యములందును అనగా పాఠశాల లందు స్వయం ప్రజ్ఞను గలిగిన స్త్రీలు విద్య లభ్యసించిన కారణమున నింద్రియ నిగ్రహము కుదురని పరిస్థితులలో సంచరించి నందు వలన.

భద్రుఁడు- ఈ సిద్ధాంతము నందెట్లొప్పు కొనెదరా!

లీల:- విను! నచ్చఁ జెప్పెద! స్త్రీలకు లజ్జా కామముల ననుసరించి మూఁ డవస్థలు గలవు. మొదటిది:- బాలికయై యుండ, కామ మల్పము, లజ్జ యధికము. రెండవది:-వయస్సు మీఱు కొలఁది లజ్జా కామములు సమ మగును. మూఁడవది:- వయస్సు మఱలు కొలఁది లజ్జ కృశించును. 'లజ్జా స్త్రీభూషణ' మను న్యాయమున లజ్జా పూరితురాలుగ కన్యకను నుంచుట 'పితా రక్షతి కౌమారే' యను విధిని బట్టి జననీ జనకుల ముఖ్య కర్తవ్యము. ఈ లజ్జా పరిపూర్ణమె బాలికా భవిష్యత్సుఖ జీవన భవనమునకుఁ బునాది. బాలికకు లజ్జ స్వభావ జనితము. భర్త్రు కదాచిద్దర్శన స్పర్శ సాంగత్య పరంపరల వలనఁ గాలక్రమమున స్త్రీకి వయస్సు మీఱు కొలఁది స్వల్ప స్వల్పముగా లజ్జ కృశించును. చివరకు సంతాన నిరోధన వయస్సున, అనగా విగతార్తవ యగు సరికి నల్పమగును.

కాని పాఠ శాలల యందును పాఠ శాలా మార్గ మం
దును నానా పురుష నిర్లజ్జా స్త్రీ దర్శన స్పర్శ సాంగత్య విశే
షముల వలన శోక పెట్టున నేని లజ్జ పూర్తిగ నశించిన దాన
నైతిని. అట్లు మొదటి యవస్థ నుండి రెండవ దానిలోనికి క్షణకా
లములో నెదిగితి. ఈ రెండవ యవస్థలోఁ గునికి పాట్లు పడుచుఁ
గూర్చుంటి ననుకొంటివా! మూఁడవ యవస్థలోనికి దటాలున
డబుల్ గంతు వేసితిని.

కాళ్లు లేని వానికిఁ జేతులు బలియు నట్లు నన్ను వీడిన
లజ్జా స్థానములోఁ గామము బలిసి హెచ్చెను. చిన్నప్పటి నుం
డియు నేను లజ్జా విహీనావస్థలో నుండుటం జేసి నాయధిక
కామానుభవము కంటె నెక్కువది పాఠ శాలలకు నేగని యే
వనిత గలుఁగఁ గలదు? ఇట్లు చేతులారా హెచ్చిల్లఁ బెట్టిన
యీ యధిక కామము నుపసంహరించుటకే కదా యిన్ని వంకర
టింకర పోకడలు పోతిని. ఇందులకు పాఠశాలలు కారణ మని
వచ్చినదా? అందుల కేగుటకుఁ మాయమ్మా నీవూ మఱియుఁ
బాఠ శాలలలోఁ జదువు చున్న కన్యకలను మాత్రిమె వివాహ
మాడెద మను నింగ్లీషు విద్య నభ్యసించు వెకిలి విద్యార్థు
లుత్తర వాదులు.

భద్రు:— నీతో సరి తూఁగని భర్తయును!

లీలా:— నో! నో! అటులయిన నాకు నింత కనుక లభ్య
మైన విటులలో నొకఁడును నాకు సముఁడు కాఁ డనియా?

భద్రు:— కామ శాస్త్రి గారి కన్నుఁ గట్టి వా రెవరు?

లీలా: వానితో నాగరిక మతి యొక్కటికి స్వాగతమేల యిడి తిని? బహిరంగ బామన కేల పయిన మైతిని?

భద్రు:- కాన నీ చెడ్డ దారికి లజ్జా వినాశనము, లజ్జా వినాశనమునకుఁ బాఠశాలలు హేతు భూతములు.

లీలా:- ఔన్! విమర్శక బుద్ధితో యోచించెదు వారెల్ల రొప్పుకొనెదరు. మీ యయ్య గారి కేమి లోటు? ఆస్థి వంతులు, విద్యావంతులు, న్యాయవంతులు, ఏక పత్నీవ్రత వంతులు, దయా వంతులు, సత్కుల వంతులు, లోక జ్ఞాన వంతులు, రూపవంతులు, యౌవన వంతులు, ఇట్టికోటి వంతులు గల వారికి బూటక నవ నాగరికత వేష భాషలు లేవనెడు నెంచి త్కారణమున దృణీకరించుట కన్న బుద్ధి తక్కువ గలదే! నిజముగా వారికే నేను సరి యగు దానను గాను!

భద్రు:- బాలికలకుఁ బర పురుష నిర్లజ్జాస్త్రీ సాంగత్య భావ దోషములు బాఠశాలలకు నేగుచోఁ గలుఁగక మానవు.

లీలా:- పర పురుష సాంగత్య భావ దోషములు గలుఁగని పడఁతికి భర్త యెట్టి కురూపి యైనను నవ మన్మథుఁడె! కనుక స్వయంవరములను బ్రోత్సహించు సంఘసంస్కర్తలు నింద్యులు.

భద్రు:- భారతీయులలో క్షత్రియులకు స్వయంవరములు శాస్త్రీయములు గదా!

లీలా: రఘు వంశములోఁ బంచమ సర్గ యందు: "తత్ర స్వయంవర సమాహృత రాజ లోక" మని యున్నది. అనగాఁ

దండ్రిచే నాహ్వానింపఁ బడిన వరులలో మాత్రమొకరిని వధు వెన్నుకొన వలయునేకాని ఇతరులలోఁ గాదు. నిరంకుశ స్వయంవరము క్షత్రియులకును లేదు. బర్మాదేశములోఁ గలదు. సంఘసంస్కర్తల మను వారిలోఁ గలదు. అప్పుడు నానాజాతీయులు తోడల్లు రగుదురు.

భద్రు:- స్త్రీలకు గృహ కారాగారము మీరు విధించినను నిప్పటి స్త్రీ సామాన్య లోక మొప్పు కొందురా?

లీలా:- స్త్రీ పురుష నైజములు దెలియక యొప్పుకొనరు. వారి వారి తత్వములను విపుల పఱచెదను. విను! స్త్రీ పురుషులలో నొకరికి వలను పడనిది, మఱి యొకరికి వలను బడును. కాన యిష్ట కార్య సిద్ధికి నన్యోన్య సుఖమునకు స్త్రీ పురుషైక్యము ముఖ్యము.

విమర్శన, సాహసము, న్యాయ రక్షణోత్సాహము, జయాభిలాష, సృష్టి వృద్ధ్యనుకూ లోద్యమము, మున్నగు వానికి నను వైనది పురుష శక్తి.

యుద్ధమునకుఁ గాదు, గృహపాలనకు; సృష్టించుటకుఁగాదు పోషించుటకు పెంచుటకును; అమలు జరుపుటకుఁ గాదు, మంత్రాంగముఁ జేయుటకు; సంపాదించుటకుఁ గాదు, వస్తువుల యథావిధి స్థాన మరసి సంబళించుటకు; స్తుతింపఁ బడుటకుఁ గాదు, స్తుతించుటకు; ఇత్యాది నైజములకు స్త్రీ శక్తి లోనైనది. మఱియుఁ దప్పుటకుఁ బడుటకు నోడుటకు, నను వైనవి

కావు స్త్రీ దేహ స్వభావములు.

స్వయం కృతాపరాధము, భ్రాంతి, యపాయము, కష్టనిష్ఠురములు మొదలగు వానికి నవకాశ మిడనిది గృహము. వివిధ వస్తుజన భరితమై మనో దుర్బలు రాండ్రగు నబలలకు వెఱ్ఱులు బుట్టించు నదే వీధి యుండును. కాన స్త్రీ గృహిణి యయ్యెను. స్త్రీవీధి కెక్కిన యెడల గృహము పాడు పడుటకే కాని వీధిలోని వ్యాపారములు బాగు పడుటకుఁ గాదు.

తే॥గీ॥ అతుల చపల మతి యతివ । యగుట, ధర్మ
శృంఖలా బద్ధ రాలుగఁ । జేసి యిల్లఁ
జక్కఁ దీర్చు నిజముల నెల్లఁ । జక్క నేర్పు
విదిత చిత్తమై పతి భక్తి । నెలయుఁ బడఁతి॥

శ్రీ కృష్ణ భగవానులును స్త్రీపై నెక్కువ బాధ్యత పెట్టుటను "స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణ సంకరః" అను వాక్యమున సూచించెను.

భద్రుఁడు:— అదిగో! కామశాస్త్రి గారు వచ్చుచున్నారు. (ప్రవేశము— కామశాస్త్రి గారు)
కామశాస్త్రి గారూ! దయ చేయుఁడు.

కామ:— ముఖవర్చస్సు మనోవృత్తులఁ బ్రకటించును. ఈమె పునర్దర్శనముచే నేఁడు నాయుత్సాహము నీళ్లు గారినది. శృంగార రసము పోయి భక్తిరసము నామనసున నంకురించి యీమెకు దండముఁ బెట్ట బుద్ధి గలుఁగుచున్నది.

భద్రు:— నమస్కార మనియేనా తమ యుద్దేశము?

లీలా:- శాస్త్రిగారూ! సనాతనాచార ధర్మములు కాని వనుకొని నిజముగాఁ గాని వానిఁ దగిలి చెడుటయు, దోఁక తెగిన నక్కను బోలెడు వా రగుటయు, మాత్సర్య పూరితు లగుటయుఁ దోఁడేటి వాదనలను సాధువు లను మేక పిల్లలపైఁ బ్రయోగించి హింసించుటయును, వారిని దమ లెవెల్ (మట్టము) లోనికి దిగలాగుటకు నభినందించుటయు నిత్యాది కృత్రిమ సంచారులె లేక పోయిన యమాన కంతయుఁ దీఱుబడినది! చిన్న చిల్లి పెద్ద యోడను ముంచు సద్భాచారములలోఁ [illegible] బడిన చిన్న లోపము శతమును ధ్వంసముఁ జేయును.

భద్రుఁడు:- తాము గమనింపక దాంభికాచారముఁ బ్రకటించు వారు యోగ్యులును, దా మెంత గమనించెదరో యంత వట్టికె కనఁబడు నమ్రిభావు లయోగ్యులూనా?

లీలా:- మతాచారములను సెంటుపెర్సెంటు (నూటికి నూరు) గమనింపఁ గల వా రే మతములోనూ లేరు. కాని గమ్యస్థానమును ధ్వంసముఁ జేయఁగాదు. ఒకఁడు స్వవశత్వము లో సాగించు కొనుటకు వలను పడునంత యాచారమును సాగించు కొనుచు నింకను నెక్కువ మెట్టును మెట్టుటకు యత్నింప వలయును. పూర్తి కర్మాచరణము వలను- పడనందున కొద్దియో గొప్పయో నరులు పాపులె! కనుక "పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః పాహిమాం కృపయాదేవ..." అని దేవుని బ్రార్థించెదరు.

తా మేకాంతముగఁ బ్రమాదవశమునఁ బాపముఁ జేసియు
నితరులకుఁ దత్కృత్యాదర్శకులు గాకుండు వా రొక రకము.

తెలిసియొ తెలియకయొ పాపముఁ జేయుచు నదియొ
భాగ్యమని ' నదుఃఖం బహుభిస్సహ ' యను న్యాయమున
నితరులకుఁ దోపించెడు రీతి సంచరించుచు, బోధించుచుఁ
బ్రోత్సహించుచు నీమూలమునఁ దాము చెడుచు లోకమును
జెఱుపుచుండు వారు రెండవ రకము. వీరు ద్వితీయ పాపులు.
వీరి పాపమునకుఁ బ్రాయశ్చిత్తము లేదు. వరవిక్రయపు
టాకొఱకు పుత్రికా మోహావేశుఁడైన పురుషోత్తమరావు లుబ్ధా
గ్రేసర చక్రవర్తి యైన లింగరాజాంశులె. మూఁడవ వారు
వీరిలో లేరు. వీరి జన్మ చీమ దోమ నల్లి తేలు వేశ్య దొంగ
మున్నగు వానివలె పుణ్యసంపాదనమునకు ముక్తికొఱకుఁ గాదు,
పరులఁ బీడించుట కొఱకె. తమ పితరుల యోగ్యాచార విరుద్ధ
సంచారులకు మనువు పరాశరాదు లల్పజ్ఞులుగఁ దోఁచెదరు.
వీరిని నిజశాఖావిఘాతకు లనఁ దగును. ఏలన— ఆర్షమత
విరుద్ధములైన విధవా యువతీ వివాహములఁ బ్రబోధించుచు
నామోదించుచు, నిష్కపట వేదాచారులవలె మడిఁ గట్టి చెం
బులు చేఁబట్టి సనాతననిష్ఠుల సహబంతులకు వియ్యంబులకు
సిద్ధమగుదురు.

జగద్గురువు శ్రీశంకరాచార్యస్వామి శాపమున వేద
బాహ్యులైన దాక్షిణాత్యులు పంచమ దేవాలయ ప్రవేశము
నంగీకరించిరను వార్త ప్రకటించి, వీరు 'పరఛిద్రాను సారిణః'
అను న్యాయబద్ధులై తాముండు చోట్లను పవిత్ర దేవాలయము

లను బాదు పలిచి పంచములను దాఁకి గాంధిగారి పేశుహ్యాం
ద్దులకు నెమరు చూచెదరు. ఇట్టి వారిని గోముఖ వ్యాఘ్ర
షులనుటకు సందియుంప నేల?

సనాతనిష్ఠులందఱిని వసిష్ఠపాత్రలోను మత సంస్కర్తల
నెనసి వారందఱిని విశ్వామిత్ర పాత్రలోను పురాణేతి హాసము
లన్నియుఁ బొందు పఱచి [illegible]రించినవి. బ్రాహ్మణబీజసంభవుఁ
డయ్యును జన్మకు క్షేత్రదోషము పట్టిన కతమున విశ్వామి
త్రుఁడు వశిష్ఠునితోఁ దులఁదూఁగుట వాంఛించి సముఁడు
కాలేక యుద్ధమునకుఁ దెచ్చికొని, యొకసి కొంపఁ దగులఁ బెట్టి
కొంపలేని వాఁ డానందించెడు భంగి, వానిపై నేరారోపణముఁ
జేసి యానందించు వాఁడు. ప్రేతమాంస భక్షకులైన మాది
గలకు నస్పృశ్యతఁ బోఁగొట్టుటకై హరిశ్చంద్ర వసిష్ఠాదులను
వివాహ మాఁడ మనెడు వాఁడు. పవిత్రులపై కోడి గ్రుడ్లన
కీకలు దీయఁ జూచువాఁడు. వేయేల! వసిష్ఠాదులకు విశ్వామి
త్రుఁడు క్రీనీడ; సనాతనిష్ఠులకుఁ బ్రస్తుత పురశూద్రులలో
విశ్వామిత్రాంశజులు క్రీపీడ; భారతీయ జాతు లందఱిలోను
తక్కువ పాడుఁగల బ్రాహ్మణు లనినఁ గిట్టని వానికిఁ గిట్టు
వారుందురే! మాంసభక్షకు లెముకలు తమమెడఁ దాల్పరు.
కాని వీరు తమ దురాచారములను జిహ్వను దాల్చెదరు. నేను
పాఠశాలావిద్య నభ్యసించిన దానికంటె వీరి నామస్మరణమున
నెక్కుడు పాఠకు రాలైతిని. వారి ప్రశంస సిఁక ముందెన్న
డెత్తఁబోకు.

భద్రుః— మీ పునర్దర్శనమునకుఁ గొండంత యాశతో,

శాస్త్రి గారు రాగా నిట్లుఁ ద్రుంపి వేయ నగునే!

లీలా:— రౌరవ వాది నరకములలో నెట్లగాఁ గాలినయినుప స్తంభములకు ముందు మా యిరువురను నంటఁ దీసి కట్టి నప్పుడు మాత్రమె మా పునస్సంగమము.

లోగడ కం॥ కామాంధత నొందుటచే
నే మాడితిఁ గష్ట పడితి । ని; తుడుమఁ బడితిన్;
నా మాట విశ్వసింపుఁడు,
కామ వినాశనము వజిత । కాంతుఁడు నైతిన్,

కామ:— నాఁడు నీ వాబరణి సందేశం బొదఁ జేయు వఱకు నా భార్య సవతి లేని పత్ని.

భద్రు:— భోజ నాదులకు మి మ్మాహ్వానించు సారులు మిత్రులగుటచేఁ దాసుగారుబిల్వకున్నవాబరణిసందేశము మీరెందునే!

సీ॥ "మిత్రుఁడా! ర"మ్మను । మిత్రుని సతిఁ గూడి
మిత్రఘాతకుఁ డౌను । మిండగాఁడు
అగ్ని సాక్షిగఁ బెండ్లి । యాడిన పత్నిని
మిథ్యాసతిగఁ జేయు । మిండ గాఁడు
నిజపుత్రి పోషణ । నీచముగఁ దలఁచి
కుప్ప లంజల సంతు । మిండగాఁడు
ధీరుండు నయ్యును । ధీరుఁడై యుంటరి
మెలఁగుఁ జీఁకటి నైన । మిండ గాఁడు
ఆ॥వె॥ లంజె మఱుఁగు వట్టి । లంజెగాం డ్రొందర
మనసు దుడుకు లోకు । ల నిరసనము
నిజసతి యుసురుః సుత । నింద యాయువు పోక
ధననివాశ నంబు । ధరణి యందు॥

కామ:— నిజము! నిజము!

భద్రుఁడు:— మఱియు—

ఆ॥వె॥ కులటఁ గూడఁ గోరి । క్రుంకించు దినమంత
క్షణిక విషయ సుఖముఁ । గనుట కొఱకు;
శ్రమము తోడ గూడు । క్షణిక సౌఖ్యము మాని
తిరుగ మాన వుండు । నరయు సుఖము॥

కామ:— మానవులు జితేంద్రియులు గావలయును. కానున్న పశు ప్రాయులె!

భద్రుఁడు:— జితేంద్రియులు గాని మిండగాండ్లకు

ఆ॥వె॥ గుల్ల యొడలు; జేబు । గుల్ల వాకిళ్లును
గుల్ల; కడుపు పంట । గుల్ల; భార్య
గుల్ల; పరువు ఖ్యాతి గుల్ల; యాస్తియు గుల్ల
మిండగాని కెపుడు । మెండుగాను;

కామ:— సత్సంగమమున జితేంద్రియుఁడ వైతివి.

భద్రు:— నేనుమాత్రము.

సీ॥ పెఱకాంత గవనము । వీక్షించెదను గాని
ప్రియము లెన్నియొ పొందె । పాలువాఁడ
దాసితోఁ గూడిన । దాగదు మానము
వేశ్యతోఁ గలిసిన । వెడలు ధనము;
పరప రాణిని జేర । విహతమౌ నాయువు;
కులకాంత పొందునోఁ । గూలునన్ని;

తే॥గీ॥ వేశ్యపుఁబలు వురుషిటులు । వేఁగుచుండ,
కుల సతిఁబతి రాకయు । దెలియకుంట,
చెమట లూరఁ బొందెడు రతి । చెదరిపోవు;
నాశఁబడనేల పెఱకాంత । కనుమఁదలఁచు॥

కామ:— క॥ భారత యుద్ధం బుండునె
యారయ! ద్రౌపది జనించి । యపు డుండమికిన్?

జారుఁ డగుచు దేవేంద్రుం
డౌర! యహల్య జనియించి యప్పు డుండమికిన్?

తలంచుకొని నంతనె పరితాపము, కంటఁ బడి నంతనె చిత్త విభ్రమము, తాఁకి నంతనె మోహమును గలిగించి వెఱ్ఱి యెత్తించునది యాఁడుదియై యుండ నామెకుఁ బ్రియురాలను బిరుదేల యిచ్చి యుండెనో!

భద్రు:- ఇయ్యదేమి? కంటఁ బడు నంతనె యమృతము నోటికిఁ దగిలి నట్లుండును; రవంత కనుమఱుఁ గయ్యెనో కాలకూట విషముఁ ద్రాగి నట్లు మనసు గిల గిలఁ గొట్టుకొనును; స్త్రీ యెంత ప్రియురాలు కాక పోయిన నిట్లగునా!

శాస్త్రి:- నరకమునకుఁ ద్రోవ; సాహసమున కాటపట్టు; మాయల కాకరము; బడాయిలకుఁ బుట్ట; పాపములకు నిధి; విశ్వాస హీనతకుఁ బట్టుకొమ్మ; అమృత స్వరూపమునఁ గనిపించు కాల కూటము స్త్రీ. 'యోషితాం హృది హాలాహలమేవ కేవలమ్॥'

లీలా:- నో! నో! అందఱూ కారు. పలుజాతీయుల మధ్యను నిజగృహబాహ్యమునను స్వేచ్ఛగాఁ దిరుగాడెడు స్వయంప్రజ్ఞ స్త్రీలు మాత్రమె. తక్కిన వా రెప్పుడూ యమృతస్వరూపులె!

భద్రుడు:- మీ సవరణ నామోదించితిని. ప్రపంచక మను జలమున సుందర వదనారవింద మను నెఱఁ గ్రుచ్చి పాఠశాలా బాలిక యను గాలమును మన్మథుఁ డను పల్లెవాఁడు విసరగ నాయెఱ కానపడి గాలమున నవనాగరిక బాలురను చేఁపలను

దగుల్కొనఁ జేసి పిమ్మట మోహ మను మంటలో వేయించు చుందురు,

కామశాస్త్రి:- పాఠశాలానుభవముఁ గల స్త్రీలు ముసలి నఖవు, కృత్రిమ లజ్జాభినయ విలాసములు, క్రీగంటి చూపులు, మృదుమధుర వాక్కులు, అసూయ, యొయ్యారపు నడకలు, వంకర దిద్దుపాటు కనుబొమలు కలిగి యొకసారి భయం బొక సారి మానోత్సాహ మొకసారి కోంటెతనము నెల్లడించుచు, దమ మీఁదనుండి వీచెడు గాలి వలపు కైకొనఁ దగిన దనియు దమ మృదు మధుర స్వరము హాయిగా విన దగిన దనియు, దమ శరీరముస్పర్శసుఖమొసంగు నదనియు తమ యధరామృత మారగించుట కెక్కువ రుచి యైన దనియుఁ దమ పలుఁచు దన మానందింపఁ దగిన దనియుఁ దమ విభ్రమములె సర్వోత్కృష్టము లనియుఁ దోపించుచు స్వర్గాధిపతి యైన యింద్రుని వంటి బల పరాక్రమ శాలిచే నైన 'జితోస్మి' యని పించఁ గల తాము సబలలుగాక యబల లెట్లగుదు మని ధిక్కరింతురు. "శాస్త్రము లేటికి కామబాధ కన్" అని పురుషులకుఁ దోపించెదరు.

భద్రుఁడు:- అవునండి! కని పించు వలచు నొక సారి కంటఁ బడినఁ జాలుననియు కనపించిన తరువాత నొక సారి కౌగలించు కొన వలయు ననియు కౌగలించు యోగ్యత గలిగిన నప్పు డాశరీరము లాలాగుననే యుండిన బాగుండు ననియు యువకులకు దోపించు నంత చపలుః పాఠశాలలలో జదువు బాలికలకు గొంటుఁ బట్టును.

లీలా:- పాఠశాలా విద్య బాలికలకు నీతిని బోఁగొట్టి మంచి చెడ్డ విచక్షణ దూరముఁ జేసి యజ్ఞానమున ముంచి దుస్సహ వాసముఁ జేకూర్చి పిమ్మట మన్మథ వికారమునముంచి యెన్ని దురవస్థల నైనఁ దెచ్చి పెట్టును.

కామ:- స్వేచ్ఛా విహారమునకు సంకెలయైన స్త్రీ లేకుండినచో పవిత్రమైన గంగా జలములు, తపోయోగ్యమైనపర్వత ప్రదేశములు గొండ గుహలు మహారణ్యములు, విడిచి నీచమైన రాణి సేవ నెవ్వఁ డంగీకరించును?

భ్రమ:- పాఠశాలల యందు స్వయం ప్రజ్ఞఁగల వనితయను మన్మథాగ్ని, మోహ పీడితులైన నవనాగరికుల యౌవనములను నింధనములుగా గొని వృద్ధిఁగాంచు చున్నది.

లీలా:- నిజము! నే నుత్తమోత్తమ జననీ జనకుల కడుపునఁ బుట్టితిని. పవిత్రమైన యత్తమామల గృహము మెట్టితిని. ఈడూ జోడూ గల చక్కని వరుని వివాహ మాడితిని. నావివాహములో నన్న శాంతి యంత యైనది. అయినను నింద్యచరిత్ర నైతిని. నానావర్ణజుల మధ్యను నిజగృహ బాహ్యమందు ననగాఁ బాఠశాలల స్వయం ప్రజ్ఞఁ గల నే నభ్యసించిన విద్యలో నెంత ఘూటున్నదో! నాపవిత్ర భర్తను నిరసించి పైమెత్తుగఁ బ్రవర్తించితిని.

"స్త్రీపుం వచ్చ ప్రభవతి గృహే తస్య గేహం వినష్టమ్"

భద్రిక:— అన నేమిటి, తల్లీ!

లీలా:— క॥ పురుషుని వలె సంచారం
బరుసుగ నేగృహము నందు । నాఁడుది సేయున్,

దొరలును గృహమువా నష్టము,
పొరయు వినాశంబు బంధు । పుత్రాదులకును ॥

కామ:- తే॥ గీ॥ ఒక్క మన్ననలో నున్న । వొల్ల కున్న
కరము నెయ్యంబె యున్నను । గాక యున్న
మగఁడె గతిగాఁగ నుండును । మాన వతికి,
పాఠశాలలో జదువామె । బడయ కున్న!

భద్రు:- తే॥ గీ॥ పాఠశాలలో విద్యలు । బడసి జదువఁ
బతికిఁ బ్రీతి కూలు రాలయి । పరఁగు చుండు;
అత్త మామల హిత బోధ । నరసి మీఱఁగ;
గారి యనుభవించు నరక । ఘోర నిరతి॥

కామ:- కం॥ కడఁకడి కొఱ గాకున్నను,
బడుగైనఁ గురూపి యైనఁ । బాపాత్ముఁ డైనన్
జడుఁ డైన రోగి యైనను
విడువుట మర్యాద గాదు । విభు నంగనకున్ ॥

పరివేశము—దాసు.

భద్రు:- ఇంత దనుక నెక్క డుంటిరి?

దాసు:- ఈ ప్రక్క గదిలోఁ బుస్తకముఁ జూచు చుంటిని. మీ యమ్మ గారు, భద్రా! పలువుర మధ్య మూఁ దుండగ నెట్లున్నదో బహిరంగ వాదులో గడు వివేకముగఁ జేపుర మొందిన పిదప నెట్టిదిగా మాటేనదో గుర్తించెదు వారు పలు జాతీయుల మధ్యను నిజ గృహ బాహ్య ముందును వీరు ద్వారా రోపాధ్యాయుల కడను తమ బాలికలకు విద్య గఱపుటయు నట్టి విద్యఁ బడసిన బాలికలను భారతీయ వరులు వివాహ మాడుటయు మానుదురు. భారతీయులు తమప్రస్తుత

యుచ్ఛ్రయ పతనములకు బాలికా పాఠ శాలలే మూలమని మన
వార నమ్మి తమ యిండ్లపై 'స్త్రీ పాఠ శాలల చదువులేల బాలి
కలకు!' అని వ్రాసిన జెండాలను విరామము లేక యెగుర
వేయుదురు గాక!

భర్త:- మీ సతికి నాగంతకముగా సంభవించిన దుష్ట
స్వప్నము [illegible] మగ వారెతిరి.

దాసి:- "అగార శృత వ్రాసేవ మలినత్వం సముజ్ఝతి"
అంటారు పెద్దలు. మీయమ్మగారు పుత్రికచే బొగ్గువలె మలిన
త్వము గలది కాదు. జనని నాన పాఠశాలా విద్యయను మసి
యూడిచి కొనిన మణి. బహ్వంగబాహు వాసము ధౌతముచే
మలినత్వము పోయిన దర్పణము. భారతీయ జననీ జనకులిక
మున్ముందు తమ బాలికామణులకు మాలిన్య మంటకుండ
జేయుదురు గాక! ఉత్పత్తి ప్రతి పత్తులు గాకుండ గాపాడు
దురు గాక! "త్యజ దుర్జన సంసర్గ" మను హితోపదేశమును
తమ పుత్రికల కనిమిషము జ్ఞాపకము జేయుదురు గాక!
తమ తమ గృహ్యాచారములను నిల్పు కొందురు గాక!

గద్యము.

ఇది శ్రీ పరమేశ్వర కరుణా లబ్ధ కవితా ధురీణ
శ్రీ గురువరం దర్భా జగన్నాథ సూరి చరణారవింద భక్త్యా
ధర శ్రీ వత్స గోత్ర పవిత్ర శ్రీ తెన్నేటి వియ్యా
మాంబా మహాదేవావధాని పుత్రి అత్తిలి నామ గ్రామ
వాస్తవ్య బుధ జన విధేయ దీక్షితీయ మను తత్సమాచ్ఛిక

పర్యాయ పద నానార్థ నిఘంటు, వార్యోక్తి మంజరి, కవి కర దీపి కాద్యనేక గ్రంథ రచయిత, వేంకట దీక్షిత నామ ధేయ ప్రణీతం బైన లీలావతి నాటక మందు లీలావతీ వరాన్వేషణము, వివాహ విఘ్న నాశనము, బాలికా పాఠశాలలను గురించి చర్చ, లీలావతీ కాపురము, భర్తృ యాన మానములు అతిథి నిరాకరణము, బహిర్గత బాధా వాసము, లీలావతీ పశ్చాత్తాపము, సతీత్వ ప్రకటన, మున్నగు 'బాలశాలల చదువులా బాలికలకు!' నను సిద్ధాంతీకరించు విషయములెన్నియో కల పంచాంకములు సమగ్రము.

— శ్రీ భారతీయ పవిత్రతా శిరో మణ్యార్పణ మస్తు. —

సంపూర్ణము.

పే.	పం.	తప్పు.	ఒప్పు.	పే.	పం.	తప్పు.	ఒప్పు.
1	3	కకలకు	కలకు	59	16	కాతారు	కాచేరు
14	2	పాఠి	పాఠ	64	6	నసము	నయానము
24	17	కట్నకామకరింత:- గోరంత గట్నముల్		66	13	మిగుల	మిగిల
				73	4	పెట్టునేడే	నేడేపెట్టు
29	16	నిప్పు	ఇప్పు	80	18	వృత్రాసురాంతకునకై	బ్రహ్మ యిచ్చె
46	9	క్షత్ర్యా, క్షత్రియా:-	క్షత్రియా	96	5	హింసించు	హింసింపు
56	17	యుచ్ఛ	యుచ్చ	104	12	గ్రాన	ధ్యాన

☞ అంకం 1 రంగం 6 ను విడచినను నాటక కథా సరళి చెడదు. నటకులు తమ వ్యాకలిని ననుసరించి ప్రదర్శింతురు గాక!

శ్రీ తెన్నేటి వేంకట దీక్షితులు గారి యముద్రిత గ్రంథములు

— 2. కవిక[illegible] దీపిక —

ఇది భాషా రహస్యములకు దర్పణము. ఇందలి విషయము లకారాదిగ సమర్చబడినందున చదువరులు తాము వలయు విషయములను సులువుగ బడయగలరు. ఈ గ్రంథమును ముద్రింపించుటకు బూనుకొసిన దాతలకు కవులు, పౌరాణికులు, వక్తలు, రచయితలు, హరిదాసులు, మున్నగు వారి నందరినో విశుద్ధరీతి సిద్ధపరచి దేశభాషాభి వృద్ధులను చేయు పుణ్యము లభింపగలదు; ఆచంద్రార్కము యశోవృద్ధి గలుగగలదు— క్రౌనుపత్రములు 400.

3 పుణ్య పాప విమర్శనము.

ఈ గ్రంథమును ముద్రింపించుటకు బూనుకొనెడు దాతలకు నరులను పాపకృత్యముల నుండి విముఖులుగా జేసి దేశోన్నతిని బునరుద్ధారణము జేయు సుకృతము లభింపగలదు.

4. ప్రహసన త్రయము.

“అనాథో దైవరక్షకః” “బలవంతమ్మచికిత్సయేత్” “సంశయాత్మా వినశ్యతి” అనుప్రబోధము లిందు గలవు. ఈ గ్రంథ కృతి పతులకు దేశములో భక్త ధీర సుమతులను బెంపొందించి సుగతులరయు వారి సంఖ్య నెక్కువ జేయు పుణ్యము లభింప గలదు—క్రౌను పత్రములు 200.

5. నానా నరేక్షణము.

ఇందు పలునై జనులు స్పష్టీకరింప బడినవి.

(6) దీక్షిత జీవిత గాథ (నేటివరకు)

ముద్రితములై సిద్ధముగా నుండిన గ్రంథములు.

1. ఆరోగ్యోక్తిమంజరి వెల రూ. 0-12-0

ఇందు ద్వాదశ గుచ్ఛంబు లకారాది క్రమమున శీర్షికాంధ్ర పద్యాను వాద సహితంబులైన తత్సంబంధ శ్లోకములు కారికలు గలవు. తచ్ఛ్లోకాంతర్గత సహస్రకారికల యొక్కయు శీర్షికల యొక్కయు నను బంధము లకారాదిగ నమర్పఁబడి యున్నవి.

ఇది కవులు, వక్తలు, వ్యాసకర్తలు, పౌరాణికులు, హరిదాసులు, ధర్మాచరణ తత్పరులు మీనవారననేల సర్వులకు మిత్రుని వలెను గురువు వలెను తోడ్పడును, కనుక కరదీపిక.

2 శనిగ్రహ దండకము వెల 0-1-0

శనిప్రసాద లబ్ధికి సులభమార్గ మేర్పఱుప నెంచి రచించిన యీదండకమును నిత్యము సద్భక్తితోఁ బఠించు వారికి నేల్నాటి దుఃఖోప శమనమై సుఖము సేకూఱఁగలదు.

3 గోదావరీ దండకము వెల రు0-0-6

గోదావరీమహాత్త్యమును నిత్యము పఠించిన తన్నదీ తీరవాసులు కృతజ్ఞులయి పునీతులగుదురు.

4. గోదావరీ మహాత్త్యము వెల 0-1-0

గోదావరీనది పుట్టుక, పాయలు, సాగరసంగమము, పుష్కరము, పుణ్యతీర్థములు, స్నానఫలితములుమున్నగు నంశములుగలవు.

15370